www.peoplesnews.in

హైదరాబాద్
# పీపుల్స్ న్యూస్ దినపత్రిక

ప్రజల గొంతుక...

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 14 సంచిక : 317 సోమవారం, జూలై 28, 2025, పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400

## గంగైకొండ చోళపురం ఆలయంలో
# ప్రధాని మోదీ ప్రార్థనలు



**అరియలూర్ (తమిళనాడు)జూలై 27:** చోళ చక్రవర్తి రాజేంద్ర చోళ జయంతి సందర్భంగా ఇవాళ తమిళనాడులో తిరువతిరై ఉత్సవం వైభవంగా సాగుతోంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గంగైకొండ చోళపురం ఆలయంలో జరుగుతున్న ఈ ఉత్సవానికి హాజరయ్యారు. ప్రధాని సాంప్రదాయ దుస్తులైన తెల్లటి ధోతి, తెల్ల చొక్కా, మెడలో ధరించే అంగవస్త్రంతో ఆలయానికి చేరుకున్నారు. ఆలయంలోని స్థానిక పండితులు ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం ప్రధాని ఆలయంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.తమిళనాడులో తన రెండు రోజుల పర్యటన చివరి రోజున ఇవాళ, ప్రధానమంత్రి రాజేంద్ర చోళుడు ఆగ్నేయాసియాకు సముద్ర యాత్ర చేసి 1,000 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా జరుగుతున్న స్మారక కార్యక్రమంలో కూడా పాల్గొన్నారు. గంగైకొండ చోళపురం ఆలయ నిర్మాణ ప్రారంభానికి గుర్తుగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు.రాజేంద్ర చోళ భారత చరిత్రలో అత్యంత శక్తివంతమైన, దార్శనిక పాలకులలో ఒకరు. అతని నాయకత్వంలో, చోళ సామ్రాజ్యం దక్షిణ ఇంకా ఆగ్నేయాసియా అంతటా విస్తరించింది. తన విజయ యాత్రల తర్వాత గంగైకొండ చోళపురాన్ని సామ్రాజ్య రాజధానిగా స్థాపించాడు. ఆయన అక్కడ నిర్మించిన ఆలయం 250 సంవత్సరాలకు పైగా శైవ భక్తి, స్మారక నిర్మాణం, పరిపాలనా నైపుణ్యానికి ప్రతీకగా ఉంది.ఈ ఆలయం యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశంగా నిలుస్తోంది. ఆలయంలోని శిల్పాలు, చోళ కాంస్యాలు, పురాతన శాసనాలకు ప్రసిద్ధి చెందాయి. ఇందులో భాగంగానే తిరువతిరై పండుగ కూడా గొప్ప తమిళ శైవ భక్తి సంప్రదాయానికి నిదర్శనగా పరిఢవిల్లుతోంది. అంతకుముందు, తమిళనాడులో రెండు రోజుల పర్యటనలో ఉన్న ప్రధాని మోదీ తిరుచిరాపల్లి జిల్లాలో రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానికి ఘన స్వాగతం లభించింది. గంగైకొండ చోళపురం ఆలయానికి వస్తున్న క్రమంలోనూ ప్రధానికి తమిళనాడు ప్రజలు రోడ్ కు ఇరువైపులా నిల్చుని జయ జయ ధ్వానాలు చేశారు.

# బీజేపీలో బీఆర్ఎస్ విలీనం
## సీఎం రమేష్ వ్యాఖ్యలపై బండి సంజయ్ క్లారిటీ



**హైదరాబాద్:** తెలంగాణ రాజకీయాల్లో బీజేపీ, బీఆర్ఎస్ నేతల మధ్య మాటల యుద్ధం రోజు రోజుకూ తీవ్రమవుతోంది. కేంద్ర మంత్రి బండి సంజయ్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎంపీ సీఎం రమేష్ మధ్య వివాదం రచ్చగా మారింది. బీఆర్ఎస్ పార్టీ అవినీతిలో కూరుకుపోయిందని, దాన్ని నడపడం ఆ పార్టీకి సాధ్యం కావడం లేదని కేంద్ర మంత్రి విమర్శించారు. అవినీతికి కొమ్ముకాయడమే కాకుండా, ప్రజాస్వామ్య విలువల్ని పక్కనపెట్టి కుటుంబ ఆస్తిగా పార్టీని నిర్వహిస్తున్నారని ఎద్దేవా చేశారు.కొడుకుకే టికెట్ ఇవ్వలే..బీఆర్ఎస్ అంటే బిడ్డా, అల్లుడు, కొడుకు, అయ్య పార్టీ అని బండి సంజయ్ అభివర్ణించారు. అంతే కాదు, కేటీఆర్‌కు సిరిసిల్ల ఎమ్మెల్యే టికెట్ సీఎం రమేష్ సాయంతోనే వచ్చిందన్నారు. కేసీఆర్ మొదట కొడుకుకు టికెట్ ఇవ్వలేదని ఆరోపించారు. బీజేపీలో బీఆర్ఎస్ విలీనం గురించి సీఎం రమేష్ చెప్పిన విషయాలు నిజమని, కానీ బీజేపీ అలాంటి విలీనాన్ని ఒప్పుకోదని స్పష్టం చేశారు.ఊరుకోమని హెచ్చరిక..కేటీఆర్ ఢిల్లీలో తన ఇంటికి వచ్చి, కవిత విషయంలో విచారణ ఆపాలని, బీఆర్ఎస్‌ను బీజేపీలో విలీనం చేస్తామని చెప్పారని ఆరోపించారు. బండి సంజయ్, కేటీఆర్‌ను ఉద్దేశించి, ఆయన భాషను మార్చుకోవాలని, పోలీసులను అవమానించడం, బీజేపీ నేతలపై నోటికొచ్చినట్లు మాట్లాడితే ఊరుకోమని హెచ్చరించారు. వీటిపై కరీంనగర్‌లో చర్చకు రావాలని సవాల్ చేశారు.కేటీఆర్ చర్చకు సిద్ధమాఈ క్రమంలో వేదిక తాను ఏర్పాటు చేస్తానని, తేదీని కేటీఆర్ చెప్పాలని సవాల్ విసిరారు. ఈ వివాదంలో ఎవరి వాదనలు నిజమో తేల్చేందుకు బహిరంగ చర్చకు రావాలని బండి సంజయ్ కోరారు. సీఎం రమేష్‌ను తాను తీసుకొస్తానని, కేటీఆర్ రావడానికి సిద్ధమా అంటూ ప్రశ్నించారు. ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం హాట్ టాపిక్?గా మారాయి. ఎక్కడికి మలుపు తిప్పుతాయో చూడాలి మరి.

## మోదీతో ఏం జరిగిందో ఆయనే చెప్పాలి
# ధన్‌ఖడ్ రాజీనామాపై ఖర్గే



**బెంగళూరు:** ఆరోగ్య కారణాలతో ఉప రాష్ట్రపతి పదవికి జూలై 21న జగ్‌దీప్ ధన్‌ఖడ్ రాజీనా మా చేసినప్పటికీ ఆయన రాజీనామాకు కారణా లపై ఊహాగానాలు కొనసాగుతూనే ఉన్నాయి. దీనిపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. ఇది ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి, జగ్‌దీప్ ధన్‌ఖ డ్‌కూ మధ్య అంశమని అన్నారు. అసలైన కార ణం ఏమిటనే దానిపై తనకు సమాచారం లేదని చెప్పారు.రైతులకు అనుకూలంగా మాట్లాడి నందుకే ధన్‌ఖడ్ బలవంతంగా రాజీనామా చేయాల్సి వచ్చిందా అని మీడియా అడిగిన ప్రశ్నకు ఖర్గే స్పందిస్తూ, ఆ విషయాలు తనకు తెలియవని, ఆయన ఎప్పుడూ ప్రభుత్వం పక్షానే ఉండేవారని, అసలు ఏమి జరిగిందనేది ఆయనే చెప్పాలని అన్నారు.రాజ్యసభ చైర్మన్‌గా జగ్‌దీప్ ధన్‌ఖడ్ తన హయాంలో ఎల్లప్పుడూ ప్రభుత్వానికి అనుకూలంగా ఉండేవారని, కీలక అంశాలను లేవనెత్తేందుకు విపక్షాలకు తరచు అనుమతి నిరాకరించేవారని ఖర్గే వ్యాఖ్యానించారు. రైతులు, పేదలు, అంతర్జాతీయ అంశాలు, విదేశాంగ విధానం వంటి పలు అంశాలపై ఏరోజూ రాజ్యసభ చైర్మన్‌గా ఆయన తమకు మాట్లాడే అవకాశం ఇవ్వలేదని విమర్శించారు. దళిత మహిళలు, దళితులు, అట్టడుగు వర్గాల పై అకృత్యాలు, హిందూ-ముస్లిం ఘర్షణల ఘటనలు వంటి అంశాలపై నోటీసులు ఇచ్చి ప్రస్తావించేందుకు ప్రయత్నించినప్పుడు కూడా తమకు ఎలాంటి అవకాశం ఇవ్వలేదన్నారు. ధన్‌ఖడ్ ఎందుకు రాజీనామా చేశారనేది ఆయనకు, మోదీకి మధ్య అంశమని, ఆ కారణం ఏమిటనేది చెప్పాల్సింది కూడా ఆయనేనని అన్నారు.

## ఈ జిల్లాల్లో భారీ వానలు ఎల్లో అలెర్ట్ జారీ చేసిన ఐఎండీ

**హైదరాబాద్:** తెలంగాణలో రాగల రెండు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో హెచ్చరిక జారీ చేసింది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిదిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్క భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం వివరించింది.

### ఎరువులు ఇవ్వలేని ముఖ్యమంత్రికి పదవిలో ఉండే అర్హత లేదు
# రేవంత్ రెడ్డిపై కేటీఆర్ ధ్వజం



**హైదరాబాద్:** కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు జనవరి లోనే ఎరువులు కొని బఫర్ స్టాక్ చేసుకునేదని కేటీఆర్ గుర్తుచేశారు. అందుకే ఆయన ముఖ్య మంత్రిగా ఉన్నన్ని రోజులు యూరియా దుకా ణాల ముందు లైన్లో చెప్పులు, ఆధార్ కార్డులు కనిపించలేదని అన్నారు. టైం కి యూరియా, ఎరువులు, విత్తనాలు ఇవ్వలేని ముఖ్యమంత్రికి పదవిలో ఉండే అర్హత లేదని మండిప డ్డారు. కార్యక్రమంలో భాగంగా పరకాలలో ఏర్పాట చేసిన కార్యక్రమంలో మహిళలకు కేట ీఆర్ కుట్టు మిషన్లు, కేసీఆర్ కిట్లు పంపిణీ చేశా రు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడు తూ.. కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేస్తా నని రేవంత్ రెడ్డి ప్రగల్భాలు పలుకుతున్నాడని అన్నారు. పరకాల నియోజకవర్గంలో ఇండ్లు నిర్మించుకున్న 3 వేల మంది గృహలక్ష్మి లబ్ధిదారులకు డబ్బులు ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం సతాయిస్తున్నదని మండిపడ్డారు. లబ్ధిదారుల తరపున పరకాల మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డి కోర్టుకు పోతే, న్యాయస్థానం చెప్పినా కూడా రేవంత్ ప్రభుత్వం స్పందించడం లేదని విమర్శించారు. 3000 మంది గృహలక్ష్మి లబ్ధిదారులకు న్యాయం జరిగేదాకా పోరాడదాం.. అసెంబ్లీలో కొట్లాడుతామని స్పష్టం చేశారు.తెలంగాణ షాన్‌గా ఉన్న ఆజం జాహీ మిల్లు సమైక్య పాలనలో మూతపడిందని.. నాటి సమైక్య పాలకులు ఆజం జాహి మిల్లు భూములను అడ్డుకి పావు సేరు అమ్ముకున్నారని కేటీఆర్ గుర్తుచేశారు. ఆజం జాహి మిల్లు మూతపడడంతో వరంగల్ జిల్లాలోని పద్మశాలీలు బతుకుదెరువు కోసం భీమండి, సూరత్, షోలాపూర్, వలస పోయారని నాటి రోజులను గుర్తుచేశారు. తిరిగి వెనక్కి తెప్పించుకుంటామని ఉద్యమ కాలంలో కేసీఆర్ చెప్పారని.. అందుకు అనుగుణంగానే తెలంగాణ వచ్చాక ఇదే వరంగల్ గడ్డపై 1500 ఎకరాల్లో భారత దేశంలోనే అతిపెద్ద కాకతీయ టెక్స్ టైల్ పార్క్ ఏర్పాటు చేశారని తెలిపారు.

# కేసీఆర్‌పై, మాపై కోపం ఉంటే
## కేసులు పెట్టు కానీ విద్యార్థులను ఇబ్బంది పెట్టకు



**నాగర్ కర్నూలు జిల్లా :**కేసీఆర్ ఆనవాళ్లు మార్చడం అంటే గురుకుల విద్యార్థులను ఆస్పత్రి పాలు చేయడమా? వారిని పొట్టన పెట్టుకోవడమా అని సీఎం రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు ధ్వజమెత్తారు. కేసీఆర్ 284 గా ఉన్న గురుకులాలను 1,023 గురు కులాలకు పెంచితే.. రేవంత్ రెడ్డి వాటిని ఆగం చేస్తున్నాడని మండిపడ్డారు. నాగర్ కర్నూలు జిల్లా ఉయ్యాలవాడ మహాత్మ జ్యోతిబాపూలే బాలికల గురుకుల పాఠశాలలో నిన్న రాత్రి కలుషితాహారంతో అస్వస్థతకు గురైన విద్యార్థినిలను హరీశ్‌రావు పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు .అనంతరం హరీశ్‌రావు మీడియాతో మాట్లాడ ుతూ.. నాగర్‌కర్నూలు జిల్లా ఉయ్యాలవాడ బీసీ గురుకుల పాఠశాలలో కలుషిత ఆహారం తినడం వల్ల 111 మంది పిల్లలు అస్వస్థతకు గురయ్యారని అన్నారు. ఇలాంటి సంఘటనలు జరగడం చాలా బాధాకరం, దురదృష్టకరమని అన్నారు. ప్రభుత్వం చేతగానితనం వల్ల, నిర్లక్ష్యం వల్ల ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని మండిపడ్డారు. మేము వస్తున్న విషయం తెలుసుకొని హడావుడిగా పోలీసులను పెట్టి పిల్లలను తీసుకొచ్చి హాస్పిటల్లో చేర్పించారని తెలిపారు. ఇంకొంతమంది విద్యార్థులకు చేతికి క్యాండిల్ తోనే చెట్టు కింద కుర్చీలో కూర్చోబెట్టి చికిత్స అందిస్తున్నారని పేర్కొన్నారు. ఎందుకు దాచి పెట్టే ప్రయత్నం చేస్తున్నారని నిలదీశారు. పిల్లలకు మంచి భోజనం పెట్టకుండా, వారికి సరైన వైద్యం అందిం చకుండా ఎందుకు హడావిడిగా తీసుకొచ్చారని ప్రశ్నించారు.ఈ రాష్ట్రంలో ఎక్కడ చూసినా ఇలాంటి ఫుడ్ పాయిజన్ ఘటనలే జరుగ ుతున్నా యని హరీశ్ రావు తెలిపారు. ఇదే నాగర్ కర్నూలు జిల్లాలో మొన్న పెద్దకొత్తపల్లి హాస్టల్లో విషపూరిత ఆహారం తిని ఆసుపత్రి పాలయ్యా రని గుర్తుచేశారు. జగిత్యాల, భద్రాద్రి కొత్తగూడెంలలో విషాహారం తిని ఆసుపత్రి పాలయ్యారని అన్నారు. హుస్నాబాద్ బీసీ గురుకుల పాఠశాలలో ఎలుకలు కొరికి విద్యార్థులు ఆసుపత్రుల పాలయ్యారని చెప్పా రు. ప్రతిరోజు పేపర్లో, టీవీల్లో ఏదోచోట గురుకుల పాఠశాలలో విద్యార్థుల ఆసుపత్రుల పాలైన వార్తలు చూడవలసి వస్తున్నదని తెలిపారు.

# సింగపూర్‌లో సీఎం చంద్రబాబు
## సమావేశానికి అనూహ్య స్పందన



**అమరావతి, జులై 27:** సింగపూర్‌లో ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన బిజీ బిజీగా కొనసాగుతోంది. ఈ పర్యటనలో భాగంగా సింగపూర్‌లో నిర్వహించిన తెలుగు డయాస్పోరా సౌత్ ఈస్ట్ ఏషియా కార్యక్రమానికి అనూహ్య స్పందన లభించింది. సింగపూర్ సహా సమీపంలోని ఐదు దేశాల్లోని తెలుగు ప్రజలు, ఎన్నారైలు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమానికి తరలి వచ్చారు. ఈ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు రాక ముందే తెలుగువారితో ఈ ఆడిటోరియం నిండిపోయింది. ప్రధాన ఆడిటోరియం నిండిపోవడంతో.. దానికి అనుబంధంగా ఉన్న ఆడిటోరియంలోకి వారిని తరలించారు దాదాపు ఐదు గంటల పాటు ఈ తెలుగు డయాస్పోరా కార్యక్రమం అత్యంత ఉత్సాహభరితంగా సాగింది. భార్యా పిల్లలతోపాటు పెద్దఎత్తున స్నేహితులతో ఈ కార్యక్రమానికి ఎన్నారైలు తరలి వచ్చారు. అనంతరం దాదాపు 2500 మందితో సీబీఎన్ ఫోటో సెషన్ కొనసాగింది. రెండున్నర గంటల పాటు ఓపిగ్గా సీఎం చంద్రబాబు నాయుడు నిలబడి ప్రతిఒక్కరిని ఆప్యాయంగా పలకరించి.. పోటోలు దిగారు. ఇక వేదికపైనే ఉండి.. ప్రతి కుటుంబం ఫొటోలు దిగేలా మంత్రి నారా లోకేష్ సహకరించారు. అలాగే సీఎం చంద్రబాబుతో మాట్లాడి వారి అభిప్రాయాలతోపాటు వారి సమస్యలను తెలుగు వారు పంచుకున్నారు. పిల్లలతో సహా ఈ తెలుగు డయాస్పోరా కార్యక్రమానికి హాజరైన మహిళలను సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా అభినందించారు. బ్రాండ్ ఏపీ ప్రమోషన్‌లో భాగంగా రాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్షించడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు జులై 26 నుంచి 31వ తేదీ వరకు సింగపూర్‌లో పర్యటిస్తున్న సంగతి తెలిసిందే. ఇక ఈ ఏడాది నవంబర్‌లో విశాఖపట్నం వేదికగా పెట్టుబడుల సదస్సు నిర్వహించనున్నారు. ఈ సదస్సుకు విదేశీ పారిశ్రామికవేత్తలను ఆయన ఆహ్వానించనున్నారు. అలాగే ఈ పర్యటనలో భాగంగా రౌండ్ టేబుల్ సమావేశాలు సైతం నిర్వహించనున్నారు. సింగపూర్‌లో నిర్వహించే రోడ్ షోకు ఆయన హాజరవుతారు. అదే విధంగా వివిధ మౌలిక సదుపాయాలు, లాజిస్టిక్ సీఎం చంద్రబాబు సందర్శించనున్నారు. సింగపూర్ పర్యటనలో సీఎం చంద్రబాబు వెంట.. మంత్రులు నారా లోకేష్, టీజీ భరత్‌తో పాటు పలువురు ఉన్నతాధికారులు ఉన్నారు.

### ఇంటి స్థలం లేని వారికి డబుల్ బెడ్రూం ఇళ్లు
# ఆగస్టు 15 వరకే ఛాన్స్



**హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్రంలో ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా గొప్ప ప్రయోజనం దక్కనుంది. ఇప్పటికే ఇంటి స్థలం ఉన్నవారికి ఈ పథకం కింద రూ.5 లక్షలు మంజూరు చేసిన ప్రభుత్వం.. ఇప్పుడు ఇంటి స్థలం లేని వారికి శుభవార్త చెప్పింది. ఈ లబ్ధిదారులను ఎల్2 కేటగిరీ కింద చేర్చి.. రెండో జాబితాలో వారికి ఇళ్లను కేటాయిస్తామని పేర్కొంది.ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు సంబంధించి మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఒక కీలక ఆదేశం జారీ చేశారు. ఆగస్టు 15 లోగా వారికి అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్‌రూం ఇళ్లను కేటాయించాలని అధికారులను ఆదేశించారు. ఈ మేరకు హైదరాబాద్‌లోని సచివాలయంలో శనివారం ఉమ్మడి వరంగల్ జిల్లా సమగ్రాభివృద్ధిపై మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లా కలెక్టర్లు, ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు.ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో భాగంగా.. ఇంటి స్థలాలు లేని అర్హులైన లబ్ధిదారులను గుర్తించి, వారికి ఈ అసంపూర్తి డబుల్ బెడ్‌రూం ఇళ్లను ఆగస్టు 15 లోగా కేటాయించాలని మంత్రి సూచించారు. ఈ అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్‌రూం ఇళ్లను పూర్తి చేసుకోవడానికి ప్రభుత్వమే రూ.5 లక్షల వరకు ఆర్థిక సాయాన్ని అందిస్తుందని మంత్రి వెల్లడించారు. ఇది లబ్ధిదారులకు ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోవడానికి గొప్ప ఊరటనిస్తుంది. ముఖ్యంగా, డబుల్ బెడ్‌రూం ఇళ్లకు ఎప్పుడు దరఖాస్తు చేసుకున్నారన్నది ప్రధానం కాదని.. తాజా దరఖాస్తులను పరిశీలించి కేటాయింపులు చేయాలని మంత్రి కలెక్టర్లకు స్పష్టం చేశారు. ఆగస్టు 15 లోగా వారికి డబుల్ బెడ్‌రూం ఇళ్లను కేటాయించాలని అధికారులను ఆదేశిం చారు. ఈ మేరకు సచివాల యంలో ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈ నిర్ణయం రులతో పాటు.. కొత్తగా అర్హత సాధించిన వారికీ ప్రయోజనం చేకూరుస్తుంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్న తీరుకు ఇది ఒక నిదర్శనంగా నిలుస్తుంది.

# ఏపీలో ఎవరిపై అక్రమ కేసులు
## పెట్టడం లేదు: హోంమంత్రి అనిత



**అనకాపల్లి జిల్లా:** రాష్ట్రంలో ఇప్పుడు ఎవ్వరిని అక్రమంగా అరెస్ట్‌లు చేయడం లేదని ఆంధ్ర ప్రదేశ్ హోంమంత్రి వంగలపూడి అనిత క్లారిటీ ఇచ్చారు.పాయకరావుపేట లో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల కమిటీ చైర్మన్‌ల ప్రమాణ స్వీకారం జరిగింది. ఎన్డీయే కూటమి ప్రభుత్వంలో కష్టపడిన వారికి నామినేటేడ్ పదవులు వస్తున్నాయని స్పష్టం చేశారు. పనిచేసిన కార్యకర్తకు ఖచ్చితంగా గుర్తింపు ఉంటుందని హోంమంత్రి అనిత ఉద్ఘాటించారు. కూటమి పాలనలో ప్రజలు ప్రశాంతంగా జీవిస్తున్నామని చెబుతున్నారని హోంమంత్రిఅనిత పేర్కొన్నారు.

# వ్యక్తి అదృశ్యం



**సనత్ నగర్, జూలై 27, (పీపుల్స్ న్యూస్ ) :** ఓ వ్యక్తి అదృశ్యమైన సంఘటన సనత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోచోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.... కేతినేని సిద్దార్థ (38) సనత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో అదృశ్యమయ్యారు. అతను తెలుగు, హిందీ, ఇంగ్లీష్ మాట్లాడుతాడు. మీ పరిసరాలలో ఈ వ్యక్తిని ఎక్కడైనా చూసినవారు, లేదా ఆయన గురించి ఏవైనా సమాచారం ఉన్నవారు, దయచేసి వెంటనే సనత్‌నగర్ పోలీస్ స్టేషన్ ను సంప్రదిం చాలన్నారు. ఫోన్ నెంబర్: 9951584377, 8179610126 లకు **సంప్రదించాలన్నారు.**

## మానవతా సేవలో మెరిసిన మహంకాళి ట్రాఫిక్ పోలీసులకు ఘన సత్కారం







**హైదరాబాద్,క్రైమ్ బ్యూరో, జూలై 27, (పీపుల్స్ న్యూస్ ) :** ఈ నెల 25 న సాయంత్రం సుమారు 07:30 గంటల ప్రాంతంలో ఘస్మండి ఎక్స్ రోడ్స్ వద్ద ఒక కారుకు అకస్మాత్తుగా టైరు పంక్చర్ అయ్యింది. అప్పుడు కుండపోత వర్షం పడుతుండగా, ఆ కుటుంబం సడెన్‌గా ఆపదలో చిక్కుకుంది. దీంతో విధులు నిర్వహిస్తున్న ఇద్దరు అధికారులు జకీర్‌ఉద్దీన్, నవీన్ లు వెంటనే స్పందించి వర్షాన్ని పట్టించుకోకుండా ఆ కుటుంబానికి సహాయంగా నిలిచారు. వారు స్వయంగా టైరు మార్చి ట్రాఫిక్‌కు ఎటువంటి అంతరాయం లేకుండా పరిస్థితిని నియంత్రించారు. మహంకాళి నుంచి ట్రాఫిక్ నియంత్రణ విధుల్లో ఉన్న ఇద్దరు అధికారులు చేసిన ఈ సేవ కేవలం విధి నిర్వహణ మాత్రమే కాకుండా మానవత్వంతో కూడిన స్పందన. ఈ సంఘటనను ఓ పత్రిక పోలీసింగ్‌లోని మానవతా ముద్రను ప్రజల ముందుంచింది. వీరి నిస్వార్థ సేవను గౌరవిస్తూ, ట్రాఫిక్–I, నార్త్ జోన్‌కి చెందిన ఎసీపీ జి. శంకర్ రాజు, ఆర్ఎస్ఐ మహేశ్ , ట్రాఫిక్ పీఎస్ మహంకాళి పోలీస్ సిబ్బంది సమక్షంలో వీరిని సత్కరించారు. వీరి ధైర్యవంతమైన , బాధ్యతాయుతమైన చర్యలు నిజంగా ప్రతి అధికారికి ప్రేరణగా నిలుస్తాయన్నారు. వీరి పేర్లు గుడ్ సమారిటన్ అవార్డు కి ప్రతిపాదించబడుతున్నాయి, ఇది వారి సేవా భావనకు మంచి గుర్తింపుగా నిలుస్తుందన్నారు.

## బ్యాంక్ కాలనీ అభివృద్ధికి నా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయి

**బిఆర్ఎస్ పార్టీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



**కుత్బుల్లాపూర్, జూలై 27, (పీపుల్స్ న్యూస్ ) :** బ్యాంక్ కాలనీ అభివృద్ధికి నా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటా యని బిఆర్ఎస్ పార్టీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెవి . వివేకానంద్ అన్నారు. ఆదివారం కొంపల్లి మున్సిపాలి టీ బ్యాంక్ కాలనీ కాలనీ వాసు లు పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిసి కాలనీలో అంతర్గత రోడ్లు, వీధి దీపాలు , డివైడర్లను మరమ్మత్తు చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 12 ఏళ్ల కాలంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని అన్నీ మున్సిపాలిటీలు, జీహెచ్ఎంసీ ప్రాంతాల లోని అన్నీ కాలనీలను కోట్లాది రూపాయల నిధులతో అభివృద్ధిపరిచామన్నారు. ఈ కార్యక్రమం లో కాలనీ వాసులు కిట్టు, ఆనంద్, ప్రవీణ్, అభిలాష్, కెవిఆర్, రామభద్ర, రాజు పాల్గొన్నారు.

## శ్రీ మల్లన్న ఆలయంలో వైభవంగా రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్టాపన



**కుత్బుల్లాపూర్, జూలై 27, (పీపుల్స్ న్యూస్ ) :** జగద్గిరిగుట్ట డివిజన్ మగ్దూం నగర్ లో వెలసిన శ్రీ శ్రీ మల్లన్న ఆలయంలో రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం ఆదివారం అంగరంగా వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక కార్పొరేటర్ కొలుకుల జగన్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఉంటాయన్నారు. విగ్ర ప్రతిష్టాపన కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయాలని ఆలయ కమిటీ సభ్యులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొలుకుల జైహింద్. గూడ సంతోష్ . నర్సింగ్. ప్రేమ్. ఆలయ కమిటీ సభ్యులు, సుజిత్ కుమార్. కిషన్. భాస్కర్. ఎలంధర్. సురేష్. భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదిమానవుల సమాధుల సందర్శన



**ములుగు జిల్లాప్రతినిధి జూలై 27( పీపుల్స్ న్యూస్):** ములుగు జిల్లా ఎస్ఎస్ తాడ్వాయి మండలం దామెరవాయి గ్రామంలోనీ ఆది మానవుల సమాధులను, ఆదివారం హైదరాబాద్ కు చెందిన మురళి పార్థసారథి యూనియన్ బ్యాంక్ రిటైర్డ్ డిఏఎం ప్రసూనమురళి, భావన, శ్రీవత్స లు సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ యువకులు విలేజ్ అన్వేషణ కార్తీక్, తేజ లు సమాధుల చరిత్రను వారికి,వివరించారు. ఆది మానవుల సమాధులను సంబంధిత అధికారులు అభివృద్ధి చేస్తే పర్యటకులు పెరిగే అవకాశం ఉందని వారు అన్నారు. దామెరవాయి గ్రామంలోని ఆదిమానవుల సమాధులను సందర్శించడానికి ప్రజలు ఆసక్తి చూపుతున్నారు. ఈ సమాధులు పెద్ద పెద్ద బండరాళ్లతో నిర్మించబడి ఉన్నాయి. ఇక్కడకు వచ్చే పర్యాటకుల సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. భద్రాద్రి కొత్తగూడెం, హైదరాబాద్, పెద్దపల్లి, పరకాల ప్రాంతాల నుండి ప్రజలు ఇక్కడకు వస్తున్నారని నివేదికలు సూచిస్తున్నాయి. ఆదిమానవుల సమాధుల సందర్శనతో పాటు, పర్యాటకులు ప్రకృతిని కూడా ఆస్వాదించవచ్చని తెలుస్తోంది. స్థానికులు కూడా ఈ సమాధులను ఆసక్తి చూపుతున్నారు. కుటుంబ సమేతంగా వచ్చి, రోజంతా గడిపి వెళుతున్నారు. ఆదిమానవుల సమాధులను వెలుగులోకి తీసుకురావడంతో పాటు ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేయాలని పర్యాటకులు అధికారులను కోరుతున్నారు.

# చట్టాల అమలుకు పోలీసులు, ప్రజలు అందరూ సమిష్టిగా పని చేయాలి ఐ.జీ.పి.యం. రమేష్...









**హైదరాబాద్, క్రైమ్ బ్యూరో, జూలై 27, (పీపుల్స్ న్యూస్ ) :** మాసబ్ ట్యాంక్ లో జాతీయ తెలుగు సారస్వత పరిషత్, తెలంగాణ పోలీస్ శాఖ , జ్యోతి, జాతీయ తెలుగు దిన పత్రిక వారు సంయు క్తంగా "పోలీసులు–సామాజిక భాధ్యత" అనే అంశంపై పోలీసు ఆఫీసర్స్ మెస్, కవి సమ్మేళనం ఆదివారం నిర్వహించారు. ఈ కవి సమ్మేళనానికి ముఖ్య అతిథిగా , ఐ.జీ.పి.యం. రమేష్ పాల్గొ న్నారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులు గా జాతీయ కార్య నిర్వాహక అధ్యక్షులు కేశి రాజు రాంప్రసాద్, తెలుగు సారస్వత పరిషత్తు, హైదరాబాద్, కలిదిండి విశ్వనాథ రాజు అధ్యక్షులు, తెలుగు సారస్వత పరిషత్, తెలంగాణ శాఖ, ముఖ్య కార్యదర్శి చంద్రహాస్, నాంపల్లి వెంకట సాయి సీఈఓ, జ్యోతి, జాతీయ తెలుగు దినపత్రిక, కె సుధీర్, కార్యనిర్వాహక సభ్యులు, తెలంగాణ సారస్వత, తెలుగు సారస్వత పరిషత్ తెలంగాణ ఆంధ్రప్రదేశ్ సభా నిర్వహణ విద్యా వెంకట్, శ్యామల రాజు, హేమ సుందర్, సముద్రాల కిరణ్ తదితరులు పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా యం. రమేష్ మాట్లాడుతూ "ఖాకి చౌక్కా" పదం లో "ఖాక్" అంటే "మట్టి" అర్థం అనీ, ఆ భూ మాతకు ఉన్నంత ఓపిక, సహనం పోలీసులకు ఉంటుందన్నారు. సమాజంలో మన కోసం తయారు చేసుకున్న నియమాలను, చట్టాలను అందరం కలిసికట్టుగా పాటించాలన్నారు. ఈ చట్టాల అమలుకు పోలీసులు, ప్రజలు అందరూ సమిష్టిగా పని చేయాలన్నారు. రోడ్డు భద్రతా నియమాలను మనం అందరం పాటించాలన్నారు. బెట్టింగ్ యాప్‌లు సమాజాన్ని ఆర్థికంగా, మానసికంగా, సామాజికంగా దెబ్బ తీస్తున్నా యి. తల్లిదండ్రులు, విద్యాసంస్థలు కలిసి యువతను ఈ మాయాజాలం నుంచి దూరంగా ఉంచే ప్రయత్నం చేయాలన్నారు. ఇందుకు నియంత్రణలు, అవగాహన కార్యక్రమాలు, కవితల ద్వారా ప్రజల ను మనం జాగృత చేయాలన్నారు. విద్వేషాల పట్ల మన సమాజం దూరంగా ఉండాలన్నారు. సమాజంలో ప్రేమ, అనురాగాలను పెంపొందించడంలో సాహిత్యం ప్రముఖ పాత్ర పోషిస్తుందన్నారు. కవిత్వం నుండి జాలువారే సుభాషితాలు నేటి సమాజాన్ని నడిపిస్తున్నాయన్నారు. కవులు, రచయితలు సామాజిక సమస్యల పట్ల తమ కలాన్ని ఝులిపించాలని, గళాన్ని వినిపించాలని పిలుపునిచ్చారు. హైద్రాబాద్ పబ్లిక్ స్కూల్ లో ఐదో తరగతి చదువుతున్న ముగ్గురు విద్యార్థిని లు తెలుగు పద్యాలు, కవితలు చక్కని కంఠ స్వరంతో అలవోకగా పాడి అందరిని అలరించారు. మూడు సంవత్సరాల వయస్సు గల చిన్నారి మీరా పద్యాలు ప్రేక్షకులను ముగ్ధుల్ని చేశాయి. ఈ కార్యక్రమానికి తెలుగు భాష, తెలుగు సాహిత్య ప్రేమికులు, పోలీస్ శాఖ అధికారులు, సాహిత్య, సాంస్కృతిక సంఘాల ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కాలనీ అభివృద్ధికి సంక్షేమ సంఘాల సభ్యులు కృషి చేయాలి

**కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



**కుత్బుల్లాపూర్, జూలై 27, (పీపుల్స్ న్యూస్ ) :** కాలనీ అభివృద్ధికి సంక్షేమ సంఘాల సభ్యులు కృషి చేయాలని బిఆర్ఎస్ పార్టీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. గాజుల రామారం డివిజన్ ఉషోదయ కాలనీ ఫేజ్–3 సోషల్ అండ్ కల్చరల్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ కమిటీ సభ్యులు ఆదివారం పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాల యంలో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కాలనీలోని ప్రధాన రహదారికీ ఇరువైపులా ఫుట్ పాత్ నిర్మాణం చేపట్టాలని కోరారు. అనంతరం వారు మాట్లాడుతూ అభివృద్ధిలో సంక్షేమ సంఘాలు ప్రజాప్రతినిధులకు,ప్రజలకు మధ్య వారధిగా ఉండాలన్నారు. కాలనీ అభివృద్ధిలో నా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో నూతన అధ్యక్షులు రవికాంత్, వర్కింగ్ ప్రెసిడెంట్ లోవ కుమార్, ఉపాధ్యక్షులు వెంకన్న, ఎండీ. జమీల్, రఘుపతి రెడ్డి, ఉపేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సురేష్ కుమార్, జాయింట్ సెక్రటరీ ఎండి. సామియుద్దీన్, సూర్య మౌళి రెడ్డి, వెంకటేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ రవీంద్రా రెడ్డి, మణికంఠ, గణేష్ గౌడ్, మహిళా కార్యదర్శి దివ్యా రెడ్డి, అనిత, కోశాధికారి నరసింహా చారి, సంయుక్త కోశాధికారి ఆర్.సతీష్, ధర్మ రాజు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు మారుతి నాయుడు, నాగేశ్వర రావు, ఆంజనేయులు, సత్యనారాయణ, ప్రవీణ్, తులసి రామ్, వంశీధర్ రెడ్డి పాల్గొన్నారు.

# ఆలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలు

**ఎమ్మెల్యే కెపి.వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీ పూర్ రాజు లు**



**కుత్బుల్లాపూర్, జూలై 27, (పీపుల్స్ న్యూస్ ) :** ఆలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలని బిఆర్ఎస్ పార్టీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్, రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ శంభీ పూర్ రాజు లు అన్నారు. ఆదివారం నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లి మండల పరిధి బాచుపల్లి గ్రామంలోని నల్లపోచమ్మ దేవాలయం (ఏడు గుళ్ల)లో అమ్మవారి బోనాలు వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు బిఆర్ఎస్ పార్టీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్, రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ శంభీ పూర్ రాజు లు హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నల్లపోచమ్మ అమ్మవారి దయతో ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలన్నారు. బాచుపల్లి మండల ప్రజలందరికీ భోనాల పండుగ శుభాకాంక్షలు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు కాసాని సుధాకర్, కాసాని వీరేష్, ఆగం రాజు, బాలాజీ నాయక్, బిఆర్ఎస్ పార్టీ నిజాంపేట్ కార్పొరేషన్ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, జీహెచ్ఎంసి కార్పొరేటర్ జగన్, హేమలత సురేష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, పుప్పాల భాస్కర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సెలెస్టియల్ సినిమాటిక్ స్టూడియో ప్రారంభం

**కుత్బుల్లాపూర్, జూలై 27, ( పీపుల్స్ న్యూస్ ) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని బౌరంపేట్ – సరిగూడెం మార్గంలో ఓఆర్ఆర్ రింగ్ రోడ్డు పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన సెలెస్టియల్ సినిమాటిక్ స్టూడియోని ఆదివారం బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఉత్తమ సేవలను అందించి వారి నుండి మన్నన్నలను పొందాలని అన్నారు. అనంతరం ఆయన వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ కార్పొరేషన్ బీఆర్ఎస్ ప్రెసిడెంట్ రంగరాయ ప్రసాద్, మాజీ కార్పొరేటర్ గాజుల సుజాత, మాజీ కోఆప్షన్ సభ్యులు చంద్రగిరి జ్యోతి సతీష్, దుండిగల్ మున్సిపల్ బిఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రటరీ కొల్తూరు మల్లేష్ ముదిరాజ్, స్థానిక నాయకులు, నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు..



# ఏపీకి మరో భారీ పరిశ్రమ ప్రభుత్వం అనుమతులు జారీ




**అమరావతి:** కడప జిల్లా సున్నపురాళ్ల పల్లెలో ఇంటిగ్రేటెడ్ స్టీల్ ఫ్లాంట్ ఏర్పాటు చేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చర్యలు తీసుకుంది. స్టీల్ ఫ్లాంట్ ఏర్పాటుకు జేఎస్‌డబ్ల్యూ ఏపీ స్టీల్ లిమిటెడ్ ప్రతిపాదనలకు ఏపీ ప్రభుత్వం ఆమోదం తెలిపింది. రూ.4,500 కోట్ల పెట్టుబడితో మొదటిదశ, రూ.16350 కోట్లతో రెండో దశ పనులు చేపట్టే ప్రతిపాదనలకు ఏపీ ప్రభుత్వం ఆమోదించింది. జేఎస్‌డబ్ల్యూ రాయలసీమ స్టీల్ ఫ్లాంట్ లిమిటెడ్‌కు ప్రోత్సాహకాలిస్తూ, ప్యాకేజీని విస్తరిస్తూ ఏపీ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. విద్యుత్, నీటి కేటాయింపులు, మౌలిక సదుపాయాల కల్పన చర్యలకి ఆమోదించింది. సున్నపురాళ్ల పల్లె పరిధిలో ఎకరా రూ. 5 లక్షల చొప్పున 1100 ఎకరాల భూములని కేటాయిస్తూ ఆదేశాలు జారీ చేసింది. జనవరి 2026 నాటికి స్టీల్‌ప్లాంట్ తొలిదశ పనులు ప్రారంభించాలని నిర్దేశించింది ఏపీ ప్రభుత్వం. ఏప్రిల్ 2029 నాటికి స్టీల్‌ప్లాంట్ తొలిదశ పనులు పూర్తి చేసి ఉత్పత్తి ప్రారంభించాలని దిశానిర్దేశం చేసింది.జనవరి 2031 నాటికి స్టీల్ ప్లాంట్ రెండో దశ పనులు ప్రారంభిస్తామని ప్రతిపాదనల్లో తెలిపింది జేఎస్‌డబ్ల్యూ ఏపీ స్టీల్ లిమిటెడ్ సంస్థ. ఏప్రిల్ 2034 నాటికి స్టీల్ ప్లాంట్ రెండో దశ పనులు పూర్తి చేసి ఉత్పత్తి ప్రారంభిస్తామని జేఎస్‌డబ్ల్యూ సంస్థ ప్రతిపాదించింది. ఫ్యాక్టరీ ఏర్పాటు కోసం ఇచ్చిన ప్రతిపాదలనలను ఆమోదిస్తూ ఆదేశాలిచ్చింది ఏపీ ప్రభుత్వం. స్టీల్ ప్లాంట్ ఏర్పాటు సంస్థకు ఇండస్ట్రీయల్ డెవలప్‌మెంట్ పాలసీ ప్రకారం ప్రోత్సాహకాలు ఇవ్వాలని తగిన చర్యలు తీసుకోవాలని విద్యుత్, జలవనరులు, పరిశ్రమలు, రెవెన్యూ, ఆర్థిక శాఖ అధికారులని ప్రభుత్వం ఆదేశించింది. ఏపీఐఐసీ వీసీ అండ్ చైర్మన్, పరిశ్రమల శాఖ డైరెక్టర్‌కు ఏపీ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు పరిశ్రమలు వాణిజ్య శాఖ కార్యదర్శి వై.యువరాజ్ ఉత్తర్వులు జారీ చేశారు.

# బద్వేల్‌లో ఉప ఎన్నిక ఆదినారాయణరెడ్డి ఏమన్నారంట



**కడప :** కడపజిల్లాలో బద్వేల్ ఉప ఎన్నిక వచ్చే అవకాశం ఉందని బీజేపీ ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి తెలిపారు. ఒకవేళ ఉప ఎన్నిక వస్తే బీజేపీని గెలిపించుకునేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఏ ఉపఎన్నిక వచ్చినా కూటమి తరపున పోటీ చేసే అభ్యర్థి గెలిచేలా ఉండాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ బలపడాలని, బీజేపీ వాటా బీజేపీకి ఇవ్వాలని కోరారు.: వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై బీజేపీ జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. లిక్కర్ స్కాంలో వేల కోట్ల అవినీతికి జగన్ పాల్పడ్డారని ఆరోపించారు. ఇవాళ(ఆదివారం) కడపలో ఆదినారాయణరెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. జగన్ అరెస్టుకు ముహూర్తం దగ్గర పడిందని చెప్పుకొచ్చారు.బీజేపీ లేకపోతే, అన్నివిధాలుగా సహకారం ఇవ్వకపోతే కూటమి ప్రభుత్వం స్థిరంగా ఉండే పరిస్థితి కాదని తెలిపారు. కూటమిలో ప్రభుత్వ కార్యక్రమాల్లో బీజేపీకి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. బీజేపీ ఏపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ సారథ్యంలో కూటమిలో బీజేపీకి తగిన ప్రాధాన్యం దిశగా ముందుకు వెళ్లాలని కోరారు. కడప జిల్లాలో బద్వేల్ ఉప ఎన్నిక వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ఒకవేళ ఉప ఎన్నిక వస్తే బీజేపీని గెలిపించుకునేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి.ఏ ఉపఎన్నిక వచ్చినా కూటమి తరపున పోటీ చేసే అభ్యర్థి గెలిచేలా ఉండాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ బలపడాలని, బీజేపీ వాటా బీజేపీకి ఇవ్వాలని కోరారు. ఏపీలో అమలవుతున్న ప్రతి సంక్షేమ పథకం వెనుక కేంద్రంలోని మోదీ ప్రభుత్వ సహకారం, నిధుల కేటాయింపు ఉందని స్పష్టం చేశారు. కూటమిలో కీలక భాగస్వామి అయిన జనసేన కూడా బీజేపీకి సహకరించాలని ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి సూచించారు.

# చిటికెలో తిరుమల శ్రీవారి దర్శనం ఇదిగో ఇలాగా




**తిరుమల :** తిరుమలలో కొలువు తీరిన ఆ దేవదేవుడు, కలియుగ దైవం శ్రీవెంకటేశ్వర స్వామికి ప్రపంచ వ్యాప్తంగా భక్తులున్నారు. ఆ స్వామి వారిని దర్శించుకునేందుకు వారంతా ముందస్తు ప్రణాళికతో తిరుమలకు తరలి వస్తారు. కానీ ఏ మాత్రం ముందస్తు ప్రణాళిక లేకుండా ఆ కొండల్లో కొలువైన ఆ కోనేటి రాయుడిని దర్శించుకునేందుకు వచ్చే భక్తులకు శ్రీవారి దర్శనం కోసం తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) పలు రకాల సులువైన ఏర్పాట్లు చేసింది. అవి ఏమంటే..ప్రతి రోజూ తిరుపతిలోని విష్ణునివాసం, శ్రీనివాసం, భూదేవి కాంప్లెక్స్‌లో శ్రీవారి దర్శనం కోసం టోకెన్లు జారీ చేస్తారు. భక్తులు క్యూ లైన్‌లో తమ ఆధార్ కార్డును చూపించి, ఈ టోకెన్లను పొందవచ్చు.చిన్న పిల్లలున్న వారికి ప్రత్యేక కోటా ఉంటుంది. ఏడాది లోపు పిల్లలున్న తల్లిదండ్రులకు సుపథం మార్గంలో ఉచిత దర్శనాన్ని కల్పిస్తారు.వృద్ధులూ, దివ్యాంగుల కోసం ఆన్‌లైన్‌లో రోజుకు 750 టికట్లు కేటాయిస్తారు.అనారోగ్యంతో ఉన్న వారిని బయోమెట్రిక్ ద్వారం నుంచి లోపలికి పంపుతారు. ఈ విషయాన్ని ముందుగా వైకుంఠం 1 దగ్గరున్న టికెట్ తనిఖీ సిబ్బందికి తెలియజేయాలి.భారత సైన్యంలో పని చేసేవారికి అంటే ఫీల్డ్ స్టాఫ్‌కు రూ. 300 టికట్ నేరుగా ఇస్తారు.టీటీడీకి చెందిన అశ్విని ఆసుపత్రిలో రక్తదానం చేసిన వారికి సుపథం మార్గంలో ప్రవేశం కల్పిస్తారు. రోజుకు ఐదుగురికి మాత్రమే అవకాశం ఉంటుంది.తిరుపతిలోని అలిపిరి దగ్గరున్న సప్తగోప్రదక్షిన మందిరంలో శ్రీనివాస దివ్యానుగ్రహ హోమం నిర్వహిస్తారు దీనికి రూ 1600 టికెట్ చెల్లించి టికెట్ తీసుకోవాలి. హోమం అనంతరం అక్కడి అధికారి స్టాంప్ వేసి ఇస్తే ఇద్దరికి రూ. 300 టికెట్లు ఇస్తారు.శ్రీవారి దర్శనానికి వచ్చే విదేశీయులకు, ప్రవాస భారతీయులకు ప్రత్యేక ప్రవేశ దర్శనం ఉంటుంది. భారత్ నుంచి తిరుగు ప్రయాణం మాసంలోపు ఉంటే పాస్ పోర్టులో ఆ తేదీనీ, ఇమిగ్రేషన్ స్టాంపునీ చూపిస్తే రూ. 300 టికెట్ ఇస్తారు.ఆంధ్రప్రదేశ్ నానరెసిడెంట్ తెలుగు సొసైటీ (ఏపీఎన్ఆర్‌టీఎస్) ద్వారా వీఐపీ బ్రేక్ దర్శనాల్ని అనుమతిస్తారు. రోజుకు 100 మందికి ప్రవేశం ఉంటుంది. దీనికి ప్రవాసాంధ్రులు అర్హులుతిరుమలలో కల్యాణం చేసుకున్న వధూవరులకు, వారి కుటుంబ సభ్యులకు కల్యాణోత్సవం టికెట్లు కేటాయిస్తారు. అందుకు వివాహ ధృవీకరణ పత్రంతోపాటు ఫోటోలను చూపించాలి. తెలుగు రాష్ట్రాల్లోని ఏ ప్రాంతాలో పెళ్లి చేసుకున్న కొత్తదంపతులైనా ఈ ప్రత్యేక దర్శనం చేసుకోవచ్చు శ్రీవేంకటేశ్వర ఆలయ నిర్మాణ ట్రస్టుకు రూ. 10 వేలు విరాళం ఇచ్చి, రూ. 500 చెల్లించి టికెట్ తీసుకునే భక్తులకు శ్రీవాణి దర్శన టికెట్లను ఇస్తారు. 1500 శ్రీవాణి టికెట్లలో ఆన్‌లైన్‌లో 500, రేణుగుంట విమానాశ్రయంలో 200, తిరుమల జేఈవో కార్యాలయం వెనుక ఉన్న శ్రీవాణి టికెట్ల జారీ కేంద్రంలో 800 టికెట్లు ఇస్తారు.తెలుగు రాష్ట్రాల శాసనసభ, శాసనమండలి సభ్యులు, లోక్‌సభ, రాజ్యసభ సభ్యులు ఇచ్చే సిఫార్సు లేఖలతో వీఐపీ బ్రేక్ దర్శనంతోపాటు వసతి సదుపాయం కల్పిస్తారు.అలాగే ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల సిఫార్సు లేఖలతో ఈ అవకాశం దొరుకుతుంది. రోజుకు దాదాపు 4 వేల వరకు ఈ టికెట్లను జారీ చేస్తారు. ముఖ్యమైన ఉత్సవాలు, భక్తుల రద్దీ సమయాల్లో ఈ వీటిని రద్దు చేసే అధికారం టీటీడీకి ఉంది.శ్రీవారికి విరాళాలు అందించే దాతలకు టీటీడీ ప్రత్యేక దర్శనాలకు అనుమతి ఇస్తుంది. అందులో రూ. లక్ష నుంచి రూ. కోటిన్నర వరకూ విరాళాలను అందించిన వారికి డోనర్ పుస్తకాన్ని అందజేస్తారు. కుటుంబంలోని ఐదుగురికి ఈ దర్శనభాగ్యం కలుగుతుంది.ఇక గోవింద నామ కోటి రాసిన యువతకు వీఐపీ దర్శనం చేసుకొన అవకాశా న్నిసో_ంది.25లేదాఅంతకంటేతక్కువవయస్సున్న యువకులు అర్హులు

# తమ మనోభావాలను దెబ్బతీస్తున్నారు

## వైసీపీకి పోలీస్ అసోసియేషన్ స్ట్రాంగ్ వార్నింగ్




**చిత్తూరు:** పోలీసు అధికారులపై వైసీపీ నాయకులు చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండించారు చిత్తూరు జిల్లా పోలీస్ అసోసియేషన్ అధికారులు. వైసీపీ నాయకులు అంబటి రాంబాబు, భూమన కరుణాకర్ రెడ్డి, ఎంపీ విజయనందరెడ్డి చిత్తూరు జిల్లా పోలీసు అధికారులపై చేసిన అనుచిత వ్యాఖ్యలపై పోలీస్ అసోసియేషన్ అధికారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బంగారుపాళ్యంలో మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పర్యటన సందర్భంగా జిల్లా పోలీసు అధికారులు వైసీపీ నేతలని టార్గెట్ చేసి ఇబ్బందులకు గురిచేశారంటూ అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలు సరికావని పేర్కొన్నారు పోలీస్ అసోసియేషన్ అధికారులు.చిత్తూరులో వైసీపీ నాయకుడు ఎంపీ విజయానంద రెడ్డి బర్త్ డే సందర్భంగా చోటు చేసుకున్న ఘర్షణ వివాదంపై చట్టపరంగా పోలీసులు వ్యవహరిస్తే టూటౌన్ సీఐ, ఎస్ఐలపై విజయానంద రెడ్డి వ్యక్తిగత ధూషణలు చేయడం, అశ్లీల వ్యాఖ్యలకు పాల్పడటం పోలీసు శాఖ గౌరవాన్ని దిగజారుసో_ందని పోలీస్ అసోసియేషన్ అధికారులు చెప్పుకొ చ్చారు. రాజమండ్రి సెంట్రల్ జైల్లో రిమాండ్‌లో ఉన్న ఎంపీ మిథున్ రెడ్డికి మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి గన్‌మెన్ దిండ్లు, దుప్పట్లు మోసుకెళ్లడంపై గన్‌మెన్‌ను సస్పెండ్ చేస్తే భూమన కరుణాకర్ రెడ్డి చిత్తూరు ఎస్పీపై చేసిన వ్యాఖ్యలు అభ్యంత ్రకరంగా ఉన్నాయని తెలిపారు. చిత్తూరు జిల్లా పోలీసు శాఖ అన్ని విధాలా చట్టబద్ధంగా పనిచేస్తోందని స్పష్టం చేశారు. ఇటువంటి తప్పుడు అనుచిత వ్యాఖ్యల ద్వారా పోలీసు వ్యవస్థ మనోభావాలను దెబ్బతీసే విధంగా వైసీపీ నేతలు ప్రవర్తించకూడదని హితవు పలికారు. పోలీసు వ్యవస్థ ప్రతిష్టను దిగజారిచ్చే తప్పుడు ఆరోపణలు చేయడం మానుకోవాలని పోలీస్ అసోసియేషన్ అధికారులు హెచ్చరించారు.

# సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ వ్యవహారం సంచలన విషయాలు వెలుగులోకి



**హైదరాబాద్:** యూనివర్సల్ సృష్టి ఫెర్టిలిటీ సెంటర్‌లో అక్రమ సరోగసీ, పిల్లల అమ్మకపు రాకెట్‌ను ఛేదించామని నార్త్ జోన్ డీసీపీ రష్మీ పెరుమాళ్ తెలిపారు. ఇందుకు సంబంధించిన వివరాలను మీడియాకు ఆదివారం జులై 27) డీసీపీ రష్మీ పెరుమాళ్ వెల్లడించారు. ఒక జంట 2024 ఆగస్టులో సంతాన సాఫల్యం కోసం యూనివర్సల్ సృష్టి ఫెర్టిలిటీ సెంటర్‌ను సంప్రదించారని వెల్లడించారు. డా. నమ్రత వారికి సరోగసీ చేయించుకోవాలని సూచించారని తెలిపారు. ఆ క్లినిక్ ద్వారా సరోగసీ తల్లిని ఏర్పాటు చేస్తామని దంపతులని నమ్మించారని అన్నారు. తొమ్మిది నెలల పాటు ఆ జంట క్లినిక్‌కు డబ్బులు చెల్లించారని గుర్తుచేశారు. 2025 జూన్‌లో సరోగసీ తల్లికి విశాఖపట్నంలో అబ్బాయి పుట్టాడని, డెలివరీ ఛార్జీలు చెల్లించి బిడ్డను తీసుకెళ్లాలని దంపతులకి సమాచారం అందించారని చెప్పుకొచ్చారు. బిడ్డను డా. నమ్రత అప్పగించి, తప్పుడు జనన ధ్రువీకరణ పత్రాన్ని సృష్టించి, తప్పుడు డీఎన్ఏ సృష్టించారని అన్నారు. ఆ తర్వాత భార్యభర్తల వీర్యం, అండంతో బిడ్డ వారికి పుట్టినట్లుగా నమ్మించారని తెలిపారు. సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ ఆ జంట నుంచి మొత్తం రూ. 35 లక్షలకు పైగా వసూలు చేసిందని వెల్లడించారు. తర్వాత, ఆ జంట డీఎన్ఏ పరీక్ష చేయించుకోగా, బిడ్డ డీఎన్ఏ వారికి అసలు సరిపోలేదని తేలిందని నార్త్ జోన్ డీసీపీ రష్మీ పెరుమాళ్ పేర్కొన్నారు.ఆ దంపతులు సృష్టి ఫెర్టిలిటీ సెంటర్‌ని సంప్రదించగా, వారికి ఎలాంటి పత్రాలు ఇవ్వకుండా, డాక్టర్ నమ్రత కొడుకు బెదిరించారని... నార్త్ జోన్ డీసీపీ రష్మీ పెరుమాళ్ తెలిపారు. డాక్టర్ నమ్రత పెద్దఎత్తున అక్రమ సరోగసీ, సంతాన సాఫల్య ట్రీట్‌మెంట్ నిర్వహిస్తున్నట్లు తమ దర్యాప్తులో తేలిందని వివరించారు.డాక్టర్ నమ్రత తన క్లయింట్ల నుంచి రూ.20 నుంచి రూ.30 లక్షలు వసూలు చేసి తప్పుడు రూపంలో మోసం చేస్తోందనీ తమ దర్యాప్తులో తేలిందని అన్నారు. ఈ కేసులో, అసలు బిడ్డ తల్లిదండ్రులు అసోం నివాసులని, హైదరాబాద్‌లో వారు నివసిస్తున్నారని వెల్లడించారు. విశాఖపట్నంలో డెలివరీకి డాక్టర్ నమ్రత ప్లాన్ చేశారని.. బిడ్డను తీసుకున్న తర్వాత వారికి స్వల్ప మొత్తాన్ని చెల్లించి, వారిని హైదరాబాద్‌కు పంపారని తెలిపారు. పిల్లలను అమ్మినందుకు, అసలు అరెస్టు చేశామని అన్నారు. ప్రస్తుతం సృష్టి ఫెర్టిలిటీ సెంటర్‌ని సీజ్ చేశామని.. లైసెన్స్ లేకుండా చికిత్సలు చేస్తున్నట్లు గుర్తించామని తెలిపారు. సృష్టి ఫెర్టిలిటీ సెంటర్‌లో భారీగా పరికరాలు లభ్యమయ్యా యనివాటిని సీజ్ చేశామని చెప్పుకొచ్చారు. గతంలో మహారా ణిపేటటౌన్ (విశాఖపట్నం), గోపాలపురం (హైదరాబాద్), కొత్తపేట (గుంటూరు)లలో పదికి పైగా కేసులు సృష్టి ఫెర్టిలిటీ సెంటర్‌పై నమోదయ్యాయని... వైద్య, ఆరోగ్య శాఖ గతంలో ఈ క్లినిక్ రిజిస్ట్రేషన్‌ను రద్దు చేసినప్పటికీ, నిందితురాలు డాక్టర్ నమ్రత మరో సర్టిఫైడ్ డాక్టర్ డా. సూరి పేరును ఉపయోగించి నిర్వహిస్తోందని తెలిపారు. ఈ కేసులో ముఖ్య నిందితులు ఎనిమిది మందిని అరెస్ట్ చేశామని నార్త్ జోన్ డీసీపీ రష్మీ పెరుమాళ్ పేర్కొన్నారు.

# గోవా నుంచి అక్రమంగా మద్యం

## టోల్ ప్లాజా వద్ద గంజాయి సీజ్



**మునిపల్లి, జులై 27 :** గోవా నుంచి హైదరాబాద్ తరలిస్తున్న 6.5 లీటర్ల అక్రమ మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సీఐ వినారెడ్డి తెలిపారు. ఆదివారం మునిపల్లి మండల పరిధిలోని కంకోల్ గ్రామ శివారులో గల ముంబై జాతీయ రహదారిపై ఉన్న డెక్కన్ టోల్ ప్లాజా వద్ద ఉన్నతాధికారుల ఆదేశాల సంబంధిత ఎక్సైజ్ అధికారులు వాహనాల తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎక్సైజ్ సీఐ వినారెడ్డి మాట్లాడుతూ.. గోవా నుంచి హైదరాబాద్ వస్తున్న ట్రావెల్స్ బస్సులను తనిఖీ చేయగా.. ఓ ట్రావెల్స్ బస్సులో అక్రమ మద్యం తరలిస్తున్నట్లు గుర్తించారు. 6.5 లీటర్ల అక్రమ మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్టు సీఐ తెలిపారు. కంకోల్ టోల్ ప్లాజా వద్ద వాహనాలు తనిఖీ చేపట్టి వాహనాలు తనిఖీ చేసే క్రమంలో జహీరాబాద్ వైపు నుంచి హైదరాబాద్ వైపు వెళుతున్న బైకుపై ఇద్దరు వ్యక్తులు 1250 గ్రాముల ఎండు గంజాయి తరలిస్తున్నట్టు గుర్తించారు.గంజాయితోపాటు ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు సీఐ తెలిపారు. గంజాయి తరలిస్తున్న శ్రీధర్, జెహార అనే ఇద్దరు వ్యక్తులు హైదరాబాద్ పట్టణంలోని మూసాపేట్ ప్రాంతానికి చెందిన వారిగా ఎక్సైజ్ అధికారులు గుర్తించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ఐ యాదయ్య, హెడ్ కానిస్టేబుల్ అలీమ్, కానిస్టేబుల్స్ యాదయ్య, మల్కయ్య, కరీం, ప్రహ్లాద రెడ్డి, ఉమాలు ఉన్నారు.

# ట్రిపుల్ మర్డర్ షాక్ తల్లిదండ్రులు,

## సోదరిని గొడ్డలితో నరికి చంపిన వ్యక్తి



**లక్నో:** ఒక వ్యక్తి తన తల్లిదండ్రులు, సోదరిని గొడ్డలితో నరికి చంపాడు. భూ వివాదం కారణంగా ఈ హత్యలకు పాల్పడ్డాడు. ట్రిపుల్ మర్డర్ విషయం తెలుసుకుని స్థానికులు షాక్ అయ్యారు. ఈ సంఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఉత్తరప్రదేశ్‌లోని ఘాజీపూర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. ఆదివారం దిలియా గ్రామంలో దారుణ హత్యలు జరిగాయి. భూ వివాదం కారణంగా ఒక వ్యక్తి తన తల్లిదండ్రులు, సోదరిని గొడ్డలితో నరికి చంపాడు. ఆ తర్వాత అక్కడి నుంచి పారిపోయాడు.కాగా, ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ముగ్గురి మృతదేహాలను పోస్ట్‌మార్టం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ట్రిపుల్ మర్డర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పరారీలో ఉన్న నిందితుడ్ని అరెస్ట్ చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు పోలీస్ అధికారి వెల్లడించారు. మరోవైపు ట్రిపుల్ మర్డర్ సంఘటన స్థానికంగా కలకలం రేపింది.

# జన్ సురాజ్ ఓట్లు చీల్చే

## పార్టీ కానీ ట్విస్ట్ ఉంటుంది




**పాట్నా:** ఈ ఏడాది చివర్లో బిహార్ అసెంబ్లీ ఎన్నికలు జరుగనుండటంతో పార్టీల ప్రచార వేడి క్రమంగా పెరుగుతోంది. ప్రముఖ ఎన్నికల వ్యూహకర్తగా పేరుతెచ్చుకుని కొద్దికాలం క్రితం రాజకీయాల్లోకి అడుగుపెట్టిన ప్రశాంత్ కిషోర్ తన రాజకీయ పార్టీ 'జన్ సురాజ్' )పై గట్టి అంచనాలే పెట్టుకున్నారు. తాజాగా ఒక ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. తమ పార్టీ 'జన్ సురాజ్'ను 'ఓట్లను చీల్చే' పార్టీగా అభివర్ణించారు. కానీ ఇందులో ఒక ట్విస్ట్ కూడా ఉంటుందన్నారు.'జన్ సురాజ్ ఓట్లను చీల్చే పార్టీ. కానీ మేము చాలా ఓట్లు చీల్చుకుంటాం..అంతిమంగా ఎన్నికల్లో గెలుస్తాం' అని ప్రశాంత్ కిషోర్ తెలిపారు. తమ పార్టీ రాష్ట్ర రాజకీయ డైనమిక్స్‌లో గణనీయంగా మార్పులు తీసుకువస్తుందని చెప్పారు. జన్ సురాజ్ ప్రభావంతో చిన్న పార్టీల వర్కర్లు, సపోర్ట్ బేస్ ఇప్పటికే తమ క్యాంపులోకి వచ్చేసిందని, చిన్న పార్టీలు ఉనికి కోల్పోయినందున వాటి గురించి ప్రజలు చర్చించుకోవడం మానేశారని అన్నారు. ప్రస్తుతం బీహార్‌లో రాజకీయ సంభాషణలన్నీ ఆర్జేడీ సారథ్యంలోని కూటమి, బీజేపీ-జేడీయూ కూటమి, జన్ సురాజ్ చుట్టూనే నడుస్తున్నాయని తెలిపారు.జేడీయూకు దెబ్బరెండో దెబ్బ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ జేడీయూపై పడుతుందని, జేడీయూ కార్యకర్తలు, మద్దతుదారులు, ఓటర్లు పెద్ద సంఖ్యలో జన్ సురాజ్ వైపు మళ్లుతున్నారని ప్రశాంత్ కిషోర్ చెప్పారు. జన్ సురాజ్ ఊపు ఇదేవిధంగా కొనసాగితే మూడో దెబ్బ బీజేపీపై పడుతుందని అన్నారు. రెండు రకాల బీజేపీ మద్దతుదారులు జన్‌సురాజ్ వైపు మొగ్గుచూపుతున్నారని, నాయకత్వంపైన, లోకల్ స్థాయిలో పనితీరుపై భ్రమలు తొలగిపోయిన వారు, పైస్థాయిలో మోదీ బాగా పనిచేస్తున్నప్పటికీ రాష్ట్ర స్థాయిలో వైవిధ్యం కోరుకుంటున్న వారు ఈ జాబితాలోకి వస్తారని చెప్పారు.ముస్లిం ఓటు బ్యాంకు సంప్రదాయంగా లాలూ ఆర్జేడీకి విధేయంగా ఉంటుందని, 30 ఏళ్లుగా ఇదే జరుగుతోందని, అయితే వారంతా ఇప్పుడు తమ వైపు మళ్లే అవకాశాలు ఉంటాయని చెప్పారు. ప్రశాంత్ కిషోర్ తీసుకువచ్చిన 'జన్ సురాజ్' ఉద్యమం రాష్ట్ర ప్రజలను ఆకర్షించిందనే చెప్పాలి. అయితే, ఇదంతా ఓట్లుగా మార్చుకోగలదా అనే ప్రశ్న కూడా ఉంది. ప్రశాంత్ కిషోర్ నిజాయితీ, అట్టడుగు స్థాయి నుంచి చేపడుతున్న ప్రచారం బీహార్ రాజకీయాలపై ఏమేరకు ప్రభావం చూపనుందనే చర్చ కూడా జరుగుతోంది

# ఏపీజే అబ్దుల్ కలాం 10వ వర్ధంతి సందర్భంగా ప్రధాని మోదీ నివాళులు

**ఢిల్లీ :** భారతదేశ మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం 10వ వర్ధంతి సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆయనకు నివాళులు అర్పించారు. డాక్టర్ కలాం దేశం పట్ల చూపిన అంకి తభావం అసాధారణమని సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. ఆయన ఆలోచనలు యువతను ప్రేరేపించి, అభివృద్ధి చెందిన బలమైన భారత నిర్మాణంలో భాగం కావ డానికి అనేక మందిని ఉత్తేజపరుస్తాయన్నారు.రాష్ట్రపతి భవనం వరకుఅక్టోబర్ 15, 1931న తమిళనాడులోని రామేశ్వరంలో ఒక సాధారణ కుటుంబంలో అవుల్ పకీర్ జైనులబ్దీన్ అబ్దుల్ కలాం జన్మించారు. తన కఠోర శ్రమ, అంకితభావంతో భారత దేశ 11వ రాష్ట్రపతి (2002–2007) స్థాయి వరకు ఎదిగారు. ఆ తర్వాత చిన్నప్పటి నుంచి విజ్ఞాన శాస్త్రంపై ఆసక్తి కలిగిన కలాం, భారత (ఇస్రో)లో చేరారు. ఆ క్రమంలో 1980లో భారతదేశ తొలి ఉపగ్రహ ప్రయోగ వాహ నం ద్వారా రోహిణి ఉపగ్రహాన్ని కక్ష్యలోకి ప్రవేశపెట్టిన విష యంలో కీలక పాత్ర పోషించారు.క్షిపణి



కార్యక్రమ శిల్పిడాక్టర్ కలాం అగ్ని, పృథ్వీ వంటి క్షిపణుల అభివృద్ధిలో కూడా ముఖ్య పాత్ర పోషించారు. ఇస్రో, రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ లలో ఆయన చేసిన కృషి, భారతదేశ స్వయం సమృద్ధి రక్షణ, అంతరిక్ష సాంకేతి కతలకు బీజం వేసింది. ఆయన సాంకేతిక పరిజ్ఞానం, దూరదృష్టి దేశ శాస్త్రీయ పురోగతికి ఎంతగానో దోహదం చేసింది.యువత శక్తి, విద్య ఛాంపియన్కలాం గారు కేవలం శాస్త్రవేత్తగానే కాకుండా, యువతను ప్రేరేపించే గొప్ప గురువుగా కూడా పేరు తెచ్చుకున్నారు. ఆయన రచించిన వింగ్స్ ఆఫ్ ఫైర్, ఇగ్నైటెడ్ మైండ్స్, ఇండియా 2020 వంటి పుస్తకాలు లక్షలాది మంది విద్యార్థులను, యువ నిపుణులను ఉత్తేజపరిచాయి. ఆయన ఎప్పుడూ యువతను దేశ అభివృద్ధిలో కీలక భాగస్వా ములుగా భావించారు.ప్రజా రాష్ట్రపతిగా..2015 జులై 27న షిల్లాంగ్‌లో విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ కలాం కిందపడి కన్ను మూశారు. ఆయన చివరి క్షణాల్లో కూడా విద్య, యువత పట్ల తన నిబద్ధతను చాటుకున్నారు. దీంతో జన రాష్ట్రపతిగా పేరు దక్కించుకున్న కలాం, తన దీర్ఘదృష్టి, దేశభక్తితో భారతీ యుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారు. ఆయన 10వ వర్ధంతి సందర్భంగా డాక్టర్ కలాంఆదర్శాలు ఇప్పటికీ ప్రేరేపిస్తున్నాయి.

# మైనర్ బాలుడిపై దారుణం స్కూల్ బాత్రూమ్‌లో అత్యాచారం

**ఢిల్లీ :** స్కూల్‌లో మైనర్ బాలుడి పై దారుణం జరిగింది. వాష్‌రూమ్స్ లోకి వెళ్లిన 14 ఏళ్ల బాలుడిపై ఓ వ్యక్తి అత్యాచారానికి పాల్పడ్డాడు. దేశ రాజధాని ఢిల్లీ లో ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. వివరాల్లోకి వెళ్తే.. ఈ నెల 24న సెంట్రల్ ఢిల్లీలోని ఓ స్కూల్ వాష్‌రూమ్‌లోకి వెళ్లిన బాలుడిపై ఓ వ్యక్తి అత్యాచారానికి పాల్పడ్డాడు.ఈ విషయాన్ని బాలుడు అదేరోజు తల్లిదండ్రులకు చెప్పడంతో పోలీసులకు ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చారు. దాంతో వెంటనే పోలీస్ టీమ్ స్కూల్‌కు వెళ్లి ఎంక్వయిరీ మొదలుపెట్టింది. ఇంతలో బాలుడి పేరెంట్స్ పోలీస్‌స్టేషన్‌కు చేరుకున్నారు. స్కూల్‌కు వెళ్లిన పోలీస్ టీమ్ నిందితుడిని అరెస్ట్ చేసింది. బాధితుడికి వైద్య పరీక్షలు నిర్వహించి, కౌన్సెలింగ్ ఇచ్చారు.డాక్టర్ నుంచి మెడికో–లీగల్ సర్టిఫికెట్ అందిన తర్వాత పోలీసులు ఆ బాలుడిపై లైంగిక దాడి జరిగినట్టు నిర్ధారణకు వచ్చారు. నిందితుడిపై పోక్సో కేసు నమోదు చేశారు. ఢిల్లీలో మైనర్లపై లైంగిక వేధింపుల ఆరోపణలతో సగటున రోజుకు ఐదుగురు వ్యక్తులు అరెస్టవుతున్నారు. ప్రతిరోజు దాదాపు నాలుగు కేసులు పోక్సో చట్టం కింద నమోదవుతున్నాయి. ఈ గణాంకాలు పిల్లలపై జరుగుతున్న నేరాల తీవ్రతను తెలియజేస్తున్నాయి.




# ఆరేళ్ల తర్వాత మాతోశ్రీకి వెళ్లిన రాజ్‌ఠాక్రే

**ముంబై:** మహారాష్ట్ర నవనిర్మాణ సేన చీఫ్ రాజ్ ఠాక్రే ఆరేళ్ల తర్వాత శివసేన (యూబీటీ) నేత ఉద్ధవ్ ఠాక్రే నివాసమైన 'మాతోశ్రీ' కి వెళ్లారు. రాజ్, ఉద్ధవ్ సోదరులిరువురూ సుమారు 30 నిమిషాల పాటు సమావేశమయ్యారు. వీరి సమావేశానికి ప్రత్యేకత ఉంది. ఆదివారంనాడు ఉద్ధవ్ ఠాక్రే పుట్టినరోజు కావడంతో మాతోశ్రీకి వచ్చిన రాజ్ ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. రాజ్ ఠాక్రే వెంట ఎంఎన్ఎస్ సీనియర్ నేతలు బాలా నందగావోంకర్, నితిన్ సర్దేశాయ్ కూడా హాజరయ్యారు. రాజ్‌ఠాక్రే మాతోశ్రీ నిలయానికి వచ్చి దాదాపు ఆరున్నరేళ్లు అవుతోంది. చివరిసారిగా తన కుమారుడు అమిత్ ఠాక్రే పెళ్లికి ఉద్ధవ్‌ను ఆహ్వానించేందుకు ఆయన మాతోశ్రీకి వచ్చారు బాల్ ఠాక్రేకు నివాళులుమాతోశ్రీ పర్యటనలో భాగంగా



రాజ్ ఠాక్రే మూడో అంతస్తు వరకూ వెళ్లి శివసేన వ్యవస్థాపకుడు దివంగత బాల్ ఠాక్రే గదిని సందర్శించారు. బాల్ ఠాక్రే కూర్చునే 'ఐకానిక్ చెయిర్'ను ఆ గదిలో పదిలపరిచారు. రాజ్ ఆ కుర్చీకి గౌరవపూర్వకంగా నమస్కరించి, బాల్ ఠాక్రేకు నివాళు లర్పించారు. సరైన సమయంలో నిర్ణయం తీసుకుంటామని ప్రకటించారు. ఉద్ధవ్ సైతం ఇందుకు సుముఖత వ్యక్తం చేస్తూ వచ్చారు. హిందీని రాష్ట్ర పాఠశాలల్లో తృతీయ భాషగా తప్పనిసరి చేస్తూ తీసుకున్న నిర్ణయాన్ని మహారాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఉపసంహరించుకుంది. ఇందుకోసం మొదట్నించీ పట్టుబడుతున్న ఠాక్రే సోదరులు దీన్ని సెలబ్రేట్ చేసుకుంటూ ఒకేవేదికపై కలిశారు. పొత్తులపై రాజ్, ఉద్ధవ్ వ్యాఖ్యలపై శివసైనికులు సంతోషంగా ఉన్నారని, తిరిగి సోదరులిద్దరూ చేతులుకలిపే అవకాశాలున్నాయని శివసేన యూబీటీ నేత సంజయ్ రౌత్ ఇటీవల పేర్కొన్నారు. ప్రస్తుతానికైతే పొత్తులకు రాజ్ తలుపులు తెరిచే ఉంచారు.


# స్కూల్ పుస్తకాల్లో పాఠ్యాంశంగా ఆపరేషన్ సింధూర్

**పహల్గామ్ :** ఉగ్రదాడి కి ప్రతీకారంగా భారత సైన్యం చేపట్టిన 'ఆపరేషన్ సింధూర్ )' వివరాలను స్కూల్ పుస్తకాల్లో పాఠ్యాంశంగా చేర్చాలని కేంద్రం నిర్ణయించింది. ఈ విషయాన్ని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ గతంలోనే ప్రకటించారు. తాజాగా ఈ విషయంపై 'నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రిసెర్చ్ అండ్ ట్రెయినింగ్ స్పందించింది.విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొందించే ఉద్దేశంతో ఆపరేషన్ సిందూర్‌ను సిలబస్‌లో చేర్చుతున్నట్లు ఎన్‌సీఈఆర్టీ తెలిపింది. పిల్లలకు జాతీయ భద్రత, సైనిక వ్యూహం, దౌత్యం ప్రాముఖ్యతను బోధించడమే ఈ నిర్ణయం వెనకున్న లక్ష్యమని తెలిపింది. ఇందుకోసం ఎన్ సీఈఆర్టీ ప్రత్యేక మాడ్యూల్‌ను సిద్ధం చేసింది. ఈ మాడ్యూల్ రెండు భాగాలుగా విభజిస్తారు. ఒకటి 3–8 తరగతుల విద్యార్థుల కోసం, మరొకటి 9 నుంచి 12 తరగతుల విద్యార్థుల కోసం రూపొందిస్తారు.ఆదిత్య ఎల్1 చంద్రయాన్ అంతరిక్ష మిషన్‌లు, ఇటీవల శుభాన్షు శుక్లా 'అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్)'కు వెళ్లిన అంశాలను కొత్త సిలబస్‌లో చేర్చనున్నట్లు అధికారులు తెలిపారు.




# మానసాదేవి ఆలయం వద్ద తొక్కిసలాటకు పుకార్లే కారణం ప్రాథమిక దర్యాప్తులో వెల్లడి

**ఉత్తరాఖండ్:** హరిద్వార్‌లోని ప్రముఖ మానసాదేవి ఆలయానికి వెళ్లే మార్గంలో తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో ఆరుగురు భక్తులు మరణించారు. దాదాపు 30 మంది వరకు గాయప డ్డారు. అయితే, తొక్కిసలాటకు సంబంధించి కీలక విషయం వెలుగులోకి వచ్చింది. తొక్కిసలాటకు పుకార్లే కారణమని అధికారుల ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైందని డిస్ట్రిక్ట్ మేజిస్ట్రేట్ మయూర్ దీక్షిత్ వెల్లడించారు. విద్యుత్ తీగ తెగిపోయిందంటూ పుకార్లు వ్యాప్తి చేశారని.. ఫొటోలు, వీడియోల ద్వారా తెలిసిందన్నారు. మృతులు విద్యుత్ షాక్‌కు గురైనట్లుగా ఎలాంటి ఆధారాలు లేవని.. ఈ పుకార్లను ఎవరు వ్యాప్తి చేశారన్న అంశంపై దర్యాప్తు చేస్తామన్నారు. మెజిస్టీరియల్ విచారణకు ఆదేశించినట్లు తెలిపారు. సీసీటీవీ కెమెరాలను సైతం పరిశీలించనున్నట్లు పేర్కొన్నారు. పుకార్ల నేపథ్యంలో భక్తులు ఒకరిపై ఒకరు పడిపోయారని.. ఈ ప్రమాదంలో ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. ఇందులో పిల్లలు సైతం ఉన్నట్లు సమాచారం. మానసాదేవి ఆలయం పర్వతంపై ఉంటుంది. కన్వర్ యాత్ర నేపథ్యంలో మూసివేసిన రోడ్డును తెరిచారు.దాంతో దర్శనం కోసం ఆలయానికి వచ్చే భక్తుల సంఖ్య భారీగా




పెరిగింది. పర్వతంపై ఎత్తున ఉన్న ఆలయానికి వెళ్లేందుకు చేరుకోవడానికి భక్తులు ఇరుకైన మార్గం గుండా వెళ్లాల్సి ఉంటుంది. మెట్లు సైతం తక్కువగా ఉంటాయి. వర్షాకాలంలో అక్కడ జారపడే అవకాశాలుంటాయని చెబుతున్నారు. మానసాదేవి తొక్కిసలాట కారణంగా పలువురు గాయపడ్డట్లుగా తమకు సమాచారం అందిందని ఎస్ఎస్‌పీ ప్రమోద్ సింగ్ దోబాల్ తెలిపారు. పోలీసు బృందం సంఘటనా స్థలానికి చేరుకొని.. దాదాపు 35 మందిని ఆసుపత్రిలో చేర్పించినట్లు తెలిపారు. గాయపడ్డ వారు చికిత్స పొందుతున్నారన్నారు. తీవ్రంగా గాయపడ్డ వారిని మెరుగైన చికిత్స కోసం ఇతర ఆసుపత్రులకు తరలిస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యుత్ తీగ తెగిపడిందని పుకార్లు వ్యాప్తి చేశారని.. దాంతోనే తొక్కిసలాట జరిగినట్లుగా ప్రాథమిక సమాచారం ఉందన్నారు. బిహార్‌కు చెందిన సంతోష్ అనే వ్యక్తి మాట్లాడుతూ విద్యుత్ తీగ పడిపోయిందని చెప్పారన్నారు. తాను చాలా మందిని కాపాడానని.. వీలైనంత వరకు సహాయం చేసినట్లుగా తెలిపాడు. తాను సైతం తొక్కిసలాటలో పడిపోయానని.. తనతో వచ్చిన వారంతా విడిపోయారన్నారు. సరిగ్గా నిలబడేందుకు కూడా స్థలం లేదని.. ఒకరినొకరు తోసుకుంటు వచ్చారని తెలిపాడు


# భర్తకు విషం పెట్టి చంపిన భార్య

**లక్నో:** ఉత్తర్ ప్రదేశ్‌లోని ఫిరోజాబాద్ జిల్లా ఉలావ్ గ్రామంలో దారుణ ఘటన చోటుచేసుకుంది. భార్య, ఆమె ప్రియుడు విషం ఇవ్వడంతో సునీల్ అనే వ్యక్తి మరణించాడు. తన కోడలు, అదే గ్రామానికి చెందిన ఓ పురుషుడు తన కుమారుడికి విషం ఇచ్చి చంపారని సునీల్ తల్లి ఇచ్చిన ఫిర్యాదుపై పోలీసులు జూలై 24న కేసు నమోదు చేసినట్లు ఫిరోజాబాద్ నగర ఎస్పీ రవి శంకర్ ప్రసాద్ తెలిపారు.సునీల్ భార్య, ఆమె ప్రియుడిని అరెస్టు చేసి జైలుకు పంపినట్లు ఆయన చెప్పారు. తన భార్యకు, మరో వ్యక్తికి వివాహేతర సంబంధం ఉన్నట్లు సునీల్‌కి తెలిసిందని, దీంతో ఆహారంలో విషం కలిపి వారిద్దరూ సునీల్‌ని హతమార్చారని ఎస్పీ తెలిపారు.





# మానసాదేవి ఆలయంలో తొక్కిసలాట ఆరుగురు భక్తుల మృతి

**హరిద్వార్:** హరిద్వార్‌లోని మానసాదేవి ఆలయంలో ఆదివారం ఉదయం తొక్కిసలాట జరిగింది. ఈ విషాదకర ఘటనలో ఆరుగురు భక్తులు మృతి చెందారు. మరో 25 మంది భక్తులు గాయప డ్డారు. ప్రస్తుతం సహాయక చర్యలు కొనసాగుతున్నాయని హరి ద్వార్ ఎస్ఎస్‌పీ తెలిపారు. మానసాదేవి ఆలయంలో భారీగా భక్తులు తరలివచ్చారు. ఈ సమయంలో తొక్కిసలాట జరిగినట్లు తెలుస్తున్నది. ఘటనకు కారణాలు తెలియరాలేదు. సమాచారం అందుకున్న గర్వాల్ డివిజన్ కమిషనర్ వినయ్ శంకర్ పాండే సంఘటనా స్థలానికి బయలుదేరారు. ప్రస్తుతం ఆలయం వద్ద అధికారులు సహాయక చర్యలు చేపట్టారు.అయితే, మానసాదేవి ఆలయానికి వెళ్లే రెండు కిలో మీటర్ల నడక మార్గంలో తొక్కిసలాట జరిగినట్లు సమాచారం. పెద్ద సంఖ్యలో గుమిగూడిన నేపథ్యంలో రద్దీ కారణంగా తొక్కిసలాట జరిగినట్లు తెలుస్తున్నది. కొందరు వెనక్కి వెళ్లేందుకు ప్రయత్నించగా.. మరికొందరు ముందుకు చొచ్చుకురావడంతోనే ఈ ఘటన జరిగినట్లు తెలుస్తున్నది. ఈ ఘటన నేపథ్యంలో




చాలామంది ఊపిరాడక పడిపోయగా.. వారందరినీ అంబులెన్స్ ద్వారా సమీపంలోని ఆసుపత్రులకు తరలించారు. అధికారులు ప్రస్తుతం పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు.తొక్కిసలాట ఘటనపై సీఎం పుష్కర్‌సింగ్ ధామీ స్పందించారు. తొక్కిసలాట ఘటనపై ఆయన విచారం వ్యక్తం చే శారు. ఎస్‌డీఆర్ఎఫ్ పోలీసులు, స్థానిక పోలీసులు, ఇతర రెస్క్యూ బృందాలు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయ, సహాయ కార్యక్రమాల్లో నిమగ్నమైనట్లు తెలిపారు. హరిద్వార్‌లోని మానసా దేవి ఆలయానికి వెళ్లే మార్గంలో తొక్కిసలాట జరిగినట్లు జరగడం బాధాకరమన్నారు. ఈ విషయంపై స్థానిక పరిపాలనను సంప్రదించి పరిస్థితిని నిశితంగా పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. భక్తులంతా క్షేమంగా ఉండాలని మాతా మానసాదేవిని ప్రార్థిస్తున్నానన్నారు.

# దేశంలోనే పేద రైతు వార్షిక ఆదాయం రూ.3గా ఇన్‌కమ్ సర్టిఫికెట్ జారీ



**భోపాల్:** ఒక రైతు వార్షిక ఆదాయం కేవలం రూ.3.ఈ మేరకు ఇన్‌కమ్ సర్టిఫికెట్‌లో పేర్కొన్నారు. అధికారులు జారీ చేసిన ఈ ఆదాయ ధృవీకరణ పత్రం సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దీంతో అతడ్ని దేశంలోనే పేద రైతుగా నెటిజన్లు అభివర్ణించారు. బీజేపీ పాలిత మధ్యప్రదేశ్‌లో ఈ సంఘటన జరిగింది. సత్నా జిల్లా కోఠి తహసీల్ పరిధిలోని నయాగావ్ గ్రామానికి చెందిన 45 ఏళ్ల రాంస్వరూప్ రైతు. ఆదాయ ధృవీకరణ పత్రం కోసం అతడు దరఖాస్తు చేశాడు. జూలై 22న తహసీల్దార్ సౌరభ్ ద్వివేది సంతకంతో ఇన్‌కమ్ సర్టిఫికెట్ జారీ అయ్యింది. రైతు రామ్‌స్వరూప్ వార్షిక ఆదాయాన్ని రూ.3గా ఇందులో పేర్కొన్నారు. ఈ సర్టిఫికెట్ ప్రకారం రాంస్వరూప్ నెలకు 25 పైసలు సంపాదిస్తున్నట్లు తెలుస్తున్నది కాగా, ఈ ఆదాయ వీకరణ పత్రం సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దీంతో విమర్శలు వెల్లువెత్తాయి. మధ్యప్రదేశ్‌లోని బీజేపీ ప్రభుత్వంపై ఆ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మండిపడింది. 'మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్ పాలనలో, భారతదేశంలో అత్యంత పేద వ్యక్తిని మేం కనుగొన్నాం. వార్షిక ఆదాయం కేవలం రూ.3, ఇది షాకింగ్ కాదా? ప్రజలను పేదలుగా మార్చే లక్ష్యం? ఎందుకంటే ఇప్పుడు కుర్చీ కూడా కమీషన్ తింటున్నది' అని ఆరోపించింది.మరోవైపు ఈ ఇన్‌కమ్ సర్టిఫికెట్‌పై విమర్శలు రావడంతో సంబంధిత అధికారులు స్పందించారు. 'క్లరికల్ ఎర్రర్' వల్ల ఇలా జరిగిందని వివరణ ఇచ్చారు. కొత్త ఆదాయ ధృవీకరణ పత్రాన్ని జూలై 25న జారీ చేశారు. రాంస్వరూప్ వార్షిక ఆదాయం రూ.30,000గా అందులో పేర్కొన్నారు. అంటే ఆ రైతు నెల సంపాదన రూ.2,500కు పెరిగింది.

# కంబోడియా, థాయ్‌లాండ్ తక్షణం చర్చలు చేపట్టేందుకు రెడీ డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన

**థాయ్‌లాండ్:** కంబోడియా దేశాధినేతలు కాల్పుల విరమణ చర్చలను తక్షణం ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నారని డొనాల్డ్ ట్రంప్ సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు. ప్రస్తుతం స్కాట్‌లాండ్ పర్యటనలో ఉన్న ట్రంప్ ట్రూత్ సోషల్ వేదికగా ఈ పోస్టు పెట్టారు. కంబోడియా ప్రధాని హున్ మానెట్, థాయ్‌లాండ్ ఆపద్ధర్మ ప్రధాని ఫుంథామ్ వెయెయిచాయ్‌తో తాను వేర్వేరుగా సంప్రదింపులు జరిపినట్లు తెలిపారు. ఇరు దేశాల ఘర్షణ ఇలాగే కొనసాగితే అమెరికాతో వాణిజ్యావకాశాలు కోల్పోవాల్సి వస్తుందని హెచ్చరించినట్లు తెలిపారు.'ఇరు దేశాలు తక్షణ కాల్పుల విరమణకు సిద్ధంగా ఉన్నాయి. అమెరికాతో వాణిజ్య పరమైన చర్చలకు కూడా ఉత్సుకతతో ఉన్నాయి. కానీ వాళ్ల ఘర్షణ సద్దుమణిగే వరకూ వాణిజ్య చర్చలు సబబు కాదని మేము భావిస్తున్నాము. కాబట్టి, తక్షణ కాల్పుల విరమణకు ఇద్దరు రెడీ అయ్యారు. ఇరు దేశాలతో కలిసి పనిచేసే అవకాశం రావడం నాకు గర్వకారణం. అవి గొప్ప చరిత్ర, సంస్కృతి ఉన్న దేశాలు. భవిష్యత్తులో ఇరు దేశాల మధ్య శాంతి నెలకొని ఉండాలని కోరుకుంటున్నాను. ఇరు దేశాలతో వాణిజ్య



ఒప్పందాల కోసం ఎంతో ఉత్సుకతతో ఎదురు చూస్తున్నా' అని ట్రంప్ తన పోస్టులో పేర్కొన్నారు.ట్రంప్ ప్రకటనపై థాయ్‌లాండ్ విదేశాంగ శాఖ ఆచితూచి స్పందించింది. ట్రంప్‌కు ధన్యవాదాలు తెలిపింది. కాల్పుల విరమణకు సూత్రప్రాయంగా మాత్రమే అంగీకరించినట్టు ఆపద్ధర్మ ప్రధాని పేర్కొన్నారు. కంబోడియా కూడా నిజాయతీగా వ్యవహరించాలని ఆశిస్తున్నట్టు పేర్కొన్నారు. ఇక ట్రంప్ ప్రతిపాదనను కంబోడియా ప్రధాని కూడా అంగీకరించినట్టు అక్కడి ప్రభుత్వ సన్నిహిత మీడియా రాసుకొచ్చింది.ఇరు దేశాల మధ్య 800 కిలోమీటర్ల సరిహద్దు విషయంలో అస్పష్టత తాజా ఘర్షణలకు దారి తీసింది. కొన్ని దశాబ్దాలుగా ఈ వివాదం కొనసాగుతోంది. ముఖ్యంగా రెండు పురాతన హిందూ దేవాలయాల విషయం వివాదాస్పదంగా మారింది. ఈ దేవాలయాలున్న ప్రాంతాన్ని ఇరు దేశాలు తమదిగా ప్రకటించుకున్నాయి. 2011లో జరిగిన ఘర్షణల్లో 20 మృతి చెందారు. మే నెలలో సరిహద్దు వద్ద జరిగిన కాల్పుల్లో ఓ కంబోడియా సైనికుడి మృతితో ఇరు దేశాల మధ్య వివాదం మళ్లీ మొదలైంది. చివరకు యుద్ధ వాతావరణానికి దారి తీసింది. ఈసారి సరిహద్దు వద్ద చెలరేగిన ఘర్షణల్లో 33 మంది కన్నుమూశారు. ఆయా ప్రాంతాల్లోని 1.68 లక్షల మందిని ఇరు దేశాల ప్రభుత్వాలు సురక్షిత ప్రాంతాలకు తరలించాయి.

## హరీశ్‌రావు వస్తున్నారనే సమాచారం పోలీసుల
### బందోబస్తు మధ్య అస్వస్థతకు గురైన విద్యార్థుల తరలింపు



**నాగర్‌కర్నూలు జిల్లా:** కేంద్రంలోని ఉయ్యాలవాడలో గల మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల పాఠశాలలో ఫుడ్‌పాయిజన్‌కు గురైన విద్యార్థులను బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు పరామర్శించేందుకు వెళ్తున్న విషయం తెలియడంతో కాంగ్రెస్ ప్రభుత్వం భయపడిపోయింది. హరీశ్‌రావు వస్తున్నారన్న సమాచారం తెలియడంతో ఆస్పత్రి నుంచి విద్యార్థులను వెంటనే డిశ్చార్జి చేసి, పోలీసుల బందోబస్తు మధ్య ఇంటికి తరలించారు. కాగా, విద్యార్థులకు పూర్తిగా నయం కాకముందే డిశ్చార్జ్ చేయడం పట్ల తల్లిదండ్రులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఉయ్యాలవాడలో ఉన్న మహాత్మాజ్యోతిబా పూలే బాలికల గురుకుల పాఠశాలలో రాత్రి భోజనం చేసిన తర్వాత విద్యార్థినులు అస్వస్థతకు గురయ్యారు. దీంతో 79 మంది బాలికలను పాఠశాల సిబ్బంది దవాఖానకు తరలించారు. ప్రస్తుతం అందరి పరిస్థితి నిలకడగా ఉన్నదని వైద్యులు వెల్లడించారు. 12 మంది డిశ్చార్జి అవగా, ఇంకా 67 మంది చికిత్స పొందుతున్నారని తెలిపారు. పూర్తిగా తోడుకోని పెరుగు తినడం వల్లే విద్యార్థులు అస్వస్థతకు గురైనట్లు తెలుస్తున్నది.

## మీ ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని చూస్తూ ఊరుకోం మళ్లీ గురుకుల బాట పడతాం

**హైదరాబాద్:** రాష్ట్రంలోని గురుకులాల్లో జరుగుతున్న వరుస ఫుడ్ పాయిజన్ ఘటనలపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు హరీశ్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనలను హ్యూమన్ రైట్స్ కమిషన్ సుమోటోగా తీసుకుని విచారణ జరిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఘటనలపై సుమోటోగా కేసు స్వీకరించాలని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి రెండు చేతులు జోడించి అభ్యర్థించారు. నాగర్ కర్నూలు జిల్లా ఉయ్యాలవాడ మహాత్మ జ్యోతిబాపూలే బాలికల గురుకుల పాఠశాలలో నిన్న రాత్రి కలుషితాహారంతో అస్వస్థతకు గురైన విద్యార్థినిలను హరీశ్‌రావు పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ..గురుకుల విద్యార్థుల గురించి పట్టించుకోవా? బావి భారత పౌరులైన ఈ విద్యార్థుల భవిష్యత్తుపైన మీ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఇదేనా అని సీఎం రేవంత్ రెడ్డిపై ధ్వజమెత్తారు. పిల్లలకు కడుపునిండా అన్నం పెట్టడం కూడా చేతకాదా ఈ ప్రభుత్వానికి అని ప్రశ్నించారు. బాలల దినోత్సవం నాడు రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఎక్కడైనా ఫుడ్ పాయిజన్ అయితే అధికారులను సస్పెండ్ చేస్తా అని ప్రగల్భాలు పలికాడని గుర్తుచేశారు. రేవంత్ రెడ్డి.. నువ్వే విద్యాశాఖ మంత్రివి. నీ సొంత జిల్లా మహబూబ్ నగర్ లో విద్యార్థులు ఆస్పత్రి పాలైతే కూడా స్పందించవా అని నిలదీశారు. అందాల పోటీల్లో లక్ష రూపాయలకు ప్లేట్ భోజనం పెట్టావు%" % అందాల భామలను చూడడానికి అందాల పోటీలకు ఐదుసార్లు పోయావు. మరి అనారోగ్యానికి గురైన ఈ పిల్లలను చూడడానికి ఆసుపత్రికి రావా అని నిలదీశారు. ఎస్సీ ఎస్టీ, బీసీ, మైనార్టీ పిల్లలు ఆసుపత్రి పాలైతుంటే వాళ్ళని పరామర్శించాలని ఎందుకు మీకు



అనిపించదు రేవంత్ రెడ్డి అని హరీశ్‌రావు నిలదీశారు. వారికి మంచి భోజనం పెట్టాలని ఎందుకు నీకు అనిపించదని ప్రశ్నించారు. ఇంటిగ్రేటెడ్ స్కూలు పెడతా అని డబ్బా కొట్టిన రేవంత్ రెడ్డి రెండు సంవత్సరాల్లో ఒక్క ఇటుక పెట్టింది లేదు. ఒక స్కూల్ కట్టింది లేదు అని హరీశ్‌రావు విమర్శించారు. ఉన్న గురుకుల విద్యార్థులకు అన్నం పెట్టకుండా ఏడిపించే పరిస్థితి రాష్ట్రంలో ఉందని మండిపడ్డారు. "ఒక విద్యార్థిని తల్లి రూప అనే మహిళ నన్ను కలిశారు. వారు బండై గుట్ట గ్రామం కొల్లాపూర్ నుంచి వచ్చారు.. నిన్న వారి బిడ్డ కలుషిత ఆహారం తిని ఆసుపత్రిపాలైందని తెలిసి వచ్చింది. ఆదివారం రోజు విద్యార్థులకు పెట్టవలసింది పూరి, చపాతి. కానీ ఉదయం పెట్టింది సాంబారు అన్నం. ఆ సాంబార్లో కూడా పురుగులు వచ్చాయని ఆ తల్లి స్వయంగా చూసి చెప్పింది. " అని తెలిపారు. గురుకులాల్లో మెనూ కూడా ఈ ప్రభుత్వం పాటించడం లేదని తెలిపారు. ప్రతీరోజు ఏదో ఒక జిల్లాలో ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయన్నారు. ఇప్పటివరకు అన్ని జిల్లాలో రోజుకి 100 మంది విద్యార్థులు ఆసుపత్రి పాలవుతున్నారు అని తెలిపారు. ఇది పూర్తిగా ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల జరిగిన సంఘటన అని మండిపడ్డారు. ఆరు లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తును నిర్లక్ష్యం చేసి వారి జీవితాలతో రేవంత్ రెడ్డి చెలగాటమాడు తున్నాడని హరీశ్‌రావు మండిపడ్డారు. పిల్లల భవిష్యత్తుతో చెలగాటమాడకండని సూచించారు. బీఆర్ఎస్ మీ ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని చూస్తూ ఊరుకోదు.. మళ్లీ గురుకుల బాట పట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. హ్యూమన్ రైట్స్ కమిషన్ సుమోటోగా తీసుకొని రాష్ట్రంలో గురుకుల హాస్టల్స్ లో జరుగుతున్న సంఘటనలపై విచారణ చేయాలని డిమాండ్ చేశారు. దీన్ని సుమోటోగా తీసుకోవాలని రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిని రెండు చేతులు జోడించి అభ్యర్థిస్తున్నామని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందేలా చర్యలు తీసుకోండని కోరారు.

## గుండెపోటుతో తండ్రి మృతి అంత్యక్రియలకు
## దాతల కోసం కూతుర్ల ఎదురుచూపులు

- చేతిలో చిల్లి గవ్వలేక దిక్కు తోచని స్థితిలో ఇద్దరు కూతుర్లు
- ఆర్థిక సాయం అందించాలని వేడుకోలు



**రాయికల్, జులై, 27 :** ఓ నిరుపేద తండ్రి గుండెపోటుతో ఆదివారం ఉదయం మృతి చెందాడు. దీంతో అంత్యక్రియలు నిర్వహించాల్సిన కూతుర్లు తమ చేతిలో చిల్లి గవ్వలేక తల్లడిల్లుతున్నారు. దిక్కు తోచని స్థితిలో ఆర్థిక సాయం కోసం దీనంగా వేడుకుంటున్న తీరు అందర్నీ కలిచివేస్తోంది. స్థానికుల కథనం ప్రకారం.. రాయికల్ పట్టణంలోని రోడ్డు పక్కన కొన్ని సంవత్సరాల నుండి ఒక గుడిసెలో నరాల జహంగిర్ (58) కమ్మరి పని నిర్వహిస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. జహంగీర్ కు భార్య, ఇద్దరు కూతుర్లు ఒక కుమారుడు ఉండగా సంవత్సర క్రితం కుమారుడు ప్రమాదవసత్తు మృతి చెందాడు. ప్రస్తుతం భార్య అనారోగ్య బారిన పడింది. కాగా జహంగీర్ అనారోగ్యంతో మృతి చెందడంతో అతడి కుటుంబం దిక్కు తోచని స్థితిలో పడింది. తండ్రి మృతి చెందడం చేతిలో చిల్లి గవ్వ లేకపోవడంతో చనిపోయిన తండ్రి అంతక్రియలు ఎలో నిర్వహించాలో తెలియక తన తండ్రి అంతక్రియలకు తోచిన సహాయం చేయాలంటూ తన కూతుర్లు అక్కడున్న వారిని ప్రాధేయపడడం అందరినీ కలిసి వేసింది. దీనికి తోడు రోజువారి పని చేసుకుంటే తప్ప తమ కుటుంబం నడవని పరిస్థితిల్లో ఉందని వాపోయారు. కుటుంబ పెద్ద మృతి చెందడంతో ఆ కుటుంబం కన్నీరు మున్నీరుగా విలపిస్తోంది. జహంగీర్ కుటుంబానికి మనసున్న వారు ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు.

## జూరాలకు భారీ వరద 12 గేట్లు ఎత్తివేత

**మహబూబ్ నగర్ జిల్లా:** ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా కృష్ణా నది ఉప్పొంగి ప్రవహిస్తోంది. కర్ణాటకలోని ఆల్మట్టి, నారాయణపూర్ జలాశయాల నుంచి పెద్ద ఎత్తున ఇన్‌ఫ్లో రావడంతో జూరాల ప్రాజెక్టుకు వరద ప్రవాహం కొనసాగుతోంది. సాయంత్రం 6 గంటల వరకు ప్రాజెక్టులోకి ప్రవేశించే వరద నీటి ప్రవాహం 75,000 క్యూసెక్కులుగా నమోదైంది. వరద తీవ్రతను దృష్టిలో ఉంచుకుని అధికారులు అప్రమత్తమై 12 గేట్లను ఎత్తి దిగువన శ్రీశైలం వైపు విడుదల చేశారు. ఇదిలా ఉండగా, జూరాల స్పిల్‌వే ద్వారా ప్రస్తుతం 47,000 క్యూసెక్కుల నీరు విడుదల వుతుండగా. పవర్ హౌస్ ద్వారా 34,286 క్యూసెక్కులు నీటిని విడుదల చేస్తున్నారు. కొయిలసాగర్ లిఫ్ట్ ద్వారా 315 క్యూసె క్కులు, నెట్టంపాడు లిఫ్ట్ ద్వారా 750 క్యూసెక్కులు, ఎడమ కాల్వ (%వీజ%) ద్వారా 550 క్యూసెక్కులు, కుడి కాల్వ ద్వారా 480 క్యూసెక్కులు,



ఆర్‌డీఎస్ లింక్ కాల్వ ద్వారా 150 క్యూసెక్కులు, పారలల్ కెనాల్ ద్వారా 200 క్యూసెక్కులు, భీమా లిఫ్ట్-ద్వారా 750 క్యూసెక్కులు నీటిని విడుదల చేస్తున్నారు. మొత్తం డిమాండ్లు కలిపి 72,445 క్యూసెక్కుల వరద నీరు ప్రాజెక్టు నుంచి విడుదల అవుతోంది. జూరాల ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం 318.516 మీటర్లు (9.657 టీఎంసీలు సామర్థ్యం) కాగా, ప్రస్తుతం నీటిమట్టం 317.680 మీటర్ల (1,042.257 అడుగులు) వద్ద ఉంది. ప్రాజెక్టులో మొత్తం నీటి నిల్వ 7.991 టీఎంసీలు ఉండగా, లైవ్ స్టోరేజ్ 4.284 టీఎంసీలుగా ఉంది. వరద ప్రవా హం కొనసాగుతుండటంతో అధికారులు పర్యవేక్షణను మరింత కఠినంగా నిర్వహిస్తున్నారు. ప్రాజెక్టు దిగువ ప్రాంతాల్లో నివ సిస్తున్నప్రజలు అప్రమత్తంగాఉండాలనిఅధికారులుహెచ్చరించారు

## మీది ప్రజా ప్రభుత్వం కాదు ముమ్మాటికీ
### ప్రతీకార ప్రభుత్వం : ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్



**హైదరాబాద్ :** కాంగ్రెస్ సర్కార్‌పై బీఆర్ఎస్ సీనియర్ లీడర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నిప్పులు చెరిగారు. మీది ప్రజా ప్రభుత్వం కాదు.. ముమ్మాటికీ ప్రతీకార ప్రభుత్వం అని మండిపడ్డారు. నాగర్‌కర్నూల్ జిల్లా ఉయ్యాలవాడ గురుకుల పాఠశాలలో చోటు చేసుకున్న ఫుడ్ పాయిజన్ ఘటనపై ఆర్ఎస్పీ తీవ్రంగా స్పందించారు. బీఆర్ఎస్ పార్టీ అంటే ఇంత భయమైనప్పుడు ఒళ్లు దగ్గర పెట్టుకొని పాలన చేయవచ్చు కదా అని రేవంత్ రెడ్డిని నిలదీశారు. మీది ప్రజా ప్రభుత్వం కాదు ముమ్మాటికీ ప్రతీకార ప్రభుత్వం. మీ కాంగ్రెస్ పాలన చూసి తెలంగాణలో పెళ్లయిన జంటలు పిల్లలను కనడానికి కూడా జంకుతున్నరు. ఇప్పటికే కన్న బిడ్డలను మీ బదులకు పంపడానికి భయపడుతున్నరు అని ఆర్ఎస్పీ పేర్కొన్నారు. మీరు మాత్రం ఇవేమీ పట్టనట్టుగా మా భావితరాల భవిష్యత్తును బొంద పెట్టి 'ఆంధ్ర' బీజేపీ కాంట్రాక్టర్ సీయం రమేష్ తో కలసి భవిష్యత్ నగరాన్ని నిర్మిస్తమంటున్నరు! కేవలం మీ అన్నదమ్ముల భవిష్యత్ బాగుంటే చాలా? అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నిలదీశారు.

## రంగనాయక సాగర్‌పై హాఫ్ మారథాన్ భారీగా పాల్గొన్న అథ్లెట్లు

**సిద్దిపేట:** సిద్దిపేటలో ఏటా నిర్వహించే హాఫ్ మారథాన్ ఘనంగా ప్రారంభమైంది. ఆదివారం ఉదయం సిద్దిపేట శివారులోని రంగనాయక సాగర్ రిజర్వాయర్ కట్టపై హాఫ్ మారథాన్‌ను నిర్వహించారు. సిద్దిపేట రన్నర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా పోలీసు శాఖ సహకారంతో హాఫ్ మారథాన్-3కి సిద్దిపేటతోపాటు ఇతర జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో అథ్లెట్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఇన్‌చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి, ఎంపీ రఘునందన్‌రావు, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావుతోపాటు జిల్లాస్థాయి అధికారులు, పలువురు సినీ నటులు పాల్గొన్నారు. 5%ఖ, 10ఖ, 21ఖ% రన్‌లో మొదటి ముగ్గురు విజేతలకు బహుమతులు ప్రదానం చేయనున్నారు. 2023 మార్చి 8న సిద్దిపేట రన్నర్స్ అసోసియేషన్ ఏర్పాటైంది. ప్రస్తుతం 200



మందికి పైగా సభ్యులు ఉన్నారు. పరుగెత్తుతూ.. ఆరోగ్యంగా జీవిద్దాం అనే లక్ష్యంతో ఆవిర్భవించిన ఈ సంఘంలో ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు, వివిధ వృత్తులు, వయసుల వారున్నారు. వివిధ ప్రాంతాల్లో జరిగే పోటీల్లో అసోసియేషన్ సభ్యులు పాల్గొని పతకాలు సాధిస్తున్నారు. 100 మంది మారథాన్ స్థాయికి ఎదిగారు. సిద్దిపేట వేదికగా హాఫ్ మారథాన్ నిర్వహణకు రెండు నెలలుగా కసరత్తు చేశారు. 40 మందితో కార్యనిర్వాహక కమిటీ ఏర్పాటైంది. సామాజిక మాధ్యమాల్లో విస్తృత ప్రచారం చేశారు. రెండు నెలల కిందట ఆన్‌లైన్‌లో నమోదు ప్రారంభించారు. హాఫ్ మారథాన్‌లో 300 మంది, 10 కి.మీ. విభాగంలో 250 మంది, 5 కి.మీ. విభాగంలో 2550 మంది నమోదు చేసుకున్నారు

## సైబరాబాద్ పరిధిలో డ్రంకెన్ డ్రైవ్
## టెస్టులు 1318 మంది అరెస్ట్



**హైదరాబాద్ :** సైబరాబాద్ పరిధిలో డ్రంకెన్ డ్రైవ్ టెస్టుల సందర్భంగా ఒక్క జులై నెలలోనే 1318 మంది పట్టుబడినట్లు సైబరాబాద్ పోలీసులు తెలిపారు. ఇందులో 38 మందికి జైలు శిక్ష విధించినట్లు పేర్కొన్నారు. మరో 31 మందికి జరిమానా విధించారు. ఇక శనివారం రాత్రి నిర్వహించిన డ్రంకెన్ డ్రైవ్ టెస్టుల్లో 120 మంది పట్టుబడినట్లు తెలిపారు. 71 మంది బైకర్లు, నలుగురు ఆటో డ్రైవర్లు, 43 మంది ఫోర్ వీలర్ డ్రైవర్లు, ఇద్దరు హెవీ వెహికల్ డ్రైవర్లు ఉన్నారు. 106 మంది నిందితుల రక్తంలో ఆల్కహాల్ సాంద్రత 35 %ఎస్త్ర/100 ఎశ్రీ% నుండి 200 %ఎస్త్ర/100 ఎశ్రీ% వరకు ఉంది. మరో ఎనిమిది మందికి 201 %ఎస్త్ర/100 ఎశ్రీ% నుండి 300 %ఎస్త్ర/100 ఎశ్రీ% వరకు ఉంది. ఇంకో ఆరుగురిలో 301 %ఎస్త్ర/100 ఎశ్రీ% నుండి 500 %ఎస్త్ర/100 ఎశ్రీ% వరకు ఉన్నాయి. వీరందరిని కోర్టు ముందు హాజరు పరిచి శిక్ష విధిస్తామన్నారు. మద్యం సేవించి వాహనం నడపడం తీవ్రమైన నేరమని సైబరాబాద్ పోలీసులు హెచ్చరించారు. ఎవరైనా మద్యం మత్తులో వాహనం నడుపుతూ ప్రాణాంతక ప్రమాదానికి కారణమైతే, వారిపై బీఎన్ఎస్ సెక్షన్ 105 కింద కేసు నమోదు చేయబడుతుంది. సెక్షన్ కింద గరిష్టంగా 10 ఏండ్ల జైలు శిక్ష, జరిమానా విధించబడును.

## తండ్రిని మార్చిన సృష్టి డాక్టర్ నమ్రత అరెస్టు

**హైదరాబాద్:** తండ్రిని మార్చిన వ్యవహారంలో సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్ నిర్వాహకురాలు డాక్టర్ నమ్రతను గోపాలపురం పోలీసులు అరెస్టు చేశారు. ఆమెతోపాటు ఇద్దరు ల్యాబ్ టెక్నీషియన్లను అదుపులోకి తీసుకున్నారు. వైద్య పరీక్షల నిమిత్తం ముగ్గురినీ గాంధీ దవాఖానకు తరలించారు. రాత్రి 2 గంటల వరకు సిబ్బందిని ప్రశ్నించిన పోలీసులు, పలు కీలక పత్రాలతోపాటు వీర్యకణాల శాంపిల్స్ తీసుకెళ్లారు. సృష్టి టెస్ట్ ట్యూబ్ సెంటర్‌కు ఇండియన్ స్పెర్మ్ టెక్ సంస్థకు సంబంధాలు ఉన్నట్లు గుర్తించారు. ఓ మహిళ భర్త వీర్య కణాలతో సంతానం కలిగించాలని వైద్యురాలు నమ్రతను ఆశ్రయించగా.. వేరే వ్యక్తి స్పెర్మ్ ద్వారా గర్భం దాల్చేలా చేశారు. జన్మించిన మగబిడ్డ ఆరోగ్యం క్షీణించింది. పరీక్షలు నిర్వహించగా క్యాన్సర్ అని తేలింది. దీంతో తల్లిదండ్రులు శిశువుకు డీఎన్ఏ టెస్ట్ చేయించారు. శిశువు డీఎన్ఏ, భర్త డీఎన్ఏతో వేరుగా ఉండటంతో ఆ దంపతులు పోలీసులను ఆశ్రయించారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. తెలంగాణ టాస్క్‌ఫోర్స్ పోలీసులు విజయవాడ వెళ్లి, దవాఖాన నిర్వాహకురాలు నమ్రతతో పాటు సెంటర్‌లో పని చేస్తున్న ఏడుగురిని అరెస్ట్ చేశారు. 2019లో కూడా ఒక కేసుకు సంబంధించి డాక్టర్ నమ్రత అరెస్టయ్యారు. సరోగసి ద్వారా బిడ్డను అందిస్తామంటూ విశాఖకు చెందిన దంపతుల నుంచి



రూ. 12.5 లక్షలు తీసుకుని, ముఖం చాటేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు సికింద్రాబాద్ గోపాలపురం పోలీసులు కేసు నమోదు చేశారు. తెలంగాణ మెడికల్ కౌన్సిల్ దవాఖాన లైసెన్స్‌ను ఐదేండ్లపాటు రద్దు చేసింది. ఆ తర్వాత 2020లో డాక్టర్ కరుణ పేరుతో లైసెన్స్ తీసుకుని దవాఖాన నిర్వహిస్తున్నట్టు పోలీసులు గుర్తించారు. శనివారం రెవెన్యూ, పోలీస్, వైద్యశాఖల అధికారులు సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్‌లో తనిఖీ చేశారు. అక్రమంగా నిల్వ ఉంచిన 50 మంది స్పెర్మ్‌ను గుర్తించారు. కొంతమంది యువకులకు డబ్బు ఆశ చూపి.. వీర్యం సేకరిస్తున్నారని అధికారులు తెలిపారు. సృష్టి సెంటర్ మోసాల చరిత్ర పిల్లలు లేని దంపతులను లక్ష్యంగా చేసుకుని, సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్ వైద్యవ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరించింది. ఏజెంట్లను నియమించుకుని, సరోగసి కోసం పేద మహిళలకు ఎర వేస్తున్నారు. డబ్బు ఆశ చూపి ఐవీఎఫ్ విధానం ద్వారా గర్భధారణ చేయించి, పసికందులను విక్రయించిన చరిత్ర యూనివర్సల్ సృష్టి సెంటర్‌ది అని వైద్యవర్గాలు తెలిపాయి. హైదరాబాద్, విజయవాడ, విశాఖ, బెంగళూరు, భువనేశ్వర్, కోల్‌కతాలోనూ డాక్టర్ నమ్రత సృష్టి పేరుతోనే ఐవీఎఫ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. వైద్య శిబిరాలు నిర్వహించి, నిరుపేద మహిళలను గుర్తించి.. వారికి డబ్బు ఆశ చూపి.. ఈ వ్యవహారం నడుపుతున్నట్టు తెలిసింది. విశాఖలో 2010లో సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్‌ను ఏర్పాటు చేశారు. ఫిర్యాదులు రావడంతో ఆ దవాఖానను యూనివర్సల్ సృష్టి సెంటర్‌గా మార్చారు.

## యువతులతో అర్ధనగ్న డ్యాన్సులు సడెన్ ఎంట్రీ ఇచ్చిన పోలీసులు

**హైదరాబాద్:** కొండాపూర్‌లో భారీ రేవ్ పార్టీని పోలీసులు భగ్నం చేశారు. ఓ సర్వీస్ అపార్ట్మెంట్‌లో రేవ్ పార్టీ చేసుకుంటున్న 9మందిని అరెస్టు చేశారు. నిందితుల నుంచి భారీఎత్తున డ్రగ్స్, మద్యం బాటిళ్లు, ఆరు కార్లు స్వాధీనం చేసుకున్నారు పోలీసులు. కాగా, ఈ వ్యవహారంలో మొత్తం 11మందిపై కేసు నమోదు అయ్యింది. విజయవాడకు చెందిన నాయుడు అలియాస్ వాసు, శివం రాయుడు అనే ఇద్దరు మరికొంతమందితో కలిసి ముఠాగా ఏర్పడ్డారు. వీరంతా వీకెండ్ సమయంలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన జల్సారాయుళ్లను హైదరాబాద్ కొండాపూర్‌కి తీసుకువచ్చి సర్వీస్ అపార్ట్మెంట్లలో రేవ్ పార్టీ నిర్వహిస్తుంటారు. ఈ క్రమంలోనే శనివారం నాడు ఏపీకి చెందిన కొంతమంది వ్యక్తులను అలాగే యువతులను తీసుకువచ్చి రేవ్ పార్టీ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సదరు అమ్మాయిలతో అసభ్యకర నృత్యాలు చేయిస్తూ మందు, చిందు, డ్రగ్స్ లో మునిగిపోయారు. అయితే రేవ్ పార్టీ విషయమై శనివారం రాత్రి పోలీసులకు సమాచారం అందింది. ఈ మేరకు ఎస్సై సంధ్య బాలరాజు, సిబ్బందితో కలిసి



దాడి చేశారు. ఈ దాడిలో మొత్తం 9 మందిని అరెస్టు చేశారు. వారి నుంచి 2.08 కేజీల గంజాయి, 50 గ్రాముల ఓజీ కుష్, 11.57 గ్రాముల మ్యాజిక్ మష్రూమ్, 1.91 గ్రాముల చెరస్ డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు. అలాగే నాలుగు కార్లు, 11 సెల్ ఫోన్లు సీజ్ చేశారు. కాగా, ప్రధాన నిందితులను ఏపీకి చెందిన వాసు, శివం రాయుడుగా పోలీసులు గుర్తించారు. వీరంతా ముఠాగా ఏర్పడి గుట్టుచప్పుడు కాకుండా ఈ వ్యవహారం సాగుస్తున్నారని ఎస్సై సంధ్య బాలరాజు తెలిపారు. డబ్బులుండి సరదాగా గడపాలని అనుకునే వారిని నిందితులు వారానికి రెండ్రోజులపాటు హైదరాబాద్‌కు తీసుకువచ్చి ఎంజాయ్ చేయించి తీసుకెళ్తుంటారని పేర్కొన్నారు. పక్కా సమాచారం మేరకు వారిని అరెస్టు చేసినట్లు చెప్పారు. అరెస్టయిన వారిలో కింగ్ కెన్ షేర్ రాహుల్ అనే వ్యక్తి డ్రగ్స్ తెప్పించే వాడని వెల్లడించారు. పట్టుపడిన వారిలో ప్రవీణ్ కుమార్, అశోక్ కుమార్, సమ్మెల సాయికృష్ణ, జోసఫ్, తోట కుమారస్వామి, అడపా యశ్వంత్ శ్రీ దత్, నంద, సమతా తేజ ఉన్నట్లు తెలిపారు. వీరితోపాటు మరో ముగ్గురిపైనా కేసు నమోదు చేసినట్లు ఎస్సై సంధ్యా బాలరాజు వెల్లడించారు. నిందితులను పట్టుకున్న అనంతరం శేర్లింగంపల్లి ఎక్సైజ్ పోలీసులకు అప్పగించారు. కాగా, ఘటనపై పూర్తి దర్యాప్తు జరుగుతోంది.

## అశోక్ నగర్ లో ప్రమాదకరంగా మారిన చెట్లను తొలగించిన బిజెపి నేత జివి రమణ...




**అశోక్ నగర్ :** భారీ వర్షాల కారణంగా అశోక్ నగర్ డివిజన్లో పలు ప్రాంతాల్లోని చెట్లు ప్రమాదకరంగా మారిన నేపథ్యంలో ఆదివారం రోజున స్థానిక బిజెపి నేత జివి రమణ చెట్లను తొలగించే కార్యక్రమాన్ని చేపట్టారు. ముఖ్యంగా రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెట్లు విద్యుత్ తీగలు కలిసిపోయే విధంగా ఉండి ప్రమాదకరంగా మారడంతో జివి రమణ సంబంధిత ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ ,మున్సిపల్ సిబ్బంది సహకారంతో చెట్లను తొలగించే కార్యక్రమాన్ని చేపట్టారు. వర్షాలకు నేల కూలిన చెట్లను కూడా జివి రమణ ఈ సందర్భంగా తొలగించారు. ప్రమాదకరంగా మారిన చెట్లను తొలగించడం పట్ల డివిజన్ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## కట్టరాంపూర్ గౌతమి నగర్‌లో ఉచిత వైద్య శిబిరం






**కరీంనగర్, జూలై 27:** మాధవ సేవా సమితి, కరీంనగర్ వారి ఆధ్వర్యంలో స్థానిక కట్టరాంపూర్, గౌతమి నగర్‌లోని ఎస్సీ, ఎస్టీ బస్తీలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. బస్తీలోని అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ఉచిత వైద్య సేవలు అందించడంతో పాటు, అవసరమైన మందులు కూడా ఉచితంగా పంపిణీ చేశారు.ప్రస్తుతం వర్షాకాలంలో వచ్చే ఆరోగ్య సమస్యలు, వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆహార నియమాలు, పరిసరాల పరిశుభ్రతపై స్థానిక నివాసితులకు అవగాహన కల్పించారు. ఈ శిబిరంలో మొత్తం 76 మంది తమ ఆరోగ్యాన్ని పరీక్షించుకున్నారు. కార్యక్రమం స్థానిక బస్తీ కమ్యూనిటీ హాల్‌లో జరిగింది.ప్రముఖ వైద్యులు డాక్టర్ చక్రవర్తుల రమణాచార్యులు వైద్య బృందం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ సప్తఋషి, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ సురేష్, ఈఎన్ టి వైద్యులు డాక్టర్ లిఖిత, డాక్టర్ కనకరాజు తదితరులు పాల్గొన్నారు. అలాగే ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో మాధవ సేవా సమితి అధ్యక్షులు సి ఎ నిరంజన్ చారి, కార్యదర్శి కామరపు ప్రసాద్, సంయుక్త కార్యదర్శి చంద్రశేఖర్ గారు, స్వయంసేవక కార్యకర్తలు ముఖ్యపాత్ర వహించారు.

## సి పి డబ్ల్యూ ఎస్ స్కీమ్ ద్వారా, అనంతపురం నగరం నుంచి రాప్తాడు నియోజకవర్గం, త్రాగునీరు సరఫరా




**అనంతపురం :** అనంతపురం రూరల్ మండల పరిధిలోని చియ్యేడు, ఆకుతోటపల్లి, ఎస్ కె యూ ఇటుకలపల్లి, చిన్నకుంట, కృష్ణంరెడ్డి పల్లి గ్రామాలకు త్రాగునీరు సరఫరా అవుతున్న త్రాగునీటి పైప్ లైన్ ఆర్ డి టి క్రికెట్ స్టేడియం సమీపంలో మరమ్మతులకు గురి అయిన కారణంగా ఆయా గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న క్రమంలో, ఎన్ హెచ్ ఆర్ డబ్ల్యూఎస్ పోలీస్ అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలసి వెళ్లి పరిశీలించి ఒక వారం రోజులలోపు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా పైప్ లైన్ మరమ్మతులు పూర్తి చేయించి, ఆయా గ్రామాలకు త్రాగునీరు ఇవ్వాలని అధికారులను ఆదేశించిన రాప్తాడు శాసనసభ్యురాలు శ్రీమతి పరిటాల సునీతమ్మ

## లోకనాయకుడు అట్టడుగు వర్గాలకు బాసటగా అభయహస్తం,దినజన బంధువు రాహుల్ గాంధి సారథ్యంలో కుల గణన చేసి నిరూపించడం భవిష్యత్ తరాలకు ఎంతో స్ఫూర్తి దాయకం



**అనంతపురం :** రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో కులగన చేసి నిరూపించడం భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిదాయకమనిమరియు ఉపయోగ కరంఈ కుల గణన భారతదేశం లో అన్ని కులాల వారికీ సమన్యాయం జరిగి దేశం సుభిక్షంగా ఉంటుంది అని ఉద్దేశం తో ముందుగా కాంగ్రెస్ పాలిత రాష్ట్రలలో మొట్టమొదటగా తెలంగాణ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లో కులగనన చేసి దేశానికే ఆదర్శంగా నిలిచాడు.దేశ ప్రజల సంక్షేమం కోసం భవిష్యత్ కోసం.. రాహుల్ గాంధీ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ చిత్త శుద్ధితో ఉంటుందని.తెలుపుతూ అలాగే ప్రస్తుతం కేంద్రం లో అధికారం లో వున్న బీజేపీ పార్టీ దేశ వ్యాప్తంగా కులగనన చేసి రాజ్యాంగ స్ఫూర్తిని కొనసాగించాలని లేదంటే దేశ వ్యాప్తంగా ప్రజాగ్రహానికి గురి కాక తప్పదని తెలియజేస్తున్నాము

## యాక్సిడెంట్లో గాయపడిన చింతకాయల ఫోన్ చేస్తే ఆర్థిక సహాయం చేసిన చంద్రా చర్ల హరి



**అనంతపురం : 27**రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలతో ఇబ్బంది పడుతూ హాస్పిటల్లో అడ్మిట్ అయిన చింతకాయల చిరంజీవి నినేను సైతం సాటి వాల్మీకి ముద్దు బిడ్డ గా చింతకాయల చిరంజీవి కి యాక్సిడెంట్ జరగడం తో అనంత పురం హాస్పటల్ లో పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు బాసటగా నిలిచి మీకు మేము సైతం మీకు తోడుగా ఉంటామని భరోసాగా నిలబడి వారికీ ఆర్థిక సహాయం ప్రత్యక్షంగా పరోక్షంగా దాదాపు 80,000 వేలు రూపాయలు అందచేసిన ప్రతి ఒక్క వాల్మీకి ముద్దుబిడ్డ కు నాహృదయ పూర్వక ధన్యవాదాలు

# ప్రకృతి పరిరక్షణతోనే జీవ వైవిధ్య సంరక్షణ

**(28 జూలై “ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవం” సందర్భంగా)**

సౌర మండలంలోని నవగ్రహాల్లో ఏకైక భూగ్రహం మాత్రమే జీవుల ఆవాసానికి అనువుగా ఉన్నది. భూమిపై అవసరమైన గాలి, సూర్యరశ్మి, ఖనిజ నిక్షేపాలు, ఇంధన సహజ నిధులు, జల వనరులు లాంటివి సమృద్ధిగా ఉన్నాయి. నేడు ఈ భూగృహంపై 820 కోట్ల మానవాళి నివసిస్తున్నది. 2037 నాటికి ప్రపంచ జనాభా 900 కోట్ల మార్కు తాకనున్నదని అంచనా. నేడు భూమిపై నివసిస్తున్న 820 కోట్ల ప్రజలతో పాటు సకల జీవరాసులు సురక్షితంగా మనుగడ సాధించడానికి తగిన ప్రకృతి వనరులు కావాలి. నిత్యం మనం వినిగించుకుంటున్న ప్రకృతి వనరులు దినదినం తరుగుతున్నాయి లేదా నాణ్యతను కోల్పోతున్నాయి. వాతావరణ మార్పులు, జీవ వైవిధ్య విఘాతాలు, అడవుల నరికివేత, కాలుష్యం పెరగడం, శిలాజ ఇంధనాల వాడకం లాంటివి ప్రకృతి పరిరక్షణకు వ్యతిరేకంగా పని చేస్తున్నాయి. గాలి, నీరు, నేల నివాస యోగ్యతను కొల్పోతున్నదనే నిపుణులు హెచ్చరిక నడుమ డిజిటల్ మానవుడు తనకేమీ పట్టనట్టుగా ప్రకృతి విధ్వంసం కొనసాగిస్తూ, వాతావరణ ప్రతికూల మార్పులకు కారణం అవుతున్నాడు. ప్రకృతి ప్రసాదించిన అమూల్య వనరులను పరిమితుల్లో వాడుకుంటూ, పరిరక్షణ చర్యలను తీసుకుంటూ, రేపటి తరానికి ఆస్తితో పాటు నివాసానికి అనువైన ప్రకృతిని కూడా అందించడానికి పూనుకోవాలి.

**ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవం-2025 ఇతివృత్తం:**

ఆరోగ్యకర జీవకోటి జీవనానికి కావలసిన ప్రకృతి సహజత్వాన్ని కాపాడుకోవాలనే నినాదంతో ప్రజల్లో కనీస అవగాహన కలిపించడానికి ప్రతి ఏట 28 జూలై రోజున “ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవం(వరల్డ్ నేచర్ కన్జర్వేషన్ డే)” పాటించడం ఆనవాయితీగా మారింది. ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినం – 2025 ఇతివృత్తంగా “ప్రజలతో ప్రకృతి అనుసంధానం, వన్యప్రాణుల పరిరక్షణలో డిజిటల్ ఆవిష్కరణల వాడకాన్ని ప్రోత్సహించడం” అనే అంశాన్ని తీసుకొని అలడవగాహన కల్పిస్తున్నారు. ఈ రోజున “పునరుద్ధరణ, నిలకడ, బాధ్యత (రీస్టొరేషన్, రెసిలియెన్స్, రెస్పాన్సిబులిటీ)” అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహించాలి. భూగృహంపై ఉన్న జలం 2050 వరకు మాత్రమే సరిపోతుందని, నేడు తగు జాగ్రత్తలు తీసుకోని యెడల తర్వాత నీటి కొరత కోరల్లో జీవకోటి సతమతం కానున్నదని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

**ప్రకృతి పరిరక్షణ చర్యలు:**

నేడు మనకు అందుబాటులో ఉన్న నీటిని పరిమితంగా వాడుకోవాలని, గాలి కాలుష్యాన్ని తగ్గించుకోవాలని, నేలల్ని ఎడారులుగా మార్చ వద్దనే ఇంగితంతో పర్యావరణ హిత మానవ జీవనశైలిని అవలంబించాలి. మొక్కలు నాటడంతో పాటు వాటి పరిరక్షణకు ప్రతిన బూనడం, అడవుల నరికివేతను కట్టడి చేయడం నిరంతరం కొనసాగాలి. రెడ్యూస్, రీయూజ్, రీసైకిల్ సూత్రాలకు కట్టుబడి ఉండాలి. పవర్ వినియోగంతో పాటు శిలాజ ఇంధన వాడకాలను పరిమితం చేయాలి. పేపర్‌లెస్ వ్యాపారాలను ప్రోత్సహించాలి. పౌర సమాజంలో పర్యావరణ పరిశుభ్రతను కాపాడాలి. మన ఇంటి జీవ విచ్ఛిన్న వ్యర్థాలను ఎరువులుగా మార్చుకోవాలి. గృహ శుభ్రతకు ప్రకృతి విధ్వంసం చేసే విష రసాయనాలను వాడరాదు. తరగని పునరుత్పాదక ఇంధనాలను మాత్రమే విధిగా వాడుకోవాలి.ప్రకృతిని కాపాడడం అందరి బాధ్యత. మనం చేసే చిన్న చిన్న చర్యలు రేపటి ఆరోగ్యకర ప్రకృతికి ప్రాణాధారం అవుతాయని తెలుసుకోవాలి. ప్రజల్లో ప్రకృతి విధ్వంస దుష్ప్రభావాలను,పరిరక్షణ మార్గాలను వివరించాలి. హిత ప్రకృతి మాత్రమే మన ఆరోగ్య సౌభాగ్యమని గమనించాలి. భారత ప్రభుత్వం ప్రకృతి పరిరక్షణ యజ్ఞానికి “నేషనల్ గ్రీన్ ఇండియా మిషన్”, “నమామి గంగే మిషన్”, “పర్యావరణ హిత జీవనశైలి (లైఫ్)” అనబడే పథకాలను తీసుకొని అమలు పరుస్తున్నది. ప్రకృతిని రక్షిద్దాం, రేపటి తరాన్ని కాపాడుదాం. ప్రకృతి పరిరక్షణే జీవకోటి సంరక్షణ అని నినదిద్దాం.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

# వైరల్ హెపటైటిస్ వ్యాధికి చికిత్స కన్న నివారణే మిన్న !

**(28 జూలై “ప్రపంచ హెపటైటిస్ దినం” సందర్భంగా)**

ప్రపంచవ్యాప్తంగా 325 మిలియన్ల ప్రజలకు హెపటైటిస్ సోకిందని కూడా వారికి తెలియదు. ఇలాగే అజాగ్రత్త వహిస్తే 2030 నాటికి మరో 76 మిలియన్ల ప్రజలకు కూడా సంక్రమించా ప్రమాదం లేకపోలేదు. హెపటైటిస్ వైరస్ సోకిందని తెలియని కారణంగా మిలియన్ల అభాగ్యులు అనారోగ్యంతో బాధపడుతూ మరణం అంచున నిస్సహాయంగా కొట్టుమిట్టాడుతున్నారు. విశ్వవ్యాప్తంగా సాలీనా 1.3 మిలియన్ల హెపటైటిస్ కారణ మరణాలు నమోదుతో పాటు ప్రతి రోజు 3,500 మంది హెపటైటిస్ వ్యాధులతో చనిపోవడం జరుగుతున్నది. భారత్‌లో 40 మిలియన్ల ప్రజలకు హెపటైటిస్ ‘బి’ వైరస్ సోకడం, 12 మిలియన్ల ప్రజలకు హెపటైటిస్ ‘సి’ వైరస్ సోకడం జురుగుతున్నది. బీహార్, పంజాబ్, హర్యానా, ఎంపీ, ఒడిసా రాష్ట్రాల్లో హెపటైటిస్ రోగులు అధికంగా ఉన్నట్లు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. ముందు జాగ్రత్తలతో హెపటైటిస్ వైరస్‌ను కట్టడి చేయని యెడల హెచ్ఐవీ, టిబీ, మలేరియా మరణాల కన్న హెపటైటిస్ మరణాలు అధికంగా జరగవచ్చని హెచ్చరిస్తున్నారు.

**ప్రపంచ హెపటైటిస్ దినం-2025 ఇతివృత్తం:**

హెపటైటిస్ వైరస్ సోకడం వల్ల సంక్రమించే కాలేయ సంబంధ వ్యాధి పట్ల ప్రజల్లో సంపూర్ణ అవగాహన కల్పించాలనే సదుద్దేశంతో ప్రతి ఏట 28 జూలై రోజున “ప్రపంచ హెపటైటిస్ దినం” పాటించడం 2010నుంచి ఆనవాయితీగా మారింది.ప్రపంచ హెపటైటిస్ దినం-2025 ఇతివృత్తంగా “హెపటైటిస్ : ఈ వ్యాధిని కట్టడి చేద్దాం” అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. హెపటైటిస్ ‘బి’ వైరస్‌ను కనుగొన్న నోబెల్ బహుమతి గ్రహీత ‘బి. ఎస్. బ్లూంబెర్గ్’ అను శాస్త్రజ్ఞుడి పుట్టిన రోజు 28 జూలై రోజున హైపటైటిస్ దినం పాటించడం పరిపాటి అయ్యింది. టిబీ వ్యాధి తర్వాత అధిక మరణాలను నమోదు చేస్తున్న వ్యాధిగా హెపటైటిస్‌ను గుర్తించారు.

**హెపటైటిస్ వైరస్‌ల్లో రకాలు:**

ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రణాళిక ప్రకారం 2030 నాటికి హెపటైటిస్ రహిత ప్రపంచాన్ని నిర్మించాలనే లక్ష్యాన్ని నిర్ణయించారు. “హెపర్నా వైరిడే” కుటుంబానికి చెందిన హెపటైటిస్ వైరస్‌లు ‘ఏ’, ‘బి’, ‘సి’, ‘డి’, మరియు ‘ఈ’ అనబడే ఐదు రకాలు ఉన్నాయి. వీటిలో ఏ, బి, సి వైరస్‌లు అతి సాధారణమైనవి. హెపటైటిస్‌ఏ, బి వైరస్‌లకు టీకాలు అందుబాటులో ఉన్నప్పటికీ కేవలం 42 శాతం పిల్లలకు మాత్రమే ఈ టీకాలు ఇవ్వబడుతున్నాయి. రోగి మలం, ద్రవాలు, లేదా రక్తం ద్వారా ఈ వ్యాధి ఇతరులకు సోకుతుంది. రోగులతో కలిసి ఒకే ప్లేట్‌లో తినడం, వైరస్ సోకిన వ్యక్తిని స్పర్శించడం లాంటి కారణాలతో కూడా వైరస్ సోకవచ్చు. భారత్‌లో దాదాపు 3 – 5 శాతం ప్రజలకు హెపటైటిస్ ‘బి’ వైరస్ సోకిందని తెలుస్తున్నది. ‘సి’ వైరస్ సోకిన వారికి కాలేయ క్యాన్సర్ కూడా రావచ్చు. ‘సి’ వైరస్ సోకివడన వారిలో 30 శాతం మందికి చికిత్స లేకుండానే వ్యాధి నయం కావచ్చు. ‘బి’ వైరస్ సోకిన వారికి కూడా ‘డి’ వైరస్ సోకే అవకాశం ఉన్నందున ‘డి’ వైరస్‌ను ‘సూపర్ ఇన్‌ఫెక్షన్’ అని కూడా అంటారు. కలుషిత ఆహారంతో సోకే హెపటైటిస్ ‘ఈ’ వైరస్ వ్యాప్తి పేద దేశాల్లో అధికంగా కనిపిస్తున్నది.

**హెపటైటిస్ వ్యాధి లక్షణాలు, నివారణ మార్గాలు:**

హెపటైటిస్ వైరస్ సోకడం వల్ల కాలేయ వాపు, వాంతులు, పచ్చ కామెర్లు, కడుపు నొప్పి, జ్వరం, అలసట, కీళ్ల నొప్పులు, మూత్రం ముదురు పసుపు రంగులో ఉండడం, పసుపు రంగు చర్మం, ఆకలి నశించడం, గర్భిణులకు ఆరోగ్య సమస్యలు రావడం లాంటి వ్యాధి లక్షణాలు కనిపిస్తాయి. హెపటైటిస్ వ్యాధిని పరీక్షలు చేయించుకొని త్వరగా గుర్తించడం, వారస్‌లు సోకకుండా తగు జాగ్రత్తలు తీసుకోవడం, తరుచుగా వ్యాధి నిర్థారణ పరీక్షలు చేయించుకోవడం, తల్లి నుంచి శిశువుకు సోకకుండా జాగ్రత్త పడడం లాంటి జాగ్రత్తలు తీసుకుంటే హెపటైటిస్ వైరస్‌తో పాటు వ్యాధి కూడా దూరం అవుతుంది. హెపటైచిస్ వైరస్ సోకకుండా ఉండడానికి తీసుకోవలసా జాగ్రత్తల్లో పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత శుభ్రత, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండడం, ఆల్కహాల్ సేవనానికి పరిమితులు విధించుకోవడణ,ప్రమాదకర టాక్సిన్స్‌కు దూరంగా ఉండడం, టీకాలను తీసుకోవడం, సురక్షిత లైంగిక సంబంధాలు, డిస్పొజబుల్ సూదులు వాడడం, తగు చికిత్సలు తీసుకోవడం, వైరస్ సోకిన వ్యక్తి రక్తం మన రక్తంతో కలవకుండా చూసుకోవడం, సురక్షిత తాగు నీటిని తీసుకోవడం, మూఢ విశ్వాసాలను బొంద పెట్టడం, వైద్య సిబ్బందికి తగు శిక్షణలు ఇవ్వడం లాంటి జీవనశైలి మార్గాలను పాటించాలి. బ్లూబెర్రీస్, క్రాన్‌బెర్రీస్, ద్రాక్ష పండ్లు, బీట్‌రూట్ రసం, చేపలు లాంటి పోషకాహారాన్ని అధికంగా తీసుకోవాలి.ప్రపంచ హెపటైటిస్ దినం వేదికగా వైరల్ హెపటైటిస్ పట్ల అవగాహన కల్పించడం, ఔషధాలను అందుబాటులో ఉంచడం, తరుచుగా వ్యాధి నిర్థారణ పరీక్షలతో పాటు తగు చికిత్సలు చేయించుకోవడం, శుభ్రతను పాటించడం లాంటి ముందు జాగ్రత్తలు తీసుకోవాలి. లైంగిక సంబంధాల్లో కండోమ్స్ వాడడం, రక్త మార్పిడి సందర్భంగా తగు జాగ్రత్తలు తీసుకోవడం, డిస్పొజబుల్ సూదులు వాడడం లాంటి విషయాలను పాటించాలి. చెవులు కుట్టించుకోవడం, ముక్కు కుట్టించుకోవడం, పచ్చబొట్టు వేయించుకోవడం లాంటి సందర్భాల్లో వాడే పరికరాలను మరొకరికి వాడకుండా లేదా వాటికి తగు రీతిలో శుభ్రం చేసే విధంగా చూసుకోవాలి. ఐరాస ఆశించినట్లు 2030 నాటికి హెపటైటిస్ రహిత ప్రపంచాన్ని నిర్మించుకునే మహా యజ్ఞంలో మన వంతు కర్తవ్యాన్ని నిర్వహిద్దాం.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

# 3 గంటలు రైళ్లు ఆపి.... చెన్నై నుండి స్పెషల్ క్రేన్ తెప్పించి...

**ఉప్పల్ ఆర్వోబీపై గడ్డర్లు బిగించిన రైల్వే అధికారులు**
**పూర్తయిన కీలక ఘట్టం...**
**ఆగస్టులోపు ఉప్పల్ ఆర్వోబీ పనులు పూర్తి చేస్తామని రైల్వే శాఖ**
**కేంద్ర మంత్రి బండి సంజయ్ వార్నింగ్ ఎఫెక్ట్...**



**కరీంనగర్, జూలై 27:**కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ చొరవతో ఏళ్ల తరబడి పెండింగ్ లో ఉన్న జమ్మికుంట ఉప్పల్ ఆర్వోబీ పనులకు మోక్షం కలిగింది. ఆర్వోబీ పనుల్లో కీలక ఘట్టమైన గడ్డర్ల బిగింపు పనులను రైల్వే శాఖ అధికారులు కొద్దిసేపటి క్రితం పూర్తి చేశారు. ఉప్పల్ ఆర్వోబీ పనుల్లో గడ్డర్లు బిగింపు పనులే అత్యంత ముఖ్యమైనవి. ఎందుకంటే ఈ గడ్డర్లు బిగించాలంటే ఆ రైల్వే లేన్ పై వెళ్లే రైళ్ల రాకపోకలను 3 నుండి 6 గంటల పాటు నిలిపివేయాల్సి ఉంది. దీంతోపాటు ఈ గడ్డర్లకు బిగింపుకు అవసరమైన క్రేన్ రాష్ట్రంలో అందుబాటులో లేదు. చెన్నై నుండి తెప్పించాల్సి ఉంది. ఈ నేపథ్యంలో ఉప్పల్ ఆర్వోబీ పనులు గత కొంతకాలంగా వాయిదా పడుతూ వస్తున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఇటీవల రైల్వే శాఖ అధికారులను పిలిపించుకుని ఉప్పల్ ఆర్వోబీ పనుల అంశంపై చర్చించారు. దశాబ్దకాలంగా ఉప్పల్ ఆర్వోబీ పనులు సాగడం లేదు. ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు. కాంట్రాక్టర్లు మారినా, సీబీఐ విచారణ జరిగినా... ఇంతవరకు ఆ పనులు ఎందుకు పూర్తి చేయడం లేదు? అసలు సమస్య ఏమిటి? అసెంబ్లీ ఎన్నికల తరువాత ఉప్పల్ ఆర్వోబీ పనులను పూర్తి చేస్తామని ఒకసారి, పార్లమెంట్ ఎన్నికల తరువాత పూర్తి చేసి ప్రారంభిస్తామని మరొకసారి రైల్వే శాఖ అధికారులు నాతో చెప్పారు. అదే విషయంపై ప్రజలకు హామీ ఇచ్చాను. అయినా ఇంతవరకు ఆ పనులే పూర్తి కాలేదు. అసలు సమస్య ఏమిటి? నెల రోజుల్లో ఉప్పల్ ఆర్వోబీ పనులను పూర్తి చేయకపోతే వచ్చే నెలలతో తానే దగ్గరుండి ఆర్వోబీని కూల్చివేయిస్తా. ఏం తమాషా చేస్తున్నారా? ప్రజలు ఇబ్బంది పడుతుంటే పట్టింపు లేనట్లు వ్యవహరిస్తారా?”అంటూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదే విషయంపై బండి సంజయ్ పలుమార్లు బహిరంగంగానే మాట్లాడారు. ఈ నేపథ్యంలో దిగొచ్చిన రైల్వే శాఖ అధికారులు ఉప్పల్ ఆర్వోబీ పనుల్లో గడ్డర్ల బిగింపు అత్యంత కీలకఘట్టమని చెప్పాను. రైల్వేలను 3 గంటలపాటు నిలిపివేసి ఆ రైల్వే లేన్ పై గడ్డర్లను బిగించాల్సి ఉందన్నారు. అందుకు అవసరమైన క్రేన్ రాష్ట్రంలో అందుబాటులో లేదని చెన్నై నుండి తెప్పించాల్సి ఉందని తెలిపారు. వెంటనే రైల్వే జీఎం, ఏజీఎంతో మాట్లాడిన కేంద్ర మంత్రి తక్షణమే చెన్నైయ్ నుండి క్రేన్ తెప్పించి రైళ్లను ఆపి యుద్ధ ప్రాతిపదికన గడ్డర్లను బిగించాలని ఆదేశించారు. మంత్రి ఆదేశాలతో రైల్వే అధికారులు ఈరోజు ఉదయం చెన్నై నుండి క్రేన్ తెప్పించారు. దాదాపు మూడున్నర గంటలపాటు జమ్మికుంట ఉప్పల్ వైపు రైళ్ల రాకపోకలను నిలిపివేశారు. చెన్నై నుండి తెప్పించిన క్రేన్ తోపాటు అందుబాటులో ఉన్న మరో క్రేన్ సాయంతో గడ్డర్లను బిగింపు పనులు ప్రారంభించారు. మరికొద్ది సేపట్లో ఈ పనులు పూర్తి కానున్నాయి. ఉప్పల్ ఆర్వోబీ నిర్మాణంలో కీలక ఘట్టం ముగిసినందున మిగిలిన పనులను త్వరగా పూర్తి చేసి ఆగస్టు నెలాఖరులోపు ఆర్వోబీని ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని రైల్వే శాఖ అధికారులు తెలిపారు.


## ఏలూరులో ఆఫ్ ఇయర్లీ క్రైమ్ సమావేశంలో చింతలపూడి సిఐకు పోలీస్ సిబ్బందికు ప్రశంసా పత్రాలు అందజేసిన ఎస్పీ ప్రతాప్ శివ కిషో కిషోర్




**ఏలూరు జిల్లా**

:జులై 5. న జరిగిన నేషనల్ లోక్ ఆధాలాత్ నందు జిల్లాలో అత్యుత్తమ ప్రతిభని చూపి ఎక్కువ కేసులను రాజీ చేసినందుకు ఈరోజు ఏలూరు జిల్లా పోలీస్ ఆఫీస్ లో జరిగిన హాఫ్ ఇయర్లీ క్రైమ్ మీటింగ్ నందు ఏలూరు %ూా% ప్రతాప్ శివ కిషోర్ ఐపీఎస్ చింతలపూడి సీఐ క్రాంతికుమార్, చింతలపూడి ఎస్ ఐ సతీష్ కుమార్, సిబ్బంది పిసి భగవాన్, పి సీబాబురావు, హెచ్ జి కొండ, హెచ్ జిరంగారావు లకు ప్రశంసపత్రాలను ఇచ్చి సత్కరించారు

## మాల మల్లేశ్వర స్వామిని దర్శించుకున్న వైకాపా జిల్లా ఉపా అధ్యక్షుడు ఎస్ కే గిరి



**దేవరగట్టు :** శ్రావణ మాసం మొదటి ఆదివారం సందర్భంగా దేవరగట్టు భక్తులతో కిట కిట శ్రీ మళమాల్లేశ్వర స్వామి వారికి వైకాపా జిల్లా ఉపాధ్యక్షుడు యస్ కె గిరి స్వామి వారికి అభిషేకం బిల్వ అర్చన బండారు అర్చన అమ్మా వారికి కుంకుమ అర్చన ఆకు పూజ అర్చకులు పంప స్వామి మహేష్ స్వామి పూజలు చేశారు చిన్నరాలు కుంకుమ బండారు అట్టిస్తూ వచ్చిన భక్తులకు అన్నదాన్నం ఏర్పాటు చేశారు

## పుట్టినరోజు జరుపుకుంటున్న వైసిపి పార్టీ ఇంచార్జ్ కంభం విజయ రాజు కు శుభాకాంక్షలు తెలిపిన అయ్యప్ప రాజు గూడెం వైసీపీ పార్టీ నాయకులు



**ఏలూరు జిల్లా :** ఆదివారం పుట్టినరోజు జరుపుకుంటున్న చింతలపూడి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కంభం విజయరాజు ని ఏలూరులో ఇంటిదగ్గర మర్యాదపూర్వకంగా కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన వైఎస్ఆర్సిపి వైఎస్ఆర్సిపి లింగపాలెం మండల పార్టీ అధ్యక్షులు అన్న పనేని శాంతారావు యువ నాయకులు. చిదరాల.ప్రసాదు.బుర్ర ధర్మేంద్ర. శిలారపు ఆదాము పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

## దుర్గం గ్రామం లో సాకే రామాంజనేయులు ఆధ్వర్యం లో మెడికల్ క్యాంపు తరలి వచ్చిన ప్రజలు








**అనంతపురం :** నార్పల మండల పరిధిలోని దుర్గం గ్రామం నందు సర్పంచ్ సాకే రామాంజనేయులు ఆధ్వర్యంలో ఆదిత్య హాస్పిటల్ అనంతపురం వారి సహకారంతో దుర్గం గ్రామం కమ్యూని టీ హాల్ నందు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయించడం జరిగినది ఈ వైద్య శిబిరమునందు డాక్టర్ రాజశేఖర్ స్వరూప్ ఫిజీషియన్ డాక్టర్ ప్రవీణ్ కుమార్ సర్జన్ డాక్టర్ శ్వేత గైనకాలజిస్ట్ శాంతి స్వరూప్ ఆర్థోపెడిక్. ఈ వైద్య శిబిరంలో పాల్గొని గ్రామంలోని మహిళలకు గ్రామ ప్రజలకువివిధ రకాల జబ్బులతో బాధపడుతున్న వారికి బిపి షుగర్ పరీక్షలు నిర్వహించి ఉచితంగా వైద్యం అందించి మందులు మాత్రలను ఉచితంగా అందజేసి వారికి ఆరోగ్యంగా ఉండే విధంగా సలహాలు సూచనలను ఇవ్వడం జరిగినది ఈ కార్యక్రమంలో ఆదిత్య ఆసుపత్రి యాజమాన్యం మరియుగ్రామస్తులు వడ్డీ నారాయణస్వామి రామాంజనేయులు పవన్ కుమార్ చాకలి నాగేష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## ఆదోని బైపాస్ రోడ్డు నిర్మాణంలో లోపించిన నాణ్యత- సిపిఎం



**ఆదోని :**ఆదోనిలో నెట్టేకల్ క్రాస్ ఆంజనేయస్వామి విగ్రహం దగ్గర నుండి ఆలూరు రోడ్డు వరకు నిర్మిస్తున్న బైపాస్ రోడ్డు పనుల్లో నాణ్యత పూర్తిగా లోపించిందని, నేషనల్ హైవే అధికారులు లేదా ఇతర ఇంజనీరింగ్ అధికారులు ఎవరు లేకుండానే పనులు జరుగుతున్నాయని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి డి గౌస్ దేశాయి, సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే వెంకటేశులు, పి ఎస్ రాధాకృష్ణ విమర్శించారు.!150 కోట్ల నిధులతో జరుగుతున్న పనుల పర్యవేక్షణ చాలా లోపం గా ఉందని వారన్నారు. రోడ్డు నిర్మాణంలో వాడాల్సిన కంకర, మరియు తారు సరైన మోతాదులో వాడడం లేదని, అందువల్ల కారు మొత్తం లేచిపోయి కంకర తేలిన పరిస్థితి ఉందని కావున జిల్లా కలెక్టర్ మరియు ఆదోని సబ్ కలెక్టర్ గారు వెంటనే జోక్యం చేసుకొని ఈ రోడ్డు నిర్మాణంలో నాణ్యత పాటించే పద్ధతిలో తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.!ఈ బృందంలో సిపిఎం పార్టీ జిల్లా సీనియర్ నాయకులు బి రామాంజనేయులు, సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి లక్ష్మణ్ మండల కార్యదర్శి లింగన్న, పట్టణ, మండల కార్యదర్శి వర్గ సభ్యులు తిప్పన్న, వీరారెడ్డి,D రామాంజనేయులు, జే.రామాంజనేయులు పాల్గొన్నారు

## అడ్డతీగల: డెంగ్యూ వ్యాధి పై అవగాహన



**అల్లూరి జిల్లా** అడ్డతీగల మండలం దాకోడులో ఆశా కార్యకర్త అచ్చియ్యమ్మ శనివారం డెంగ్యూ వ్యాధి పై అవగాహన కల్పించారు. కాళీ డబ్బాలో, నీటి కుండీల్లో ఎక్కువ రోజులు నిలువ ఉన్న నీటిని తొలగించారు. డెంగ్యూ వ్యాధి వస్తే జ్వరం,తలనొప్పి, చలి కళ్ళు ఎర్రబడటం,వంటి లక్షణాలతో పాటు రక్త కణాలు తగ్గిపోతాయి అన్నారు. కురుస్తున్న వర్షాలు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇంటి పరిసరాలలో నీటిని నిలువ ఉంచరాదని సూచించారు.

## ఉపాధి హామీలో "ఉప్పెన"ల అవినీతి వాటాల కోసం కొట్టుకున్న ఇద్దరూ ఫీల్డ్ అసిస్టెంట్ లో నోరు మెదపని ఎం పి డి ఓ

**అనంతపురం** అనంతపురం జిల్లా,శింగనమల నియోజకవర్గం తవ్వుకున్నోడికి. తవ్వుకున్నంత ఉందని 'మస్టర్ సొమ్ము సొంతం మంచి ప్రభుత్వ అంటూనే మతి లేని చేష్టలు.పార్టీ పరువును బజారుకీర్చిన ఇద్దరు ఫీల్డ్ అసిస్టెంట్లు.చెక్కు చెదరని టీడీపీ కంచుకోట(బి కే స్) కు బీటలు పారుతున్నాయా .నిత్యం ఏదో ఒక వివాదంతో వార్తల్లోకెక్కు తున్న శింగనమలనియోజకవర్గంవిమర్శలు,ఆరోపణలతో ఎదురీదుతున్న స్థానిక ఎమ్మెల్యే.ఉపాధి హామీ పనుల పేరుతో హెచ్.ఎల్.సి కాలువనుపునరుద్ధరిస్తున్నారా.అధికారులు కళ్ళకు గంతులు కట్టుకున్నారా.ఇంత జరుగుతున్న కూడ నోరు మెదపని ఎంపీడీవో ఎంపీడీవో.

## చెట్టుకు ఉరి వేసుకుని యువకుడు ఆత్మహత్య....



**ఎమ్మిగనూరు టౌన్:**స్థానిక మండల పరిధిలోని గుడికల్ గ్రామానికి చెందిన బోయ ప్రవీణ్ (24) ఆత్మహత్య చేసుకున్న సంఘటన తీవ్ర విషాదాన్ని నింపింది. వివరాల్లోకి వెళితే ఈ ఎమ్మిగనూరు ఆదోని ప్రధాన రహదారిలో బనవాసి సమీపంలో ఆదివారం సాయంకాలం నాలుగు గంటల సమయం లో చెట్టుకు ఉరి వేసుకున్న సంఘటన చోటు చేసుకోవడంతో పోలీసులకు సమాచారం అందించారు. దీంతో రూరల్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పి ఎం కు తరలించారు. ఆత్మహత్యనా..? లేక మరేదైనా సంఘటన చోటు చేసుకుందా అనేది పోలీసుల విచారణలో వెల్లడి కావాల్సి ఉంది. ఈ సంఘటనతో మృతుని కుటుంబం కన్నీరు మున్నీరుగా విలపిస్తుండడం చూపరులను కంటతడి పెట్టిస్తుంది

# కరీంనగర్ కార్పొరేషన్ పై ఎంఐఎం జెండా ఎగురవేస్తాం

**స్థానిక సంస్థల, మున్సిపల్ ఎన్నికలకు ఎంఐఎం సిద్ధం**
**ఎంఐఎం కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఇంచార్జి గులాం అహ్మద్ హుస్సేన్**
**34వ డివిజన్లో అట్టహాసంగా పార్టీ కార్యాలయం ప్రారంభం..150మంది యువకులు..సీనియర్ సిటీజన్స్ ఎంఐఎంలో చేరిక**






**కరీంనగర్, జులై 27:**-రాబోయే స్థానిక సంస్థల, మున్సిపల్ ఎన్నికల్లో ఎంఐఎం పార్టీని కరీంనగర్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా బలోపేతం చేశామని, ముఖ్యంగా కరీంనగర్ నగర పాలక సంస్థపై ఆకుపచ్చ జెండా ఎగురవేస్తామని, ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ అన్నారు. ఆదివారం ఎంఐఎం అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు నగరంలోని బొమ్మకల్, సలఫీ నగర్ ప్రాంతంలో 34వ డివిజన్ పార్టీ కార్యాలయాన్ని గులాం అహ్మద్ ప్రారంభించారు. 34వ డివిజన్ ఇంచార్జి ఖాజా మజహరోద్దీన్ ఆధ్వర్యంలో ఎంఐఎంలో చేరికల కార్యక్రమానికి హాజరై, 150 మంది యువకులు, డివిజన్ పెద్దలు స్వచ్ఛందంగా ఎంఐఎం పార్టీలో చేరారు. చేరిన యువకులకు, పెద్దలకు ఎంఐఎం కండువా వేసి గులాం అహ్మద్ సాధారంగా ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే గ్రామ పంచాయతీ, ఎంపీటీసీ, జెడ్పీటీసీ, మున్సిపల్ ఎన్నికలే లక్ష్యంగా పార్టీని బలోపేతం చేయాలని కోరారు. స్థానిక సంస్థల, మున్సిపల్ ఎన్నికల్లో ఎంఐఎం, ఏరాజకీయ పార్టీతో పొత్తు పెట్టుకోకుండా, ఎక్కువ స్థానాల్లో పోటీ చేయబోతుందని ప్రకటించారు. కరీంనగర్ లో 25డివిజన్లలో గెలిచి తాము సత్తా చాటుతామన్నారు. గడచిన రెండు అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపు, ఓటములను నిర్ణయించే శక్తిగా ఎదిగిన ఎంఐఎం పార్టీ, రాబోయే అసెంబ్లీ ఎన్నికల కోసం పార్టీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా, 15 కార్పొరేటర్లు గెలిపిస్తే, 2028 అసెంబ్లీ ఎన్నికల్లో కరీంనగర్ నుంచి అభ్యర్థిని ఎంఐఎం నుంచి బరిలో ఉంచుతామని తమ అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ చెప్పిన మాటను గుర్తు చేశారు. ఎంఐఎంలో చేరిన వారు టికెట్ ఆశించి రావద్దని పార్టీని బలోపేతం చేయడంతో పాటు, పేద ప్రజల సేవే లక్ష్యంగా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి కృషి చేయాలని, పార్టీలో చేరినటువంటి నాయకులకు హితబోధ చేశారు. రామగుండం, పెద్దపల్లి, గోదావరి ఖని, సిరిసిల్ల, హుజురాబాద్, కరీంనగర్ మున్సిపల్ కౌన్సిల్ల పరిధిలో తమ అధినేత ఆదేశాల మేరకు విస్తృతంగా ఎంఐఎంలో చేరికలు ఉంటాయన్నారు. ఎంఐఎం ముస్లింల పార్టీ కాదని, దళిత, అణగారిన, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడే పార్టీ అన్నారు. అన్ని వర్గాలను కలుపుకొని సామాజిక న్యాయమే లక్ష్యంగా రాబోయే ఎన్నికల్లో ప్రజల్లోకి వెళతామన్నారు. పార్లమెంట్ వేదికగా బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ దళిత, పీడితుల పక్షాన పోరాడే నాయకుడన్నారు. ఈసందర్భంగా గులాం అహ్మద్ హుస్సేన్ కు, తాజా మాజీ కార్పొరేటర్లకు, నగర కమిటీ నాయకులకు 34డివిజన్ ఇంచార్జి మజహరోద్దీన్ ఆత్మీయంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో ఎంఐఎం నాయకులు బర్కత్ అలీ, హాఫీజ్ మొయిజుద్దీన్ ఖాద్రి యూసుఫ్, ఆతిన, ఇబ్రహీం, అఖిల్ ఫిరోజ్, శర్ఫుద్దీన్, అజర్ దబీర్, కాజమ్ ఖాన్, అన్నేమల్ల సురేశ్, శేఖర్, అసదుల్లా బేగ్, అఫ్సర్, ఖాదర్, నవాజ్, ఏజ్జాని, షేరా, వలి, షాకిర్ నష్రి, అమిన్, షాదాబ్, రజాక్, సుల్తాన్ మీర్జా అబ్దుల్లా ఖాన్, అల్మాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ అత్యాచారా నిరోధక చట్టాన్ని పటిష్ట పరచాలి ఈనెల 30వ తేదీన అనంతపురం డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర మహాధర్నాను జయప్రదం చేయండి

**అనంతపురం :** ఉరవకొండ పట్టణం నందు 27.తేది న ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ దగ్గర దళిత గిరిజన ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పాంప్లెట్స్ ను రిలీజ్ చేయడం జరిగింది ఇందులో ముఖ్యంగా నాయకులు దళిత గిరిజనుల హక్కుల సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మీనుగ గోపాల్ ఎస్సీ ఎస్టీ ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి రాకెట్ల అనుమన్న మాట్లాడుతూ దళిత గిరిజనులపై తరచూ దాడులు జరుగుతూనే ఉన్నాయి అయినా ఎన్ని ప్రభుత్వాలు వచ్చినా దాడులు తగ్గడం లేదు, కానీ ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం వచ్చి నా కూడా పాలకులు, పోలీస్ యంత్రాంగము ఆ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ ప్రజలకు అన్యాయం చేస్తున్నారు అని దీనిపై యావత్తు దళిత గిరిజన ప్రజా సంఘాలు కలిసి ఈనెల 30వ తేదీన అనంతపురం నందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఎదుట మహా ధర్నా చేస్తూ నాయకులందరూ ఏకాభిప్రాయానికి వచ్చి ఈ చట్టంపై పటిష్టపరిచేందుకు మన జిల్లా ఎస్పీకి మెమోరాండం ఇవ్వడం జరుగుతుంది కావున ఈ నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున దళితులు గిరిజనులు ప్రజాసంఘాల నాయకులు విద్యార్థి, సంఘాలు ఉద్యోగ సంఘాలు మేధావులు ప్రతి ఒక్కరు వచ్చి కార్యక్రమాన్ని జయప్రదం జయప్రదం చేయవలసిందిగా కోరడమైనది ఈ కార్యక్రమంలో డిజిహెచ్ఎస్ఎస్ నాయకులు లత్తవరం చంద్రశేఖర్, ఎమ్మార్పీఎస్ నాయకులు కోనాపురం ఎర్రిస్వామి, గౌరమ్మ, చిన్న ముస్తూరు రామకృష్ణ, పి. సి.ప్యాపిలి వెంకటేశులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మనకి బాత్ ప్రోగ్రామ్ వీక్షించిన బిజెపి సింగనమల అసెంబ్లీ కో కన్వీర్ శ్రీనివాస్ రెడ్డి





**అనంతపురం :**భారతీయ జనతా పార్టీ సింగనమల నియోజకవర్గం, సింగనమల అసెంబ్లీ కో కన్వీనర్ శ్రీనివాసులరెడ్డి ఆధ్వర్యంలో మనకి బాత్ ప్రోగ్రాం వీక్షించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రసంగిస్తూ ప్రియమైన ప్రజలకు నమస్కారం మన దేశం సాధించిన విజయాల గురించి, దేశ ప్రజల విషయాల గురించి మాట్లాడుకుందాం క్రీడారంగంలో, విజ్ఞాన రంగంలో సాంస్కృతి పరంగా మన దేశ ప్రజలు గర్వపడు విధంగా ఎన్నో విజయాలు జరిగాయి. 2023లో చంద్రయాన్-3 ప్రయోగం ఫలించి, మన భారతదేశం ప్రజల అందరి మనసులు సంతోషంతో ఉండి పోయాయి. అలాగే చిన్న పిల్లలో అంతరిక్ష జిజ్ఞాస పెరిగినది, మేము కూడా చంద్రుని మీదకి వెళ్లగలమని, మేము కూడా అంతరిక్ష శాస్త్రవేత్త అవగలం అని చెప్తున్నారు. ఇన్స్పైర్ మానక్అనే ఉద్యమం పేరు మీరు వినే ఉంటారు. ఇది పిల్లల్లోని సృజనాత్మకతను పెంచే ఉద్యమం. మిత్రులారా రేపు నెల 23వ తేదీ జాతీయ అంతరిక్ష దినోత్సవం, మీరు ఏ విధంగా జరుపు కోవాలని అనుకుంటున్నారు. దీన్ని నాకు నమో యాప్ ద్వారా పంపాలని తెలుపుచున్నాను. 21వ శతాబ్దంలో మన దేశం ముందుకు దూసుకెళ్లిపోతుంది. కొద్దిరోజుల క్రితం మన విద్యార్థులు ఆస్ట్రేలియాలో జరిగిన మ్యాథమెటిక్స్ ఒలంపిక్ యార్డ్ లో మూడు స్వర్ణాలు రెండు రెండు వెండి, ఒక కాంస్య పథకాన్ని మన విద్యార్థులు సాధించడం, మన భారతదేశాన్ని నిలబెట్టడం అయినది. మోడీ చత్రపతి శివాజీ గురించి మాట్లాడుతూ, ఆయన యుద్ధాలలో ఎన్నో విజయాలు సాధించి ఎన్నో పేరు ప్రతిష్టలు సంపాదించాడని తెలియజేశారు. కర్ణాటకలోని గుల్బర్గా కోట చాలా విశాలమైనదని, చిత్రదుర్గ లోని కోటను చూస్తే, ఆ కాలంలో ఇలాంటి కోటలు ఎలా నిర్మించారని ఆశ్చర్యమేస్తుంది. ఈ కోటల వెనక నిర్మాణం, మన సంస్కృతి ఆత్మగౌరవం ని సూచిస్తాయి. మహారాష్ట్రలోని పైతానే గ్రామానికి చెందిన కవితా ధవలి మొదటిలో ఒక చిన్న రూమ్ లో పనిచేసేవారు. ప్రభుత్వ సహాయం అందిన తర్వాత, ఇప్పుడు ఆమె ప్రతిభ నలూ దిక్కుల వ్యాపిస్తున్నది. ఆమె ఇప్పుడు ముందు కంటే మూడు రెట్లు ఎక్కువ సంపాదిస్తూ ఉన్నది. తాను సొంతంగా నేసిన పైథానే చీరలు అమ్ముతున్నది. దారి సరిగా ఉంటే మనసులో ధైర్యం ఉంటే ఎటువంటి పరిస్థితుల్లోనైనా విజయాన్ని సాధించవచ్చు అని ఆయన తెలిపారు. ఇలా ఎన్నో విషయాలు అయినా మనకి బాత్ ప్రోగ్రాం లో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు లోమడ రాము, హరినాథ్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, రమేష్, గౌడ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు

## బి సి లకు చట్టసభ లలో 44% శాతం రిజర్వేషన్ల కోసం కాంగ్రెస్ పార్టీ తీర్మానం చేయాలని సి డబ్ల్యూసి మెంబర్ రఘువీరా రెడ్డికి విజ్ఞప్తి




**అనంతపురం :** ఆగస్టు 3 న జరిగే బహుజనుల ప్రజాప్రతినిధుల ఆత్మీయ సన్మాన కార్యక్రమానికి ఆహ్వానం. రిజర్వేషన్ల పరిరక్షణ సమితి (ఆర్ పి ఎస్) మరియు రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (ఆర్ ఇ ఎఫ్) రిజర్వేషన్ల పరిరక్షణ సమితి (ఆర్ పి ఎస్) మరియు రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్( ఆర్ ఈ ఎఫ్) ఆధ్వర్యంలో ఆగస్టు మూడ(3)వ తేదీన బహుజన ప్రజాప్రతినిధుల ఆత్మీయ సన్మాన కార్యక్రమం జయప్రదం చేసే కార్యక్రమంలో భాగంగా ఆర్ పి ఎస్ మరియు ఆర్ ఇ ఎఫ్ వ్యవస్థాపకులు డాక్టర్ పోతుల నాగరాజు ఆధ్వర్యంలో అనంతపురం పట్టణానికి విచ్చేసిన కాంగ్రెస్ పార్టీ సి డబ్ల్యూ సి మెంబర్ రఘువీరా రెడ్డి ని హిందూపురం మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ ని ఆహ్వాన పత్రాన్ని అందించి కార్యక్రమానికి రావాలని విన్నవించడం జరిగింది.పార్టీ లలో బి సి ల రిజర్వేషన్ల పైన జనాభా దామాషా ప్రకారం అన్ని రంగాలలో వాటా కోసం మీరు కృషి చేయాలని విజ్ఞప్తి చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆర్ ఈ ఎఫ్ జాతీయ కన్వీనర్ జీ నాగభూషణం ఆర్ ఇ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ నారాయణ నాయక్ ఆర్ ఇ ఎఫ్ జిల్లా అధ్యక్షులు టి రాజా రమేష్ ఆర్ ఈ ఎఫ్ రాష్ట్ర కో కన్వీనర్లు ఆర్ మల్లికార్జున యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లంతకుంట మండలం నుంచి భారీగా బీజేపీలోకి చేరికలు....







**ఇల్లంతకుంట** మండలం వంతడుపుల గ్రామం నుంచి వివిధ పార్టీల నుంచి భారీగా భారతీయ జనతా పార్టీలో జాయిన్ అయ్యారు. కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ సమక్షంలో చేరికల ప్రోగ్రాం జరిగింది. పార్టీలో చేరిన వారందరికీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణరెడ్డి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు గోపి, మండల ఇన్చార్జి అడిచెర్ల రాజు , మండలాధ్యక్షుడు భూమల్ల అనిల్ , సీనియర్ నాయకులు బాల్ రెడ్డి , వంతడుపుల సీనియర్ నాయకులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


# అబ్దుల్ కలాంను ఆదర్శంగా తీసుకోవాలి: రాజ్ కుమార్ రెడ్డి

**- మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాంకు ఘన నివాళి**
**- మహనీయుల ఆశయాలకనుగుణంగా ఫౌండేషన్ సేవలు**



**నారాయణపేట జూలై 27** దేశాభివృద్ధికి శాస్త్రవేత్తగా, రాష్ట్రపతిగా ఏపీజే అబ్దుల్ కలాం ఎనలేని కృషి చేశారని, అబ్దుల్ కలాం సేవలను ప్రతిఒక్కరూ ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి కోరారు. భారత మాజీ రాష్ట్రపతి దివంగత డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో ఉన్న అబ్దుల్ కలాం విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశాన్ని ప్రపంచ పటంలో నిలిపేందుకు శాస్త్రవేత్తగా, రాష్ట్రపతిగా అబ్దుల్ కలాం ఎంతో శ్రమించారని కొనియాడారు. అబ్దుల్ కలాం ఆశయ సాధనకు కంకణబద్ధులై పని చేయాలని సూచించారు. మహనీయుల ఆశయాలను అనుసరిస్తూ తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలను చేపడుతున్నామని తెలిపారు. భవిష్యత్తులో కూడా మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మడివల్ అశోక్, రాము, అరుణ్, శివ తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలమ్మకు నివాళులర్పించిన రాజ్ కుమార్ రెడ్డి



**కోయిలకొండ జూలై 27** కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బుజ్జురు హన్మిరెడ్డి మాతృమూర్తి కీ.శే.తిరుమలమ్మ దశదినకర్మ ఆదివారం నారాయణపేట నియోజకవర్గం కోయిలకొండ మండలం ఎల్లారెడ్డిపల్లి గ్రామంలోని వారి స్వగృహం వద్ద జరిగింది. దశదినకర్మ సందర్భంగా వారి కుటుంబ సభ్యులు, ఫౌండేషన్ సభ్యులతో కలిసి భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి కీ.శే.తిరుమలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. నివాళులు అర్పించిన వారిలో హన్మిరెడ్డి, కుటుంబ సభ్యులు రాము, ఫౌండేషన్ సభ్యులు మధుసూదన్ రెడ్డి, రాఘవేందర్ గౌడ్, నర్సింహనాయుడు, మన్నె గోపాల్, ఎం.సంతోష్, నందుకుమార్, అశోక్ తదితరులు ఉన్నారు.

# రాజుపేట కాలనీలో సి సి రోడ్డు లు,సైడ్ డ్రైన్లు నిర్మించాలి



**భద్రాచలం:జులై 27, :** భద్రాచలం పట్టణం 20వ వార్డు రాజుపేట కాలనీలో సీసీ రోడ్డులు సైడ్ డ్రైను లు నిర్మించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ డిమాండ్ చేశారు.. సిపిఎం 20 వార్డు కమిటీ ఆధ్వర్యంలో స్థానిక సమస్యలపై అధ్యయనం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కాలనీలోని పలు ప్రాంతాలు పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఏజే రమేష్ మాట్లాడుతూ రాజుపేట కాలనీలో సిసి రోడ్లు నిర్మించాలని,సైడ్ డ్రైన్లు నిర్మించాలని గ్రామపంచా యతీకి దరఖాస్తు చేసుకున్నప్పటికీ అధికారులు నిధులు కేటాయించకపోవడం సరైనది కాదని అన్నారు. డ్రైన్లు లేకపోవడంతో వర్షపు నీరు మురుగునీరు అంతా రోడ్లపై చేరి దుర్వాసన వస్తుందని అన్నారు.కాలనీలో రోడ్లకు ఇరువైపులా పిచ్చి మొక్కలు,చెట్లు పెరిగిపోయి విష పురుగులు ఇండ్లలోకి చేరుతున్నాయని,వాటర్ ట్యాంకు మీటర్ వద్ద తుప్పలు బాగా పెరిగి మోటర్ ఆన్ చేయలేని పరిస్థితి ఏర్పడిందని,తక్షణమే వాటిని తొలగించేందుకు గ్రామపంచాయతీ అధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు.. వెంటనే గ్రామపంచాయతీ నిధుల నుండి రాజపేట కాలనీలో సైడ్ డ్రైన్లు సిసి రోడ్లు నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, కార్యదర్శి వర్గ సభ్యులు పి సంతోష్ కుమార్, సీనియర్ నాయకులు పట్టణ కమిటీ సభ్యులు నాదెళ్ల లీలావతి, కుల గాని రమేష్, ఎం వి ఎస్ నారాయణ కనక శ్రీ శాఖ కార్యదర్శి గడ్డం నాగలక్ష్మి సభ్యులు హైమావతి, చుక్కమ్మ, రమణయ్య, చోటిమా తదితరులు పాల్గొన్నారు.

# మంచిర్యాల: కుమార్తె చనిపోయింది వరకట్నం వెనక్కివ్వాలని నిరసన





**మంచిర్యాల : జూలై 27,** కుమార్తె చనిపోయింది. వరకట్నం డబ్బులు రూ.50 లక్షలు, బంగారం వెనక్కి ఇవ్వాలని కుటుంబసభ్యులు ఆందోళనకు దిగారు. మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్‌కు చెందిన ఎం.సురేష్‌తో లావణ్య(29)కు 2021లో వివాహమైంది. వారి మధ్య గొడవలు జరగడంతో పుట్టింటిలో ఉంటోంది. ఈ నెల 16న జరిగిన రోడ్డు ప్రమాదంలో తండ్రి సత్యం, లావణ్య మరణించారు. శుక్రవారం ఆమె మృతదేహాన్ని అంబులెన్స్‌లో తెచ్చి నిరసన తెలిపారు. పోలీసులు నచ్చజెప్పడంతో అంత్యక్రియలు చేశారు.

# ఎం సిపిఐ(యు) వరంగల్ నగర కార్యదర్శిగా మాలోతు సాగర్, సహాయ కార్యదర్శిగా సుంచు జగదీశ్వర్

**- నగర సమగ్ర అభివృద్ధిని గాలికి వదిలేసిన ప్రభుత్వాలు**



**వరంగల్ జిల్లా: జులై. 27.** ఎం సిపిఐ(యు) వరంగల్ నగర ప్లీనం కరిమాబాద్ లో రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి, జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ..పార్టీ వరంగల్ నగర నూతన కమిటీ 25మందితో ఏర్పడినట్లు నూతన కార్యదర్శిగా మాలోతు సాగర్, సహాయ కార్యదర్శిగా సుంచు జగదీశ్వర్, నగర కార్యదర్శి వర్గ సభ్యులుగా నల్ర ప్రతాప్,ముక్కెర రామస్వామి, ఎగ్గేని మల్లికార్జున్, ఐతం నగేష్, మాలోతు ప్రత్యూష,నగర కమిటి సభ్యులుగా మాలి ప్రభాకర్, అప్పనపురి నర్సయ్య,నలివెల రవి,పరిమళ, గోవర్ధన్, రాజు ,తాటికాయల రత్నం, గణేపాక ఓదెలు, సింగారపు దాసు, ఎండీ అక్బరుద్దీన్.నల్లెల రాజేందర్, రాయినేని ఐలయ్య, బాపు, రామస్వామి, కందగట్ల రఘుపతి, కె స్వప్న, పోలేపాక రవీందర్ ,దాశారపు అనిల్,వెలుగు మాధవి, లను ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ తెలిపారు.అనంతరం నూతనంగా ఎన్నికైన నగర కార్యదర్శి మాలోతు సాగర్ మాట్లాడుతూ.. వరంగల్ నగర సమగ్ర అభివృద్ధి కై పోరాటం చేస్తామని, చారిత్రక నగరమైన ఓరుగల్లు పాలకుల నిర్లక్ష్యానికి గురై అభివృద్ధి నోచుకోలేదని అయన అన్నారు. వరంగల్ నగర ంలో నోటిఫైడ్ మురికివాడలు, నాన్ నోటిఫైడ్ మురికివాడల సంఖ్య నగరంలో పెరుగుతుంది. దళిత ,మైనార్టీ కాలనీలు సామాజిక వివక్షత కు లోనవ్వుతూ అభివృద్ధి కి నోచుకోవడం లేదు. నగరంలో గుడిసెవాసుల పరిస్థితి చాలా దయనీయంగా మారిందని కరెంట్, మంచినీరు, అంతర్గత రోడ్స్, డ్రైన్స్ లేక గుడిసెవాసులు అవస్థలు పడుతున్నారని, పట్టాలు రాక ప్రభుత్వం ప్రకటించిన ఇందిరమ్మ పథకానికి అనర్హులుగా మారారని, నగరంలో సరైన డ్రైనేజ్ వ్యవస్థ లేకపోవడం మూలంగా అనేక కాలనీలు ముంపుకు గురవుతున్నాయని, పెరుగుతున్న జనాభాను దృష్టిలో పెట్టుకొని అండర్ డ్రైనేజి ఏర్పాటు చేయాలన్న ఆలోచన కూడా ప్రభుత్వాలకు లేదని, నగరంలో నిరుద్యోగుల సంఖ్య పెరుగుతున్న యువతకు ఉపాధి లేక పెడమార్గం పడుతు న్నారని, మత్తుకు బానిసవుతున్నా రని, ఉపాధి పెంచే మార్గాన్ని ప్రభుత్వం వదిలేసిందన్నారు. కార్మికవర్గం నిజావేతనాలు రోజు రోజుకు పడిపోతున్నాయని, కేంద్ర ప్రభుత్వం తీస్తుకొస్తున్న 4 లేబర్ కొడ్స్ మూలంగా ఆధునిక బానిసలుగా కార్మిక వర్గం మారాబోతుందని, ఇప్పటికే 8గంటలు పనిని తొలగిస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జీలో 282 జారిచేసింది. దీనితో కార్మిక వర్గం తమ హక్కులను కోల్పోబోతున్నారని నగర టూరిజం ,కాకతీయుల కాలం నాటి కట్టడాలు శిధిలావస్థలో ఉన్నాయని, నగరంలో అగర్తల్ చెరువు అన్యాక్రాంతం అవుతుందన్నారు. స్మాట్ సిటీ పేరుకే తప్ప ఎక్కడ వేసిన గొంగళి అక్కడ అన్నా సందంగా ఉందని, వరంగల్ నగరంలో ప్రభుత్వం భూములు ప్రవేటు వ్యక్తుల చేతుల్లోకి చేరుతున్నా.. పేదలకు ఇంటి జాగా దక్కడం లేదన్నారు.ప్రభుత్వం పథకాలు ప్రచారానికే ఉపయోగ పడుతున్నాయి తప్ప పేదలకు కాదనీ, మహిళలు సామాజికంగా, ఆర్థికంగా మానసిక ఒత్తిడికి లోనవుతున్నారని, మైక్రో ఫైనాన్స్ బారినపడుతున్నారని, నగరంలో వడ్డీ వ్యాపారుల ఆగడాలు పెరిగిపోతున్నాయని, దీనితో ప్రజలు ఆదాయలు తగ్గి అప్పుల బారినపడుతున్నారని అయన ఆవేదన వ్యక్తం చేశారు.రాబోవు రోజులో ఎంసిపిఐ(యు) ఆధ్వర్యంలో ప్రజాసమస్యల పరిష్కరానికి జరిగే పోరాటాలకు ప్రజలు సహకరించాలని సాగర్ పిలుపు నిచ్చారు. తనపై నమ్మకంతో నగర కార్యదర్శి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర ,జిల్లా నాయకత్వానికి ధన్యవాదములు తెలిపారు.


# స్పెర్మ్ దందా డోనర్లకు రూ.4వేలు




**తెలంగాణ : జూలై 27, :** హైదరాబాద్ లోని ఇండియన్ స్పెర్మ్ టెక్ క్లినిక్లో టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడి చేశారు. ఈ సందర్భంగా ఏడుగురిని అదుపులోకి తీసుకున్నారు. అహ్మదాబాద్లోని ఫెర్టిలిటీ సెంటర్ కోసం హైదరాబాద్ లో స్పెర్మ్ సేకరిస్తున్నట్లు గుర్తించారు. స్పెర్మ్ డోనర్లకు రూ.వెయ్యి నుంచి రూ.4 వేల వరకు చెల్లిస్తున్నట్లు ప్రాథమికంగా నిర్ధారించారు. ఈ క్లినిక్కు అనుమతులు లేవని పోలీసుల విచారణలో తేలింది.

# అనుమతులు లేకుండా జలపాతాల సందర్శనకు రావద్దు

**- వెంకటాపురం సిఐ**



**ములుగు జిల్లా : జూలై 27,**
అధికారుల హెచ్చరికలు ఖాతారు చేయకుండా ఎవరైనా పర్యాటక ప్రాంతాలకు వచ్చి ఇబ్బందులు పడద్దని ములుగు జిల్లా వెంకటాపురం సిఐ బండారి కుమార్ తెలిపారు.శనివారం నాడు.ములుగు జిల్లా వెంకటాపురం మండలం మహితపురం గ్రామ సమీపంలోని జలపాతాన్ని చూడటానికి వరంగల్ ఎన్ ఐ టి కి చెందిన ఏడుగురు విద్యార్థులు రాత్రి గూగుల్ మ్యాప్ ను అనుసరించి అడివిలో దారి తెలియక తప్పిపోయారు. శత విధాల ప్రయత్నించిన విద్యార్థులకు రాత్రిపూట అటవీదారులు కనిపించకపోవడంతో పాటు దాహం ఆకలితో అలమటించిన విద్యార్థులు డయల్ 100కు కాల్ చేయగా స్పందించిన వెంకటాపురం పోలీసులు, అటవీ శాఖ అధికారుల సాయంతో రెస్క్యూ చేసి అర్ధరాత్రి బయటకు తీసుకువచ్చారు. భారీ వర్షాల నేపథ్యంలో అందున నక్సల్ సంచరించే అడవి ప్రాంతం కావడంతో ఏ క్షణంలో ఏం జరిగేది తెలిసే పరిస్థితి లేదు. ఈ క్రమంలో జలపాదల సందర్శనకు అనుమతులు లేవంటూ ఇదివరకే పోలీసులు హెచ్చరించారు అయినప్పటికీ కు చెందిన కొంతమంది విద్యార్థులు అటవీ మార్గాల ద్వారా మహితాపురం జలపాతానికి చేరుకొని తిరుగు ప్రయాణంలో ఇబ్బందులు పడ్డారు. అసలే మావోయిస్టులు సంచరించే కర్రే గుట్టలు ఉన్న ఈ ప్రాంతానికి ఎవరూ రా వద్దంటూ గతంలోనే నక్సల్స్ పలువురునీ హెచ్చరించారు.అయితే ఈ మధ్యకాలంలో కొంతమంది స్థానిక గ్రామ ప్రజలు వంట చెరుకు నిమిత్తం ఈ ప్రాంతానికి వెళ్లడంతో నక్సల్స్ అమర్చిన ప్రెషర్ బాంబులు పేలి పలువురు గాయపడటం మరికొందరు మరణించడం తెలిసిన అయితే వర్షాలు భారీగా పడటంతో జలపాతాలకు జలకళ సంతరించుకుంది అనే విషయాలను గమనించిన కొంతమంది విద్యార్థులు ఎవరి సాయం లేకుండానే గూగుల్ మ్యాప్ సాయంతో జలపాతాలు సందర్శించారు అనంతరం తిరుగు ప్రయాణంలో దారి తప్పి పోయారు అనుమతులు లేకుండా ఎవరు ఈ ప్రాంతానికి రావద్దని హెచ్చరించినప్పటికీ ఇలా చేయడం సరికాదని వెంకటాపురం పోలీసులు అన్నారు ఇంకా ఎవరైనా ఇలా వస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వెంకటాపురం సిఐ బండారి కుమార్ హెచ్చరించి తప్పిపోయిన విద్యార్థులను వారి వారి గమ్యస్థానాలకు చేర్చారు.

# స్థానిక ఎన్నికల్లో రాష్ట్రమంతటా బీసీలకు టికెట్‌లు



**హైదరాబాద్:** స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా దామాషా ప్రకారం రాష్ట్రమంతటా బీసీలకు టికెట్లు ఇస్తామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు చెప్పారు. గతంలో బీసీలకు న్యాయం చేసింది, రేపు కూడా బహుజనులకు వారి న్యాయమైన వాటాను ఇచ్చేది బీఆర్ఎస్ మాత్రమే అన్నారు. గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా పరకాలలో మహిళలకు కుట్టు మిషన్లు, కేసీఆర్ కిట్లు పంపిణీ చేసిన కేటీఆర్, స్థానిక సంస్థల ఎన్నికల్లో అద్భుతమైన మెజారిటీలతో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపిస్తేనే కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మంత్రులు సెట్ అవుతారని అన్నారు.పరకాల నియోజకవర్గంలో ఉన్న 55 మంది ఎంపీటీసీల్లో 58 శాతం టికెట్లను అంటే 32 ఎంపీటీసీ స్థానాలను రేవంత్ రెడ్డి గాఢనిద్రలో ఉన్నప్పుడే బీసీ సోదరులకు ఇచ్చామన్నారు. ఇంతేకాదు 109 సర్పంచులలో 49 శాతం అంటే సుమారు 49 స్థానాలను బీసీలకు ఇవ్వడంతోపాటు ఆరు జడ్పీటీసీల్లో 3 స్థానాలు, ఆరు ఎంపీపీలలో 3 స్థానాలను బహుజనులకే ఇచ్చామని చెప్పారు. దేశంలోనే అతిపెద్ద కాకతీయ టెక్స్ టైల్ పార్కులో 25 వేల మందికి ఉద్యోగాలు ఇస్తామని ప్రకటించిన కీటెక్స్ సంస్థను కాంగ్రెస్ నేతలు బెదిరిస్తున్నారని ఆరోపించారు.తాము చెప్పిన వారికే ఉద్యోగాలు ఇవ్వాలన్న కాంగ్రెస్ గుండాయిజంతో పరిశ్రమలు పారిపోయే పరిస్థితి దాపురించిందని కేటీఆర్ అన్నారు. కాకతీయ టెక్స్ టైల్ పార్కులో కాలువ నిర్మాణానికి జనవరిలో రూపొందించిన 137 కోట్ల రూపాయల అంచనాలు కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేల ధనదాహంతో 297 కోట్ల రూపాయలకు పెరిగాయని చెప్పారు. కాలువ నిర్మాణం పేరుతో వరంగల్ జిల్లా కాంగ్రెస్ నేతలు 167 కోట్ల రూపాయలు దోచుకోవాలనుకున్నారని చెప్పారు. కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్కుకు పరిశ్రమలను తెప్పించి తెలంగాణ యువతకు ఉద్యోగాలు ఇవ్వాలని బీఆర్ఎస్ అనుకుంటే, కాంగ్రెస్ నేతలు మాత్రం దాన్ని నిలువు దోపిడి చేసే కుట్రలు చేస్తున్నారని విమర్శించారు.ప్రశ్నించకపోతే కాంగ్రెస్ నేతలు చేస్తున్న దోపిడీ ఆగదన్న కేటీఆర్, రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో ఈ అక్రమాలపై నిలదీస్తామన్నారు. తెలంగాణలోని ప్రతి ఆడబిడ్డకు రాష్ట్ర ప్రభుత్వం రూ.50 వేల బాకీ ఉన్నదని అన్నారు. స్వయం సహాయక బృందాలకు రూ.3000 కోట్లు ఇవ్వాల్సిన రేవంత్ ప్రభుత్వం కేవలం రూ.300 పరిశ్రమలను తెప్పించి తెలంగాణకోట్లు ఇచ్చి సంబరాలు చేసుకోమంటున్నదని విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారానికి వచ్చే కాంగ్రెస్ నాయకులకు సమ్మక్క-సారక్క, రాణి రుద్రమ వారసురాళ్లయిన వరంగల్ ఆడబిడ్డలు కర్రుకాల్చి వాత పెట్టాలన్నారు. మొన్న పార్లమెంట్ ఎన్నికలప్పుడు రైతుబంధు వేసి ఇప్పుడు పంచాయతీ ఎన్నికల కోసం మళ్లీ రైతుబంధు వేశారని కేటీఆర్ విమర్శించారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ కండువా కప్పుకుని మీ ఇంటికి వచ్చే బీఆర్ఎస్ క్యాడర్‌ను కేసీఆరే వచ్చిండని భావించి కడుపులో పెట్టుకొని ఆశీర్వదించాలని కోరారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు జనవరిలోనే ఎరువులుకొని బఫర్ స్టాక్ చేసుకునేదని, అందుకే ఆయన సీఎంగా ఉన్నన్ని రోజులు యూరియా దుకాణాల ముందు లైన్లో చెప్పులు, ఆధార్ కార్డులు కనిపించలేదని అన్నారు. టైమ్‌కి యూరియా, ఎరువులు, విత్తనాలు ఇవ్వలేని ముఖ్యమంత్రికి పదవిలో ఉండే అర్హత లేదని వ్యాఖ్యానించారు.కేటీఆర్ ఇంకా మాట్లాడుతూ..

# బ్యూటీ పార్లర్‌లో ఉద్యోగం కోసం దుబాయ్ వెళ్లిన హైదరాబాద్ మహిళ డ్రగ్స్ కేసులో జైలు పాలు





**దుబాయ్ :జూలై 27, :** ఇటీవల దుబాయ్‌కు వెళ్లిన ఓ భారతీయ మహిళ డ్రగ్స్ కేసులో చిక్కుకుంది. బ్యూటీ పార్లర్‌లో ఉద్యోగం కోసం దుబాయ్ వెళ్లిన 24 ఏళ్ల మహిళ వద్ద అక్రమ మాదకద్రవ్యాలు ఉన్న బ్యాగ్‌ను అధికారులు కనుగొన్నా రు.ఈ క్రమంలోనే ఆమెను అరెస్టు చేసి జైల్లో పెట్టారు. అయితే, హైదరాబాద్‌లోని కిషన్ బాగ్‌కు చెందిన అమీనా బేగం , ఉద్యోగం కోసం స్థానిక ట్రావెల్ ఏజెంట్ ఆధ్వర్యంలో మే 18 వ తేదీన దుబాయ్ వెళ్లినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే అమీనా తల్లి సుల్తానా బేగం విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ కు తాజాగా లేఖ రాసింది. తన కూతురు అమీనా దుబాయ్ ఎయిర్‌పోర్టుకు చేరుకున్నప్పుడు ఆమె తీసుకెళ్లిన బ్యాగులో మాదకద్రవ్యాలను అధికారులు గుర్తించి ఆమెను అరెస్టు చేశారని తెలిపారు. అమీనాకు ఆ బ్యాగ్‌లోని విషయాల గురించి తెలియదని, దుబాయ్‌లో ఆ బ్యాగును ఎవరికో ఇవ్వాలని అడిగారని తల్లి లేఖ పేర్కొన్నారు. అమీనా జైలు నుంచి కుటుంబ సభ్యులకు ఫోన్ చేసిందన్నారు.తన కూతురిని సురక్షితంగా తిరిగి స్వదేశానికి తీసుకురావాని విదేశాంగ శాఖను విజ్ఞప్తి చేశారు. అబుదాబిలోని భారత కార్యాలయం, దుబాయ్‌లోని కాన్సులేట్ సహాయం చేయాలని, తన కూతురికి చట్ట పరమైన సహాయం, ఆమె విడుదలకు చర్యలు తీసుకోవాలని కోరింది. అమీనా ఐదేళ్ల కుమారుడు సైతం ఉన్నాడని, తల్లి వెళ్లిన తర్వాత పిల్లవాడు అనారోగ్యానికి గురయ్యాడని పేర్కొంది. అమీనా తనకు తెలియకుండానే డ్రగ్స్ అక్రమ రవాణా చేసి ఉండొచ్చని కుటుంబం భావిస్తోంది. ఉద్యోగ ఆఫర్ ఏర్పాటు చేసిన స్థానిక ఏజెంట్‌పై దర్యాప్తు చేపట్టాలని అమీనా కుటుంబ సభ్యులు డిమాండ్ చేశారు

# జనసేన నాయకురాలు రతి మృతదేహానికి నివాళులర్పించిన జనసేన నాయకులు:

**కార్వేటినగరం :** కార్వేటినగరం మండలంఅన్నూరు పంచాయతీ, కృష్ణ సముద్రం గ్రామం.జనసేన పార్టీ గంగాధర నెల్లూరు నియోజకవర్గ యువజన కార్యదర్శి అన్నామలై అక్క రతి భౌతిక కాయానికి నివాళులు అర్పించి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపిన.ఏపీ మాల వెల్ఫేర్ కోపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ మరియు జనసేన పార్టీ గంగాధర నెల్లూరు నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ యుగంధర్ అనంతరం ఆయన మాట్లాడుతూ వారి కుటుంబానికి ఆదుకుంటామన్నారు. ఈ కార్యక్రమ జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# అక్రమ మద్యం తరలిస్తుండగా పట్టుకున్న ఎస్ఐ



**బాలాయాపల్లి :** తిరుపతి జిల్లా బాలాయాపల్లి మండలం రామాపురం క్రాస్ రోడ్డు వద్ద ఒక వ్యక్తి పది మద్యం బాటిళ్లను అక్రమంగా తరలిస్తుండగా బాలాయాపల్లి ఎస్ ఐ కె. గోపి పట్టుకున్నారు. రామాపురం గ్రామ సమీపంలో అనుమానస్పదంగా తిరుగుతున్న వ్యక్తిని పరిశీలించగా అతని వద్ద మద్యం బాటిళ్లను గుర్తించారు. రామాపురం గ్రామానికి చెందిన బండి నారయ్య తండ్రి పాపయ్య అనే వ్యక్తి అక్రమంగా మద్యం అమ్ముటకు తీసుకొని వెళుతుండగా అతనిని అదుపులోకి తీసుకొని మద్యంను స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా బాలాయాపల్లి ఎస్ ఐ కె. గోపి మాట్లాడుతూ గ్రామాలలో అక్రమంగా మద్యం అమ్మడం చట్టరీత్యా నేరమని అలా అమ్మిన వారిపై కేసులు నమోదు చేసి అరెస్ట్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు.

# శివయ్య సేవలో మద్రాస్ హైకోర్టు జడ్జి,



**శ్రీకాళహస్తి జులై 27 :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానానికి మద్రాస్ హైకోర్టు జడ్జి మణింద్ర మోహన్ శ్రీవస్తావ కుటుంబ సభ్యులతో శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానానికి విచ్చేశారు, వారిని దేవస్థానం ఏఈఓ విద్యాసాగర్ రెడ్డి స్వాగతం పలికి శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి ప్రత్యేక దర్శనం, ఆశీర్వచనం చేయించి,వారికి స్వామి అమ్మవారి ప్రసాదాలు అందజేశారు, ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు, ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బడుగుల సంక్షేమమే టిడిపి తొలి ప్రాధాన్యత

**- డా.యం.ఉమేష్ రావు,**



**శ్రీకాళహస్తి జులై 27 :** తెలుగుదేశం పార్టీని స్థాపించిన నాటి నుండి నేటి వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న బడుగు బలహీన వర్గాల సంక్షేమమే టిడిపి తొలి ప్రాధాన్యత అని తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు పేర్కొన్నారు.సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఆదివారం శ్రీకాళహస్తి పట్టణం, నాలుగవ వార్డు పరిధిలో గల ప్రజలను కలిసి, ఎన్డీయే కూటమి ప్రభుత్వం గడచిన ఏడాది కాలంలో ప్రజలకు అందుబాటులోకి తెచ్చిన వివిధ సంక్షేమ పథకాల వివరాలను ప్రజలకు తెలియజేసి, ఏడాది పాలనపై స్థానిక ప్రజల అభిప్రాయాలను తెలుసుకోవడం జరిగింది,శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా గడచిన ఏడాది కాలంలో అనేక సంస్కరణలు చేపట్టి, ప్రజా సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పనిచేస్తూ, శాంతిభద్రతల పరిరక్షణకు గట్టి చర్యలు తీసుకుంటున్న బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఎమ్మెల్యేగా ఎన్నికైన నాటి నుండి తాము ప్రశాంత వాతావరణంలో తమ తమ పనులు ఇబ్బందులు లేకుండా చేసుకుంటూ సంతోషంగా జీవిస్తున్నామని తెలిపారు, శ్రీకాళహస్తి నియోజకవర్గంలో పరిశ్రమల స్థాపనకు కృషి చేస్తూ, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేలా దీర్ఘకాలిక ప్రణాళికలు రూపొందించుకొని ముందుకు వెళుతున్న సుధీర్ రెడ్డి పరిపాలన పట్ల ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డా.జి.దశరధాచారి, వన్నియకుల క్షత్రియ సంక్షేమం, అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, క్లస్టర్ ఇన్‌ఛార్జి పేట బాలాజీ రెడ్డి, శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మునిరాజా యాదవ్, తిరుపతి పార్లమెంటు కార్యదర్శి యం.యస్. రెడ్డి, రామ్మూర్తి, బుజుల, శీను, యస్దాని, సుబ్రహ్మణ్యం, గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

# టీటీడీ ఛైర్మన్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన గౌహతి కామాఖ్య దేవస్థానం పండితులు



**తిరుమల, 2025 జూలై 27**అస్సాం రాష్ట్రం గౌహతిలోని ప్రసిద్ధ కామాఖ్య ఆలయ పండితులు శ్రీ దీక్షిత్ ప్రసాద్ శర్మ, శ్రీ రోహిత్ భాయ్ రబాడియా టీటీడీ చైర్మన్ శ్రీ బీఆర్ నాయుడును ఆయన క్యాంపు కార్యాలయంలో ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా కామాఖ్య అమ్మవారి ఆలయ విశేషాలు చైర్మన్‌కి వివరించిన పండితులు, గౌహతిలోని ఆలయాన్ని సందర్శించేందుకు విచ్చేయాలని చైర్మన్ ను ఆహ్వానించారు.

# 23 లక్షల రూపాయల తో గ్రీన్ ఫీల్డ్ హోమ్ వద్ద సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన.

**మనుబోలు. 37.7.2025**
నెల్లూరు రూరల్ పరిధిలోని 20వ డివిజన్ కొండాయపాలెం గ్రీన్ ఫీల్డ్ హెూమ్ కు 23 లక్షల రూపాయల తో సీసీ రోడ్డు నిర్మాణ పనులుకు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సోదరుడు టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి ఆదివారం శంకుస్థాపన చేశారు. నెల్లూరు రూరల్ నియోజక వర్గం పరిధిలోని 20 వ డివిజన్ లోని గ్రీన్ ఫీల్డ్ హెూమ్ ఏరియాలో ఎన్నో సంవత్సరాలుగా రోడ్డు వసతి సరిగా లేక వర్షా కాలం లో తీవ్ర ఇబ్బందులు పడుతున్న ఆ ప్రాంత ప్రజల కష్టాలు తీరే విధంగా కొండాయపాలెం ప్రధాన రోడ్డు 23 లక్షల రూపాయల తో గ్రీన్ ఫీల్డ్ హోమ్ వద్ద సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన .ఈ ప్రాంత ప్రజల రూరల్ ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి నీ కలిసి తమ ప్రాంతం లో ప్రజలు రోడ్డు సరిగా లేక వర్షాకాలం లో తీవ్ర ఇబ్బందుకు పడుతున్నామని తెలియచేయాగా వెంటనే



స్పందించిన ఎమ్మెల్యే అధికారులను పిలిచి రోడ్డు నిర్మాణానికి ఎస్టిమేషన్ వేసి పనులు ప్రారంభించాలని ఆదేశాలు ఇచ్చారని అడిగిన వెంటనే తమ ప్రాంతానికి రోడ్డు వేయిస్తున్న ఎమ్మెల్యేకు ఆ ప్రాంత ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.ఈ ప్రాంతంలో నివసిస్తున్న కుమార స్వామి రెడ్డి ఇంటికి వచ్చి పలకరించిన



కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి,ఇటీవలే తమ ప్రాంతంలో రోడ్డు కావాలని ఆ ప్రాంత ప్రజల తరపున కుమారస్వామి రెడ్డి రూరల్ ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డిని కోరగా వెంటనే రోడ్డు మంజూరు చేయించారని ఎమ్మెల్యేకు కుమార స్వామి ధన్యవాదాలు తెలిపారు.

# పోలీస్ గెస్ట్ హౌస్ కాన్ఫరెన్స్ హాల్ నందు ప్రొబేషనరీ సబ్ ఇన్స్పెక్టర్ కు సమావేశం ఏర్పాటు.

**తిరుపతి/జూలై 27**పోలీస్ ఉద్యోగం అనేది విలువలతో కూడిన క్రమశిక్షణ చాలా ముఖ్యమని అలా చేసినప్పుడే విధి నిర్వహణలో ఎక్కడ ఉన్న రాణించగలమని తిరుపతి జిల్లా ఎస్పీ శ్రీ వి హర్షవర్ధన్ రాజు ఐపీఎస్ అన్నారుపోలీస్ గెస్ట్ హౌస్ కాన్ఫరెన్స్ హాల్ నందు ప్రొబేషనరీ సబ్ ఇన్స్పెక్టర్ కు సమావే శం ఏర్పాటు చేశారు.తిరుపతి జిల్లాకు 36 మందిని ప్రొబేషనరీ సబ్ ఇన్స్పెక్టర్ లను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. వారిలో కర్నూలు రేంజ్ కు చెందిన 32 మంది కాగా, గుంటూరు రేంజ్ కు చెందిన నలుగురు ఉన్నారు.వీరితో 21 మందిలు కాగా, 15 మంది %ఔా×% లు ఉన్నారు.36 మందిలకు జిల్లా లోని వివిధ పోలీసు స్టేషన్స్ కేటాయించటం జరిగినది.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ వి . హర్షవర్ధన్ రాజు ఐపిఎస్., మాట్లాడుతూ .నూతన ంగా బాధ్యతలు చేపడుతున్న ఎస్సైలు పోలీస్ శాఖ పై గౌరవాన్ని పెంచే విధంగా విధులు నిర్వహించా లని ఎస్పీ అన్నారుమనం ట్రైనింగ్ లో పొందినశిక్షణ, విధినిర్వహణలో వచ్చే సవాళ్లు వేరుగా ఉంటాయని ఆ సవాళ్లను అధిగమించి ముందుకు వెళ్ళి ప్రజలకు సరైన న్యాయం చేసినప్పుడే మంచి గుర్తింపు వస్తుందన్నారు.మనకు తెలిసినవన్నీ నిజాలు కాదని, మనకు తెలియనివన్నీ అబద్ధాలు కాదన్న విషయం మొదట గ్రహించి నిజ, నిజాలు వెలుగు తీసే విధంగా ఇన్వెస్టిగేషన్ చేసి కంప్లైంట్ కి న్యాయం చేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.ఎస్ ఐ లుగా బాధ్యతలు చేపట్టిన వారందరూ ఉన్నతమైన చదువులు చదువుకున్న వచ్చిన వారే.. కాబట్టి మీరు వెళ్లిన పోలీస్ స్టేషన్లో మీ ప్రతిభ కనబరచాలన్నారు. మీరు ఏ ర్యాంకులో ఉన్న మీయొక్క నడవడికనిబట్టే మీకు మన పోలీసు సిబ్బందిలో ప్రజల్లో మర్యాద పెరుగుతుందన్నారు. పోలీస్ శాఖలో హెూంగార్డు నుండి ఉన్నత స్థాయి అధికారి వరకు అందరూ ఒకటేనని ప్రతి ఒక్కరిని మీరు గౌరవించాలన్నారు. సమయపాలన పాటించడం చాలా అవసరమని... అలా పాటించినప్పుడే మీపై గౌరవం పెరుగుతుందన్నారు.మీరు క్రమశిక్షణ తప్పితే... మీ క్రింద స్థాయి సిబ్బంది కూడా క్రమశిక్షణ తప్పుతారు అన్నారు.ప్రతి పోలీస్ స్టేషన్లో మంచి, చెడులు ఉంటాయని మనం మంచిని గ్రహించి ప్రతి ఒక్కరిని మంచి మార్గంలో నడిపించే విధంగా ప్రణాళిక



రూపొందించుకోవాలన్నారు. ఏదైనా ఘటన జరిగినప్పుడు మీ ఉన్నతాధికారులకు మొదట సమాచారం ఇచ్చి ఎట్టి పరిస్థితులలో ఘటనా స్థలానికి వెళ్లి పూర్తి స్థాయిలో పరిశీలించాలని అలా పరిశీలించాలన్నారు.అలా పరిశీలించినప్పుడే అక్కడ ఏం జరిగిందో అనేది మీకు తెలుస్తుందన్నారు. అలా కాకుండా ఎవరో చెప్పిన మాటలు విని... మీరు నిర్ణయం తీసుకుంటే దానివల్ల చాలా పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని... మీ నిర్ణయం మీరే తీసుకోవాలన్నారు.పోలీస్ స్టేషన్లలో రికార్డులను పూర్తిస్థాయిలో పరిశీలించాలన్నారు. అంతే కాకుండా ఏదైనా ఘటన జరిగినప్పుడు ఆ రికార్డును మీరే వ్రాసుకునే అలవాటు చేసుకుంటే మంచిదన్నారు.ప్రతి ఒక్కరికి కమ్యూనికేషన్ చాలా ముఖ్యమన్నారుప్రజలతో సంబంధాలు కలిగి ఉంటే ఎంతటి కేసునైనా ఇట్టే ఛేదించవచ్చన్నారు.ప్రజలతో సంబంధాలు కలిగిఉంటే ఒక్కొక్క సారి ఎంత పెద్ద వివాదం జరిగిన... చిన్న మాటతో పరిష్కరించవచ్చున్నారు.ఏదైనా ఘటన జరిగినప్పుడు అక్కడ జరిగింది... జరిగినట్టుగా చెప్పాలే కానీ.. కల్పితాలు చెప్పవద్దన్నారు. ఇలా చేయడం ద్వారా విధి నిర్వహణలో మీకు తెలియకుండానే చిక్కులలో చిక్కుకుంటారన్నారు.ప్రస్తుత పరిస్థితులలో టెక్నాలజీని అందుపుచ్చుకోవటం చాలా ముఖ్యమన్నారు. టెక్నాలజీని ఉపయోగించటం వలన అనేక కేసులను ఇట్టే చేదించవచ్చు అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఉన్న టెక్నాలజీని కూడా అందిపుచ్చుకొని ముందుకెళ్లాలని సూచించారు.తిరుపతికి తిరుమలకు దేశంలో ఓ ప్రత్యేకత ఉందని... అలాంటి తిరుమల, తిరుపతికి మీరు వచ్చి విధులు నిర్వహించడం చాలా సంతోషంగా ఉంది అన్నారు.తిరుపతి జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి ఎస్పీ గారు చేస్తున్న



కార్యక్రమాల గురించి ప్రొబేషనరీ సబ్ ఇన్స్పెక్టర్ లకు వివరించారుజిల్లా వ్యాప్తంగా ముఖ్యంగా విజిబుల్ పోలీస్ సింగ్, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వల్లన నేర నియంత్రణ, పార్కుల్లో వృద్ధులతో ఇంట్రాక్ట్, పల్లెల్లో పల్లెనిద్ర కార్యక్రమం లో విద్యార్థులకు నీతి కథలు పుస్తకాలు పంపిణీ, గ్రామాలలో బహిరంగ ప్రదేశాలు శుభ్రం చేయడం, బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తే అలాంటి వారిపై తీసుకుంటున్న చర్యలు గురించి వివరించారు.అంటేకాకుండా మహిళల కోసం రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న మహిళా యాప్, మహిళా రక్షణ తీసుకుంటున్న భద్రత పై వివరించారు.రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్మాత్మకంగా సాంకేతిక పరిజ్ఞానం వినియోగంతో పాటు డ్రోన్ కెమెరాల నిర్వహణ పై వివరించారుడ్రోన్ కెమెరా వినియోగించడం ద్వారా పదిమంది చేయాల్సిన పనిని ఒక్క డ్రోన్ కెమెరాతోనే జరుతుందన్నారు... దిని వల్లన మ్యాన్ పవర్ సేవ్ అవుతుందన్నారు.తిరుపతినగరాన్ని మూడు జోన్లుగా విభజించి ఆకాశమార్గంలో పగలు, రాత్రి సమయాలలో డ్రోన్ కెమెరాలు నిఘా ఏర్పాటు చేశామన్నారుడ్రోన్ కెమెరా వినియోగించడం ద్వారా అనేక అసాంఘిక కార్యక్రమాలకు చెక్ పెట్టామన్నారు.36 మంది ఎస్ఐలకు జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లో కేటాయించమన్నారు.జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్లో మంచి ఆఫీసర్లు ఉన్నారని మీరంతా క్రమశిక్షణగా విధులు నిర్వహించాలన్నారు. విధి నిర్వహణలో అలసత్వం వహించిన పొరపాటు పనులు చేసిన సహించే ప్రసక్తే లేదన్నారు

# కుప్పం స్మశాన వాటిక అభివృద్ధికి మాస్టర్ ప్లాన్

- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్ణయం.
- సింగపూర్ ఇంజనీర్ల బృందం మాస్టర్ ప్లాన్ రూపకల్పన.
- కుప్పం ఏరియా డెవలప్మెంట్ అథారిటీ ప్రాజెక్ట్ పిడి పర్యవేక్షణ.
- 28వ తేదీ పనుల ప్రారంభ పూజా కార్యక్రమం.
- కుప్పం ప్రజల ఎన్నో ఏళ్ల నిరీక్షణ తీరనుంది.


**కుప్పం,జూలై 27 :** నియోజకవర్గ కేంద్రమైన కుప్పంలో స్మశాన వాటిక అభివృద్ధికి నోచుకునే మార్గం సుగమనమైంది. కుప్పం ప్రజల ఎన్నో ఏళ్ల నిరీక్షణ ఫలించనుంది. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుప్పం మున్సిపాలిటీ అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. అంతేకాకుండా కుప్పం మున్సిపాలిటీని మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నారు. ప్రత్యేకించి కుప్పం మున్సిపల్ కమిషనర్ గా శ్రీనివాసరావు ను నియమించారు. ఈయన రాకతో మున్సిపల్ ప్రగతి పనులు వేగం పుంజుకుంది.




పచ్చదనం, పరిశుభ్రత పై మరియు పట్టణ సుందరీ కరణ పై మున్సిపాలిటీ ప్రత్యేక శ్రద్ధ వహించింది. ఈ క్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు హామీ మేరకు మున్సిపాలిటీ అభివృద్ధికి నిధులు మంజూరయ్యాయి. ఇటీవల 20 కోట్ల రూపాయలతో ఎన్టీఆర్ స్టేడియం అభివృద్ధి పనులను ప్రారంభించారు. ప్రస్తుతం 28వ తేదీ సోమవారం కుప్పం స్మశాన వాటిక అభివృద్ధి పనులకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఉదయం10 గంటలకు పూజా కార్యక్రమం ప్రారంభం కానున్నాయి. ఈ స్మశాన వాటికి అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ ను రూపొందించారు ఆ ప్లాన్ మేరకు మున్సిపల్ పరిధిలోని ఈ స్మశాన వాటిక అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నారు. కుప్పం ఏరియా డెవలప్మెంట్ అథారిటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ పనులను పర్యవేక్షిస్తారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, కుప్పం ఏరి యా డెవలప్మెంట్ అథారిటీ ప్రాజెక్ట్ సలహా మండలి పొలిట ికల్ చైర్మన్‌డాక్టర్‌కంచర్లశ్రీకాంత్‌సహాయసహకారాలు అందిస్తున్నారు.

# ఆ తప్పులను సరిదిద్దాలనే సింగపూర్‌కు వచ్చా

**అమరావతి** ఏపీ రాజధాని అమరావతిని సింగపూర్‌లా తయారుచేస్తానని అప్పట్లో హామీ ఇచ్చానని ఏపీ సీఎం చంద్రబాబు గుర్తుచేశారు. కానీ 2019లో ఏపీలో ప్రభుత్వం మారడంతో అమరావతి నిర్మాణం ఆగిపోయిందని.. అందుకే ఇప్పుడు రాష్ట్ర పున: నిర్మాణం చేపట్టానని తెలిపారు. సింగపూర్ పర్యటనలో ఉన్న చంద్రబాబు నాయుడు తెలుగు డయాస్పోరా ఫ్రమ్ సౌత్ ఈస్ట్ ఏసియా కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. సింగపూర్ ప్రజల ఉత్సాహం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి దోహదం కావాలన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 1995లో తొలిసారి ముఖ్యమంత్రి అయినప్పుడు సింగపూర్ రాలేదని.. అమెరికా వెళ్లానని చంద్రబాబు తెలిపారు. అప్పుడు 15 రోజులు తిరిగి అన్ని ఐటీ కంపెనీలను కలిశానని పేర్కొన్నారు. మైక్రోసాఫ్ట్ అధినేత బిల్ గేట్స్‌ను కూడా కలిశానని చెప్పారు. అమెరికా



మొత్తం తిరిగి ఐటీ కంపెనీలను ఏపీకి తీసుకొచ్చేందుకు కృషి చేశానని అన్నారు. ఆంధ్రప్రదేశ్ విభజన తర్వాత 2014లో ముఖ్యమంత్రి అయినప్పుడు నేరుగా సింగపూర్ వచ్చానని తెలిపారు. మాకు రాజధాని లేదని.. రాజధాని నిర్మాణం కోసం మాస్టర్ ప్లాన్ డిజైన్ చేసి ఇవ్వమని అడిగానని తెలిపారు. తన మాట మేరకు అప్పటి సింగపూర్ ప్రధాని తమ సెంట్రల్ కేబినెట్‌తో చర్చించి.. ఉచితంగా మాస్టర్ ప్లాన్ తయారు చేసి ఇచ్చారని పేర్కొన్నారు.సింగపూర్ ప్రభుత్వం అప్పటికే చాలా దేశాల్లో టౌన్‌షిప్‌లు, ఇండస్ట్రీయల్ టౌన్‌షిప్‌లు కట్టారని.. అందుకే తమ రాష్ట్రానికి క్యాపిటల్ చేయమని అడిగానని తెలిపారు. సింగపూర్ ప్రభుత్వం భాగస్వామ్యం అయితే ప్రపంచాన్ని మొత్తం అమరావతికి తీసుకొస్తారని అనుకున్నామని వివరించారు.

## బోయకొండ గంగమ్మ ఆలయంలో హుండీ లెక్కింపు



**చౌడేపల్లి** శక్తి క్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయంలో ఈనెల 28న హుండీ లెక్కింపును నిర్వహిస్తున్నట్లు ఈవో ఉప కమిషనర్ ఏకాంబరం తెలిపారు ఆలయ అర్చక అధికార సిబ్బంది పోలీసు బ్యాంకు అధికారులు తప్పక హాజరు కావాలని ఆయన కోరారు

# టౌనఅధ్యక్షులుగా జలీల్ అహ్మద్ , కార్యదర్శిగా శ్రీ సుబ్రహ్మణ్యంప్రమాణస్వీకారం

**కోట జూలై 27** మండల కేంద్రమైన కోటలోనిరవి నగర్ నందలి పెన్సర్స్ కార్యాలయము నందు కోట రోటరీ క్లబ్ అధ్యక్షులుగా జలీల్ అహ్మద్, కార్యదర్శిగా %శాం% సుబ్రహ్మణ్యం గారు ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో పి డి జిమున్ గిరీష్ గారు పాల్గొని ప్రపంచంలోనే పెద్ద సేవా సంస్థ రోటరీ క్లబ్ అని తెలియజేశారు. ప్రపంచంలోనే సేవా సంస్థ రోటరీ క్లబ్ 35,400 ఉన్నాయని తెలియజేశారు.. పల్స్పోలియోకార్యక్రమమునకు కావలసిన మొత్తము పోలియో వ్యాక్సిన్ ను రోటరీ క్లబ్ అందజేస్తుంది, అనేక రంగాలలో ప్రజలకు








అవసరమగు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందని తెలియజేసారు. ఎన్నికైన సభ్యులను తెలుగుదేశం పార్టీ నాయకులు, అభిమానులు, శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రోటరీ జోనల్ ట్రైనర్ శ్రీ వాసుదేవ్ గౌడ్, వి వెంకటేశ్వర్లు , గూడూరు రోటరీ అధ్యక్షులు శ్రీ విజయ భాస్కర్ రెడ్డి, రోటరీ గూడూరు రెస్ట్ అధ్యక్షులు %శా%. నాగూరయ్య, నాయుడుపేట అధ్యక్షులు, కోట రోటరీ క్లబ్ సభ్యులు తెలుగుదేశం పార్టీ నాయకులు నెల్లూరు మోహన్ రెడ్డి ,మధు యాదవ్ అభిమానులు ఈ సభలో పాల్గొని సభను జయప్రదం చేశారు.

# పట్టపగలే కామినేపల్లి గ్రామంలో ట్రాక్టర్ చోరీ

**- పోలీసులకు ఫిర్యాదు చేసిన యజమాని ముని రత్నం.**

**బైరెడ్డిపల్లి జులై27** బైరెడ్డిపల్లి మండలంలోని కామినేపల్లి కి చెందిన ముని రత్నం,గణేశమ్మ కు చెందిన సూపర్ వన్ ట్రాక్టర్ ను తన వ్యవసాయ పొలాల వద్ద ఆదివారం ఉదయం 7.00 గంటల ప్రాంతంలో ఉంచి. ఇంటికి వచ్చి వెళ్లి చూసే సరికి ట్రాక్టర్ లేదు. వెంటనే కుటుంబీకులు అన్ని చోట్ల వెతకడం ముమ్మరం చేశారు. ఎక్కడ ఆచూకీ లభ్యం కాకపోవడంతో బైరెడ్డిపల్లి పోలీసులకు పిర్యాదు చేసారు. స్థానిక ఎస్ ఐ పరుశురాముడు,సిబ్బంది సంబంధిత లింక్ రహ దారుల్లో ఉన్న సీసీ కెమెరాలను పరిశీలించడం జరిగింది. మరి కొన్న చోట్ల పరిశీలిస్తున్నారు. త్వరల్ లో పట్టుకొంటామనిరైతన్నకుభరోసాఇచ్చారు. కేసు నమోదు చేసి ఎస్.ఐ దర్యాప్తు చేస్తున్నారు.

# ఐరాల యువనాయకుడు ఘనంగా సోమశేఖర్ నాయుడు జన్మదిన వేడుకలు



**ఐరాల జులై 27** ఘనంగా మోతుకూరి సోమశేఖర్ నాయుడు జన్మదిన వేడుకలు. ఐరాల ఆదివారం మండలంలో అభిమానుల అభినందన ల వెలువ, కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారిని దర్శించుకుని అనంతరం అభిమానులు ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ కార్యక్రమం, అగరంపల్లి, ఐరాల, ఐరాల కాలేజీ వద్ద, పేరయ్య గారి పల్లి, పుల్లయ్య గారి పల్లి, పొలకల, పోలకల సంత గేటు, అభిమానులు భారీగా కేక్ కటింగ్ కార్యక్రమం ఏర్పాటు చేశారు, ఈ కార్యక్రమంలో మండలంలోని మోతుకూరి సోమశేఖర్ నాయుడు, అభిమానులు కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు భారీగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# అంకాలమ్మ అమ్మవారికి జాతర సందర్భంగాఅమ్మవారికి సారె

**- దేవస్థానం మాజీ చైర్మన్,**



**శ్రీకాళహస్తి జులై 27** : పట్టణం లో పీవీ రోడ్డు మరాఠీ పాలెం లో శ్రీ అంకాలమ్మ అమ్మవారికి జాతర సందర్భంగా శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారకశ్రీనివాసులు అమ్మవారికి సారె సమర్పించినారు. ముందుగా కమిటీ సభ్యులు మేడ తాళాలతో స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారికి సారె సమర్పించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కమిటీ సభ్యులు శేష వస్త్రంతో సత్కరించి తీర్థ ప్రసాదాలను అందజేశారు, అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ పీవీ రోడ్డు నందు మరాఠీ పాలెం లో ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న అంకాలమ్మ అమ్మవారి జాతర సందర్భంగా గత 20 సంవత్సరాలుగా నన్ను ఆహ్వానించడం అదేవిధంగా అమ్మవారికి సారె సమర్పించడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు. అదేవిధంగా ఈ ప్రాంతం ప్రజలందరికీ కూడా జాతర సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గైక్వాడ్ కార్తీక్ రావు, నల్వాడే ప్రసన్న రావు, జొన్నలగడ్డ మురళి, మొహితే పరమేశ్వర రావు, పవార్ శ్రావణ్ రావు, నల్వాడే రాజేశ్వర్ రావు, బాలాజీ రావు, శ్రీకాళహస్తి నియోజకవర్గ వైయస్సార్సీపి యువజన సంఘం అధ్యక్షుడు శ్రీవారి సురేష్, నియోజవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు పఠాన్ ఫరీద్, దేవస్థానం మాజీ ధర్మకర్తల సభ్యుడు ఆవుల పార్టీ శ్రీనివాసులు, హరి, జీవికే రెడ్డి, భక్తులు పాల్గొన్నారు

# అన్నప్రసాద కేంద్రంలో భక్తులతో కలిసి అన్న ప్రసాదం స్వీకరించిన భారత మాజీ ఉప రాష్ట్రపతి

**తిరుమల, 2025 జూలై 27**భారత మాజీ ఉపరాష్ట్రపతి గౌ॥ శ్రీ ముప్పవరపు వెంకయ్య నాయుడు, టీటీడీ ఛైర్మన్ శ్రీ బీ.ఆర్ నాయుడు తో కలిసి ఆదివారం తిరుమలలోని మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద కేంద్రంలో భక్తులతో కలిసి అన్నప్రసాదం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన భక్తులతో ముచ్చటించారు. అన్నప్రసాదాలు రుచికరంగా, శుభ్రంగా ఉన్నాయని భక్తులు ఆయన వద్ద ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన భక్తులకు శ్రీవారి సేవకులు అందిస్తున్న సేవలను కూడా ప్రశంసించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, టీటీడీ అందిస్తున్న అన్నప్రసాదం ఎంతో శుచిగా, రుచిగా ఉందని తెలిపారు. శ్రీవారి సేవకులుగా భక్తులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ సహభక్తులకు సేవలందించడం ఆనందదాయకమైన విషయమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు శ్రీ



భానుప్రకాశ్ రెడ్డి, అదనపు ఈవో శ్రీ సి.హెచ్. వెంకయ్య చౌదరి, ఇతర అధికారులు పాల్గొన్నారు. టీటీడీ ముఖ్య ప్రజా సంబంధాల



అధికారిచే జారీ చేయబడింది.

# క్రికెట్ టోర్నమెంట్ పోటీల్లో విజేతగా మాదరపాకం జట్టు



**- విజేత జట్లకు నగదు ప్రోత్సాహక బహుమతులు ప్రధానం**

**తిరుపతి జిల్లా సత్యవేడు** ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో జరిగిన క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ పోటీల్లో మాదర్పాకం జట్టు విజేతగా( విన్నర్స్) నిలిచారుఆదివారం సత్యవేడు జెఎఫ్సిసి బాలుర టోర్నమెంట్ ఆర్గనైజర్స్ దావీద్, ముఖేష్,సీమన్,బాబ, సూర్య తదితరులు ఆధ్వర్యంలో క్రికెట్



టోర్నమెంట్ పోటీలు ఉదయం సత్యవేడు,మాదర్పాకం, నాగలాపురం జట్టు మధ్య జరిగింది. చివరకు ఫైనల్ పోటీలు మధ్యాహ్నం నుంచి మాదర్పాకం,నాగలాపురం జట్ల మధ్య నిర్వహించారు. ఈ నేపథ్యంలో క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ పోటీల్లో విన్నెర్గా మాదర్పాకం,రనర్గా నాగలాపురం జట్లు నిలిచాయి. ఈ క్రమంలో క్రికెట్ టోర్నమెంట్లో విజేతలైన మాదర్పాకం జట్టుకు సత్యవేడు టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ శివకుమార్ నాయుడు 20 వేల రూపాయలు,నాగలాపురం క్రికెట్ జట్టుకు మండల టిడిపి నాయకుడు మురళి( చికెన్ చిన్న) 15000 రూపాయలు,సత్యవేడు క్రికెట్ జట్టుకు పాలగుంట గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు ఈశ్వరయ్య పదివేల రూపాయలు నగదు ప్రోత్సాహ బహుమతులను అందించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకుడు మురళి మాట్లాడుతూ క్రీడాకారుల సత్తాను జిల్లా రాష్ట్ర స్థాయిలో కూడా చాటాలన్నారు. క్రీడాకారులకు అవసరమైన సహకారాన్ని ఎల్లవేళలా అందిస్తానని ఆయన చెప్పారు. అయితే క్రీడాకారులు దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీయడానికి ఇటువంటి టోర్నమెంట్లు అవసరమన్నారు. అంతకుమునుపు విన్నర్స్,రనర్స్ క్రికెట్ జట్లకు ట్రోపీ అందించడం జరిగింది. కాగా ప్రతి ఆదివారం క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఆది,దయ, గజేంద్ర పలువురు క్రికెట్ క్రీడాకారులు ఉన్నారు.

# చిత్తూరులో 'కనెక్టోమిక్స్ 2025' జాతీయ సదస్సు

**- అపోలో నాలెడ్జ్ సిటీ లో ప్రారంభం**

**- దేశ-విదేశాల నిపుణుల రాక**

**- ఓమిక్స్ రంగంలో ఆధునిక పరిశోధనలపై చర్చ**

**చిత్తూరు:**ఆధునిక వైద్య రంగంలో ఓమిక్స్, బయోఇన్ఫర్మేటిక్స్ వంటి విభాగాలు తీసుకొస్తున్న విప్లవాత్మక పరిణామాలపై చర్చించేందుకు "కనెక్టోమిక్స్ 2025: బ్రిడ్జింగ్ మెడిసిన్ బైట్స్" అనే జాతీయ సదస్సును అపోలో ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ , చిత్తూరులో నిర్వహిస్తోంది. ఈ మూడు రోజుల సదస్సు జూలై 28న ప్రీ-కాన్ఫరెన్స్ వర్క్షాప్లతో ప్రారంభమవుతుంది. ప్రధాన సదస్సు జూలై 29, 30 తేదీల్లో జరుగుతుంది. దేశవ్యాప్తంగా వైద్య నిపుణులు, శాస్త్రవేత్తలు, బయోఇన్ఫర్మేటిక్స్ పరిశోధకులు పాల్గొంటున్నారు. సదస్సులో జీనోమిక్స్, ప్రోటోమిక్స్, సిస్టమ్స్ బయాలజీ, మైక్రోబయోమ్, మెటబోలోమిక్స్, ఫార్మకోజెనొమిక్స్ వంటి అంశాలపై ప్రత్యేక సెషన్లు నిర్వహించనున్నారు. విద్యార్థులు, యువ పరిశోధకుల కోసం పోస్టర్, ఒరల్ ప్రెజెంటేషన్లు ఏర్పాటు చేయబడ్డాయి. ఎంపికైన శిక్షణార్థులకు ప్రీ-కాన్ఫరెన్స్ వర్క్షాప్లలో ప్రాక్టికల్




శిక్షణనూ అందిస్తారు. సదస్సు ప్రధాన ఉద్దేశం జీవశాస్త్రం మరియు డేటా సైన్స్ల మధ్య సంబంధాన్ని బలపరచడం అని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ సదస్సులో అమెరికాలోని టెక్సాస్ యూనివర్సిటీ, ఇంగ్లండ్లోని లెస్టర్ యూనివర్సిటీ, ఒమాన్లోని సుల్తాన్ ఖబూస్ యూనివర్సిటీ వంటి అంతర్జాతీయ విద్యాసంస్థల నిపుణులతో పాటు, భువనేశ్వర్ ఎయిమ్స్, ఢిల్లీ ఐసీఎంఆర్, మణిపాల్ మహే, పుదుచ్చేరి జిప్మెర్, మంగళూరు యెనెపోయా, శారదా యూనివర్సిటీ, కార్కినోస్ హెల్త్కేర్, బెంగళూరులోని సెయింట్ జాన్స్ వంటి ప్రముఖ సంస్థల ప్రతినిధులు ఉపన్యాసాలు ఇస్తారు.

# నూతన అధ్యక్షుడికి ఘనంగా సన్మానం



**తిరుపతి** : రాష్ట్ర తపాలా శాఖ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన కృష్ణయ్య యాదవ్ ను తపాలా శాఖ సిబ్బంది సిబ్బంది ,తిరుపతి డివిజన్ హెడ్ పోస్ట్ ఆఫీస్ లో ఆదివారం సాయంత్రం ఘనంగా న్మానించారు .ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసిస్టెంట్ సర్కిల్ సెక్రటరీ నాగయ్య, మాజీ డివిజన్ కార్యదర్శి శివరామిరెడ్డి,డివిజన్ అధ్యక్షులు కమల కన్నన్, పోస్టల్ కో-ఆపరేటివ్ సొసైటీ సెక్రటరీ పద్మనాభరెడ్డి, శ్రీకాళహస్తి బ్రాంచ్ సెక్రటరీ సత్యనారాయణ,పుత్తూరు సబ్ డివిజన్ రుశేంద్రుడు , మణి తదితరులు పాల్గొన్నారు. అనంతరం ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో తపాల ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. ఎనిమిదో వేతన కమిటీ వెంటనే అమలుపరచాలని, గ్రామీణ తపాలా ఉద్యోగుల జీతభత్యాలను ఎనిమిదో వేతన కమిటీలో లెక్కించాలని, గ్రామీణ తపాలా ఉద్యోగులను డిపార్ట్మెంట్ ఉద్యోగులుగా గుర్తించాలని, ఇండియన్ పోస్టల్ పేమెంట్ బ్యాంక్ పనులు నిర్వర్తిస్తున్న కమిషన్ పేరుతో ఇబ్బంది పెడుతూ ,బ్యాంకింగ్ సేవలను కమిషన్ కాకుండా పని



విధానంలో లెక్కించి 8 గంటల పని భారం కల్పించాలని ఈ విషయమై దేశవ్యాప్తంగా నిరవధిక సమ్మె గురించి చర్చిస్తున్నామని అతి త్వరలో నిరవధిక సమ్మెపై నిర్ణయం తీసుకుంటామని రాష్ట్ర సంఘం అధ్యక్షుడు కృష్ణయ్య యాదవ్ తెలియజేశారు. తపాల శాఖలో నూతనంగా ప్రవేశపెట్టిన 2.0 పై చర్చ జరిగినది. టార్గెట్లు ట్రాన్స్ఫర్స్ పదోన్నతి మెడికల్ సమస్యలు డిపార్ట్మెంట్ ఉద్యోగులకు అందుతున్న అలవెన్స్ అన్నింటిని గ్రామీణ తపాలా ఉద్యోగులకు కూడా అందజేయాలని, యుపిఎస్ పద్ధతి ప్రకారం పదవీ విరమణ చేస్తున్న ప్రతి ఉద్యోగికి పదివేల మినిమం పెన్షన్ అందచేయాలని, పదవి విరమణ చేస్తున్న ఉద్యోగులకు సంబంధించి గ్రాచ్యుటీ, సేవ రన్స్ అమౌంటు 10 లక్షల రూపాయలు ఇవ్వాలని తదితర తీర్మానాలను రాష్ట్ర సంఘానికి అందజేస్తున్నట్లు డివిజన్ కార్యదర్శి నాగయ్య తెలియజేశారు.

# ప్రపంచ చాంపియన్‌షిప్ లెజెండ్స్ లీగ్‌లో భారత్‌కు రెండో ఓటమి

ప్రపంచ చాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్ లీగ్‌లో ఇండియా ఛాంపియన్స్‌కు వరుసగా రెండో ఓటమి ఎదురైంది. ఆస్ట్రేలియా చాంపియన్స్-ఇండియా చాంపియన్స్ మధ్య శనివారం మ్యాచ్ జరిగింది. యువరాజ్ సింగ్ నేతృత్వంలోని జట్టు 20 ఓవర్లలో నాలుగు వికెట్ల నష్టానికి 203 పరుగులు చేసింది. శిఖర్ ధావన్ 91 పరుగులు చేశాడు. భారత్ విధించిన భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన ఆస్ట్రేలియా ఆరు వికెట్ల కోల్పోయి 19.5 ఓవర్లలోనే లక్ష్యాన్ని చేరుకుంది. కల్లమ్ ఫెర్గూసన్ (70) అద్భుత ఇన్నింగ్స్‌తో ఆస్ట్రేలియా విజయం సాధించింది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డుకు దక్కింది. ఈ ఓటమితో పాయింట్ల పట్టికలో భారత్ ఆరో స్థానానికి చేరుకుంది. ఆస్ట్రేలియా జట్టు మూడో స్థానంలో ఉంది. మూడు మ్యాచుల్లో రెండు విజయాలు, ఒక డ్రాతో ఐదు పాయింట్లు ఉన్నాయి. భారత్ వరుసగా మూడు మ్యాచుల్లో ఓటమిపాలైంది. భారత్-పాక్ మ్యాచ్ రద్దు కావడంతో భారత్ ఖాతాలో ఒకే ఒక పాయింట్ ఉన్నది. పాక్‌తో మ్యాచ్‌ను రద్దు చేసుకున్న విసయం తెలిసిందే. ఇంతకుముందు మ్యాచ్‌లో సౌతాఫ్రికాపై ఓటమిపాలైంది. ఈ నెల 27న ఇంగ్లండ్‌తో, జూలై 29న వెస్టిండీస్‌తో భారత్ మ్యాచులు ఆడనున్నదిభారత్ ఇన్నింగ్స్ ఇలాఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్‌లో భారత చాంపియన్స్ జట్టు తొలుత బ్యాటింగ్ చేసింది. ఉతప్ప, ధావన్ తొలి వికెట్‌కు 57 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ఉతప్ప 21 బంతుల్లో మూడు ఫోర్లు, మూడు సిక్సర్లతో 37 పరుగులు చేసి ఔటయ్యాడు. ఆ తర్వాత బ్యాటింగ్‌కు వచ్చిన అంబటి రాయుడు మరోసారి ఖాతా తెరవకుండానే అవుట్ అయ్యాడు. దక్షిణాఫ్రికాపై సైతం డకౌట్ అయిన విషయం తెలిసిందే. ఇక సురేశ్ రైనా 11 బంతుల్లో 11 పరుగులు చేసి అవుట్ అయ్యాడు. కెప్టెన్ యువరాజ్ సింగ్ మూడు పరుగులు చేసి పెవిలియన్‌కు చేరాడు. ధావన్, యూసుఫ్ పఠాన్ ఐదవ వికెట్‌కు 100 పరుగుల అజేయ భాగస్వామ్యాన్ని నమోదు చేశారు. ధావన్ 60 బంతుల్లో 12 ఫోర్లు, ఒక సిక్సర్‌తో 91 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. యూసుఫ్ పఠాన్ 23 బంతుల్లో మూడు ఫోర్లు, నాలుగు సిక్సర్లతో 52 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. ఆస్ట్రేలియా తరఫున డేనియల్ క్రిస్టియన్ రెండు వికెట్లు పడగొట్టగా, కెప్టెన్ బ్రెట్ లీ, డార్సీ షార్ట్ ఒక్కొక్క వికెట్ పడగొట్టారు.ఆస్ట్రేలియా ఇన్నింగ్స్ ఇలా.204 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించడానికి దిగిన ఆస్ట్రేలియా జట్టుకు 65 పరుగులకే నాలుగు కీలక వికెట్లు కోల్పోయింది. షాన్ మార్ష్ 11 పరుగులు చేసి ఔటయ్యాడు. క్రిస్ లిన్ 10 బంతుల్లో ఒక ఫోర్, మూడు సిక్సర్లతో 25 పరుగులు చేశాడు. డార్సీ షార్ట్ 15 బంతుల్లో మూడు ఫోర్లతో 20 పరుగులు చేసి అవుట్ అయ్యాడు. బెక్ డంక్ ఖాతా తెరవకుండానే అవుట్ అయ్యాడు. 5వ వికెట్‌కు ఫెర్గూసన్‌తో కలిసి క్రిస్టియన్ 90 పరుగుల భాగస్వామ్యాన్ని పంచుకున్నాడు. క్రిస్టియన్ 28 బంతుల్లో ఐదు ఫోర్లు, ఒక సిక్సర్‌తో 39 పరుగులు చేసి అవుట్ అయ్యాడు. బెన్ కటింగ్ ఆరు బంతుల్లో 15 పరుగులు చేసి అవుట్ అయ్యాడు. ఆ తర్వాత ఫెర్గూసన్, రాబ్ క్వినీతో కలిసి ఆస్ట్రేలియా జట్టును విజయతీరాలకు చేర్చాడు. ఫెర్గూసన్ 38 బంతుల్లో ఐదు ఫోర్లు, నాలుగు సిక్సర్లతో 70 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. క్వినీ ఎనిమిది బంతుల్లో 16 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. భారతదేశం తరఫున పియూష్ చావ్లా మూడు వికెట్లు పడగొట్టగా, హర్భజన్ సింగ్ రెండు వికెట్లు తీశాడు. వినయ్ కుమార్ ఒక వికెట్ దక్కింది.వెస్టిండిస్‌పై పాక్ విజయం మరో మ్యాచ్‌లో వెస్టిండిస్‌పై పాకిస్తాన్ విజయం సాధించింది. వెస్టిండీస్ ఛాంపియన్స్‌ను 49 పరుగుల తేడాతో ఓడించింది. ఇది ఆ జట్టుకు హ్యాట్రిక్ విజయం. ఇంగ్లండ్, దక్షిణాఫ్రికా ఛాంపియన్స్‌ను ఓడించారు. పాకిస్తాన్ తదుపరి మ్యాచ్ జూలై 29న ఆస్ట్రేలియాతో జరగనుంది. తొలుత బ్యాటింగ్ చేసిన పాకిస్తాన్ 20 ఓవర్లలో నాలుగు వికెట్లకు 200 పరుగులు చేసింది. కమ్రాన్ అక్మల్ 62 బంతుల్లో 13 ఫోర్లు, ఐదు సిక్సర్ల సహాయంతో 113 పరుగులు చేశాడు. వెస్టిండీస్ జట్టు 20 ఓవర్లలో ఏడు వికెట్లకు 151 పరుగులు మాత్రమే చేయగలిగింది. రమ్మాన్ రయీస్ మూడు వికెట్లు పడగొట్టగా.. సోహైల్ తన్వీర్, అమీర్ యామిన్ చెరో రెండు వికెట్లు పడగొట్టారు. ఈ విజయంతో పాకిస్తాన్ నాలుగు మ్యాచ్‌లలో మూడు విజయాలతో పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో ఉన్నది. నాలుగు మ్యాచుల్లో మూడు విజయాలు, ఒక డ్రాతో ఏడు పాయింట్లు ఉన్నది. ఇదిలా ఉండగా క్రిస్ గేల్ నేతృత్వంలోని వెస్టిండీస్ జట్టు నాలుగు మ్యాచ్‌ల్లో రెండు విజయాలు, రెండు ఓటములతో నాలుగో స్థానంలో ఉన్నది.





# ఐదోరోజు రిషబ్ పంత్ బ్యాటింగ్‌కు వస్తాడు

ఇంగ్లండ్‌తో జరుగుతున్న నాలుగో టెస్టులో ఐదోరోజు రిషబ్ పంత్ బ్యాటింగ్‌కు వస్తాడని భారత బ్యాటింగ్ కోచ్ సితాన్షు కొటక్ వెల్లడించాడు. తొలి ఇన్నింగ్స్‌లో క్రిస్ వోక్స్ వేసిన యార్కర్‌ను రివర్స్ స్వీప్ చేయడానికి ప్రయత్నించిన సమయంలో పంత్ పాదానికి గాయమైంది. బంతి లోపలి అంచుకు వెళ్లి షూ ముందు భాగంలో తాకింది. తీవ్రమైన నొప్పితో బాధపడ్డ పంత్ ఆ తర్వాత ఫిజియోను సంప్రదించాడు. చివరకు మైదానాన్ని వీడాడు. కుడి పాదం వాచి పోయి రక్తస్రావమైంది. స్కానింగ్‌లో ఫ్రాక్చర్ ఉన్నట్లు తేలింది. ఆరువారాలు విశ్రాంతి తీసుకోవాలని వైద్యులు సూచించారు. అయితే, తొలి ఇన్నింగ్స్‌లో ఫ్రాక్చర్ ఉన్నా పంత్ బ్యాటింగ్‌కు వచ్చి హాఫ్ సెంచరీ చేశాడు. అయితే, బొన టవేలు గాయానికి చికిత్స తీసుకునే ముందు మ్యాచ్ ఫలితం వరకు వేచి ఉండాలని నిర్ణయించుకున్నట్లు సితాన్షు కొటక్ తెలిపాడు.ఇంగ్లండ్ విధించిన భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన టీమిండియా సున్నా స్కోర్‌కే రెండు కీలక వికెట్లు కోల్పోయింది. శుభ్‌మన్ గిల్, కేఎల్ రాహుల్ మరో వికెట్ పడకుండా జాగ్రత్త పడ్డారు. ఈ జోడీని బ్యాటింగ్ కోచ్ ప్రశంసించాడు. బ్యాటింగ్ చేసిన విధానం చాలా అద్భుతంగా ఉందని చెప్పుకొచ్చాడు. రాహుల్ సిరీస్ అంతటా అద్భుతంగా బ్యాటింగ్ చేశాడని తెలిపాడు. సునీల్ గవాస్కర్ (542 పరుగులు) రికార్డు చేరువయ్యాడు. 1979లో ఇంగ్లండ్‌తో టెస్ట్ సిరీస్‌లో 500 కంటే ఎక్కువ (508) పరుగులు చేసిన రెండో ఆసియా ఓపెనర్‌గా రాహుల్ నిలిచాడు. బ్యాటింగ్ సమయంలో జో రూట్ వేసిన గుడ్‌లెన్త్ డెలివరీ మోకాలికి తగలడంతో రాహుల్ నొప్పితో తడబడ్డాడు. కానీ, ఫిజియోని అనుమతించలేదు. అది అంపైర్ నిర్ణయం కాదని.. ఆటగాడికి గాయమైనప్పుడు అంపైర్ ఫిజియోను ఆపలేదని.. కానీ రాహుల్ కోరుకోకపోవచ్చని సుధాన్షు పేర్కొన్నాడు.ఇదిలా ఉండగా.. నాలుగో టెస్ట్ నాలుగో రోజు టీమిండియా కష్టాల్లో ఉన్నది. రెండో ఇన్నింగ్స్‌లో రెండు వికెట్లు కోల్పోయిన కష్టాల్లో పడ్డ భారత్‌ను కేఎల్ రాహుల్, శుభ్‌మాన్ గిల్ జోడీ ఆదుకుంది. అజేయంగా 174 పరుగుల అద్భుతమైన భాగస్వామ్యం నెలకొల్పారు. నాలుగో రోజు ఆట ముగిసే సమయానికి 174 పరుగులు చేసింది. ఇంకా ఇంగ్లండ్ కంటే టీమిండియా 137 పరుగులు వెనుకబడి ఉన్నది. ఐదో రోజు ఈ జోడీ ఎంత వరకు నిలబడుతుందో వేచి చూడాల్సిందే. బ్యాట్స్‌మెన్ రాణిస్తేనే ఈ మ్యాచ్‌ను టీమిండియా డ్రా చేసే అవకాశం ఉంటుంది. గాయపడ్డ పంత్ సైతం ఉండడం జట్టుకు కలిసిరానున్నది.



# సెప్టెంబర్ 9 నుంచి ఆసియా కప్

## భారత్, పాక్ పోరు 14న

**ఢిల్లీ**: క్రికెట్ అభిమానులు అత్యంత ఆసక్తిగా వేచిచూస్తున్న ఆసియా కప్ 2025 షెడ్యూల్ వచ్చేసింది. సెప్టెంబర్ 9 నుంచి 28 వరకు ఈ టోర్నీని యూఏఈలో నిర్వహించన ున్నట్టు ఆసియా క్రికెట్ కౌన్సిల్ అధ్యక్షుడు మోహ్సిన్ నఖ్వీ తన సోషల్ మీడియా పోస్ట్‌లో అధికారికంగా వెల్లడించారు. పురుషుల ఆసియా కప్ టీ20 టోర్నమెంట్ నుంచి వరకు యూఏఈ వేదికగా జరగనుంది. ఈ విషయాన్ని ఆసియా క్రికెట్ కౌన్సిల్ (ఏసీసీ) చైర్మన్ మొహిసిన్ నఖ్వీ శనివారం వెల్లడించాడు. ప్రధాన ప్రత్యర్థులు..పూర్తి షెడ్యూల్‌ను ఏసీసీ 'ఎక్స్' ఖాతాలో ప్రకటించారు. 17 వ ఎడిషన్‌గా జరుగబోయే ఈ టోర్నీలో భారత్ తమ తొలి పోరును సెప్టెంబర్ 10న యూఏఈతో జరిగే మ్యాచ్‌తో టైటిల్ వేటను ఆరంభించనుంది. 14న భారత్, పాక్ తలపడనున్నాయి. 8 దేశాలు పాల్గొనబో యే ఈ టోర్నీని టీ20 ఫార్మాట్‌లో నిర్వహించనున్నారు. 8 జట్లను రెండు గ్రూపులుగా విభజించగా గ్రూప్-ఏలో భారత్, పాకిస్థాన్, యూఏఈ, ఒమన్ ఉన్నాయి. గ్రూప్-బీలో బంగ్లాదేశ్, శ్రీలంక, అఫ్గానిస్థాన్, హా ంకాంగ్ ఉన్నాయి. సెప్టెంబర్ 9 నుంచి 19 దాకా గ్రూప్ దశ మ్యాచ్‌లను నిర్వహించనుండగా 20 నుంచి సూప ర్ -4 స్టేజ్ మొదల వుతుం ది. సెప్టెంబరు 10న యూఏఈతో జరిగే మ్యాచ్‌తో టోర్నీని టీమిండియా ఆరంభిస్తుంది. 19న ఒమన్‌తో తలపడుతుంది. భారత్ మ్యాచ్‌లన్నీ దుబాయ్‌లో జరిగే అవకాశముంది. 28వ తారీఖున ఫైనల్ జరుగుతుం ది. భారత్, పాకిస్థాన్ ఒకే గ్రూప్‌లో ఉం డటంతో ఈ టోర్నీలో దాయాదులు మూడు సార్లు (ఇరుజట్లు ఫైనల్ చేరకుంటే రెండుసార్లు) ఢీకొనే అవకాశముంది.




# కనకమహా 'లక్ష'

బ్రహ్మాండం బద్దలై.. భూమి పుట్టినప్పుడు పుట్టింది. నాగరికతల్లో మెరిసింది. రాజులు, రాజ్యాల్లో మురిసింది. ఆంగ్లేయుల్ని ఆకట్టుకుంది. ఆధునికులకు ఆభరణంలా మారింది. ఆ దేశం ఈ దేశం అనేం లేదు.. ప్రపంచమంతా మెచ్చింది. ఎప్పటికప్పుడు తనకు తాను విలువను పెంచుకుంటూ.. దూసుకెళుతున్న ఆ లోహం.. 'బంగారం'. ప్రతి ఇంట్లో కనకమహాలక్ష్మిలా 'లక్ష'ణంగా వెలిగిపోతున్న పుత్తడి లక్ష రూపాయల (తులం) మైలురాయిని దాటేసిందిప్పుడు.. బంగారం ఎంత ఖరీదైనదో.. దాని పుట్టుపూర్వోత్తరాలు అంతే విలువైనవి.. ఆసక్తికరమైనవి...కాలానికి స్వర్ణయుగం.. ఐశ్వర్యానికి కనకమహాలక్ష్మి.. కూతురైతే బంగారుతల్లి అని ముచ్చటగా పిలుచుకుంటాం. మొదలైనప్పటి నుంచీ వన్నెతగ్గని లోహం ఏదైనా ఉందంటే అది పుత్తడే!. అందుకే 'బంగారం బంగారమే' అనే రాచమకుట కిరీటం ధరించింది. తరాలు మారినా దాని ధగధగలు తగ్గడం లేదు. బంగారాన్ని వాణిజ్య కోణంలో విశ్లేషిస్తే.. ధరల పెరుగుదలకు సవాలక్ష కారణాలు కనిపిస్తాయి. కరోనా మహమ్మారి, రష్యా- ఉక్రెయిన్, పశ్చిమాసియ వాలో యుద్ధాలు భౌగోళిక-రాజకీయ ఉద్రిక్తత లను పెంచాయి. ముందుచూపుతో పలు దేశాల కేంద్ర బ్యాంకులు అప్రమత్తమయ్యాయి. భండాగారాలను బంగారంతో నింపుకొన్నాయి. మరో పక్క అమెరికా రిజర్వ్ బ్యాంకు వడ్డీ రేట్లను మూడుసార్లు తగ్గించింది. డాలర్ బలపడి, రూపాయి బలహీనమైంది. 'సుంకాల రాయుడు ట్రంప్' వివాదాస్పద వ్యాఖ్యలు, చర్యలు సైతం ప్రపంచ వాణిజ్యాన్ని ఇరకాటంలో పడేశాయి. ఇలాంటి అంతర్జాతీయ ఆర్థిక అనిశ్చితి 'అపరంజి' ధరల పెరుగుదలకు ఆజ్యం పోసినట్లయ్యింది. ఇంకేముంది? అసలే బంగారం.. ఆపై నిత్య డిమాండ్.. తులం రూ. లక్ష మైలురాయి దాటేసింది.పడినా.. లేచినా.బంగారు ధరల చరిత్రలోకెళితే.. 1980లో తులం రూ.1300.. మరో పదేళ్లకు రూ.3,200, ఆ తర్వాత 2002లో ఐదు వేలకు చేరింది. అమెరికాలో 2007 నాటి సబ్‌ప్రైమ్ సంక్షోభం ఆర్థిక మాంద్యానికి దారితీసింది. ప్రపంచ స్టాక్ మార్కెట్లు కుప్పకూలాయి. భారత్‌లో సెన్సెక్స్ అంతకంతకు దిగజారింది. 2008-09లో 38 శాతం స్టాక్‌మార్కెట్ పడింది. పసిడి మాత్రం హఠాత్తుగా24 శాతం పెరిగింది. 2010 దీపావళి వెలుగుల్లో మెరుస్తూ.. రూ.20 వేల మైలురాయిని దాటింది. కొన్నేళ్లకు బంగారం రేటు మళ్లీ పడుతూ వచ్చింది. 2013-15 మధ్య తులం రూ.30 వేల నుంచి ఏకంగా రూ.26 వేలకు వచ్చేసింది. మళ్లీ పుంజుకుంది. 2020లో రూ.40 వేలకు వెళ్లింది. గత పదేళ్లలో సగటున ఏడాదికి రూ.7 వేలు పెరిగిందీ పుత్తడి. ఇంత సంక్షోభంలోనూ సగటు వార్షిక రాబడి గత ఏడాది కాలంలో 35 శాతం, మూడేళ్ల కాలంలో 22 శాతం, ఐదేళ్లలో 18 శాతం, పదేళ్లలో 12 శాతం వృద్ధిని నమోదు చేసింది. అదే సమయంలో స్టాక్ మార్కెట్ ఏడాదిలో 25, మూడేళ్లలో 12, ఐదేళ్లలో 16, పదేళ్లలో 12 శాతం రాబడి ఇచ్చింది. అత్యవసర- ఆకస్మిక పరిస్థితుల్లో స్టాక్ మార్కెట్- స్వర్ణం రేటు రేచుక్క- పగటిచుక్కల్లా వ్యతిరేక దిశల్లో కదులుతాయి. కాలం కలవరపెట్టకపోతే కవలపిల్లల్లా కూడబలుక్కుని ముందుకెళతాయి.




# వచ్చే వారం జూలై 28 నుంచి రానున్న ఐపీఓలు కాసుల వర్షం

దేశీయ స్టాక్ మార్కెట్లో మళ్లీ ఐపీఓల వీక్ రానే వచ్చేసింది. ఈసారి జూలై 28 నుంచి ప్రారంభమయ్యే వారంలో ఏకంగా 14 కొత్త రాబోతున్నాయి. వీటిలో 5 మెయిన్‌బోర్డ్ విభాగం నుంచి వస్తున్నాయి. దీంతో పాటు, ఇప్పటికే మొదలైన 5 లలో కూడా మనీ పెట్టుబడి పెట్టవచ్చు. ఆ వివరాలేంటో ఇక్కడ చూద్దాం.వచ్చే వారం రానున్న కొత్త ఉమియా మొబైల్ రూ. 24.88 కోట్ల ఇష్యూ జూలై 28న ప్రారంభమై, జూలై 30న ముగుస్తుంది. ఇందులో, షేరుకు రూ. 66 ధరతో 2000 షేర్లలో డబ్బు పెట్టుబడి పెట్టవచ్చు. జూలై 31న షేర్ల కేటాయింపు ఖరారు చేయబడుతుంది. షేర్లను ఆగస్టు 4న లిస్ట్ చేయనున్నారు.రెపోనో ఇది కూడా జూలై 28న ప్రారంభమై, జూలై 30న ముగుస్తుంది. ఈ కంపెనీ రూ.26.68 కోట్లు సేకరించాలనుకుంటోంది. బిడ్డింగ్ ధర బ్యాండ్ ఒక్కో షేరుకు రూ.91-96. లాట్ సైజు 1200 షేర్లు.ముగిసిన తర్వాత జూలై 31న కేటాయింపు ఖరారు చేయబడుతుంది. ఆగస్టు 4న షేర్లు లో జాబితా చేయబడతాయి.కేటెక్స్ ఫాబ్రిక్స్‌రూ. 69.81 కోట్ల ఇష్యూ సైజు జూలై 29న ప్రారంభమవుతుంది. జూలై 31 వరకు ఒక్కో షేరుకు రూ. 171-180 ధరల బ్యాండ్‌తో 800 షేర్ల లాట్‌లలో బిడ్‌లు వేయవచ్చు. ఆగస్టు 1న షేర్ల కేటాయింపు ఖరారు చేయబడుతుంది. ఆగస్టు 5న లో షేర్లు తొలిసారిగా ప్రారంభమవుతాయి.ఆదిత్య ఇన్ఫోటెక్ మెయిన్‌బోర్డ్ విభాగంలో రూ. 1300 కోట్ల ఇష్యూ జూలై 29న ప్రారంభమవుతుంది. దీని బిడ్డింగ్ ధర ఒక్కో షేరుకు రూ. 640-675. లాట్ సైజు 22 షేర్లు. జూలై 31న ముగిసిన తర్వాత, ఆగస్టు 1న కేటాయింపు ఖరారు చేయబడుతుంది. ఆగస్టు 5న షేర్లు లిస్ట్ కానున్నాయి.లక్ష్మీ ఇండియా ఫైనాన్: ఇది కూడా మెయిన్‌బోర్డ్ సెగ్మెంట్ ఇష్యూ. జూలై 29న ప్రారంభమవుతుంది. ధరల బ్యాండ్ ఒక్కో షేరుకు రూ. 150-158. లాట్ సైజు 94 షేర్లు. ఈ కంపెనీ రూ. 254.26 కోట్లు సేకరించాలనుకుంటోంది. ఈ ఇష్యూ జూలై 31న ముగుస్తుంది. ఆ తర్వాత ఆగస్టు 1న కేటాయింపు ఖరారు చేయబడుతుంది. ఆగస్టు 5న షేర్లు లో లిస్ట్ కానున్నాయి. మెయిన్ బోర్డ్ విభాగంలో రూ. 4011.60 కోట్ల మెగా ఇష్యూ జూలై 30న ప్రారంభమవుతుంది. ఆగస్టు 1 వరకు డబ్బు ఇన్వెస్ట్ చేసుకోవచ్చు. ఆగస్టు 4న కేటాయింపు ఖరారు చేయబడుతుంది. షేర్లు ఆగస్టు 6న లో ప్రారంభమవుతాయి. ధరల బ్యాండ్ ఒక్కో షేరుకు రూ. 760-800. లాట్ సైజు 18 షేర్లు.టాక్యోన్ నెట్‌వర్క్స్ ఈ కంపెనీ రూ.20.48 కోట్ల నిధులను సేకరించాలని యోచిస్తోంది. ఈ ఇష్యూ జూలై 30న ప్రారంభమవుతుంది. ఒక్కో షేరుకు రూ.51-54 ధరకు బిడ్‌లు వేయవచ్చు. లాట్ సైజు 2000 షేర్లు. ఆగస్టు 1న ముగుస్తుంది. ఆ తర్వాత కేటాయింపు ఆగస్టు 4న ఖరారు చేయబడుతుంది. షేర్లు ఆగస్టు 6న లో లిస్ట్ చేయబడతాయి.




# బిజినెస్ క్రెడిట్ కార్డుల ఉపయోగాలు

బ్యాంకులు వివిధ రకాల క్రెడిట్ కార్డులు ఇస్తుంటాయి. అయితే, వీటిలో బిజినెస్ క్రెడిట్ కార్డుల పాత్ర చాలా ఎక్కువ. వ్యాపార ఖర్చులను నిర్వహించడానికి, రివార్డులు సంపాదించడానికి, క్యాష్ ఫ్లోను మెరుగుపరచడానికి, వ్యాపార సంబంధిత ప్రయోజనాలను పొందడానికి బిజినెస్ క్రెడిట్ కార్డులు సహాయపడతాయి. ఈ కార్డులు స్టార్టప్‌లు, చిన్న, మధ్య తరహా వ్యాపారాలు, స్వయం ఉపాధి వ్యక్తులు, ఇంకా కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా ఉంటాయి. ఈ ఏడాది మరిన్ని సదుపాయాలతో బిజినెస్ క్రెడిట్ కార్డులను ఆయా బ్యాంకులు సరికొత్త కార్డ్స్ ప్రవేశపెడుతున్నాయి.బిజినెస్ క్రెడిట్ కార్డుల ఉపయోగాలుఎక్స్‌పెన్స్ ట్రాకింగ్ :ఈ సౌలభ్యం వ్యాపార ఖర్చులను వ్యక్తిగత ఖర్చుల నుండి వేరు చేస్తుంది. టాక్స్ ఫైలింగ్, ఆడిట్‌ను సులభతరం చేస్తుంది.ఆన్‌లైన్ ఎక్స్‌పెన్స్ మేనేజ్‌మెంట్ టూల్స్ :ఉదాహరణకు ద్వారా రియల్-టైం ట్రాకింగ్ అండ్ రిపోర్టింగ్ సౌలభ్యం ఉంటుంది. దీంతోపాటు, బిల్ చెల్లిం పులు, వెండర్ చెల్లింపులను ట్రాక్ చేయడానికి సహాయపడుతుంది.క్యాష్ ఫ్లో మేనేజ్‌మెంట్ :20-55 రోజుల వడ్డీ రహిత క్రెడిట్ పీరియడ్, తక్షణ నగదు ఖర్చు లేకుండా వ్యాపార ఖర్చులను నిర్వహించే ల్లింపులపై 55 రోజుల వడ్డీ రహిత క్రెడిట్‌ను అందిస్తుంది. అంతేకాకు ఒడాఆప్షన్లు ఉపయోగించుకుని పెద్ద మొత్తంల ోని ట్రాన్సాక్షన్స్ కన్వర్ట్ చేసుకునే వీలుంటుంది.





# రోజుకు 2 రూపాయలే రూ.10 లక్షల బీమా బెస్ట్ ఇన్ఫర్మేషన్

మీకు పోస్టాఫీసు (లో ఖాతా ఉంటే మీకు ఇది ఉపయోగకరమైన వార్త. ఇక్కడ మీరు బ్యాంకింగ్ సేవలే కాకుండా రూ.10 లక్షల వరకు ప్రమాద బీమాను కూడా పొందవచ్చు. అది కూడా చాలా తక్కువ వాయిదాలలో ఈ సౌకర్యాన్ని ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ టాటా ఇన్సూరెన్స్ టాటా హకారంతో ప్రారంభించింది. దీనిని టాటా ఏఐజీ గ్రూప్ యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ పాలసీ అని పిలుస్తారు. ఈ పథకాన్ని ముఖ్యంగా సామాన్య ప్రజలను దృష్టిలో ఉంచుకుని ప్రారంభించారు. తద్వారా వారు చాలా తక్కువ ప్రీమియం చెల్లించిన తరావ్వత భద్రతా రక్షణ పొందవచ్చు.ఈ బీమా పథకం ప్రత్యేక లక్షణాలు:బీమా కవర్: ఇండియా పోస్ట్ పేమెంట్స్ రూ.5, రూ.10 లక్షల వరకు. ఇండియా పోస్ట్ పేమెంట్స్ వార్షిక ప్రీమియం: రూ.339, రూ.699వయోపరిమితి: 18 నుండి 65 సంవత్సరాలుఎవరికి లభిస్తుంది: ఏదైనా ఖాతాదారుడుపాలసీయాక్సిడెంట్ ఇన్సూరెన వ్యవధి: 1 సంవ త్సరంకవర్: ప్రమాదవశాత్తు మరణం, శాశ్వత వైకల్యం, ఎముకలు విరగడం, కాలిన గాయాలు, మరెన్నో



సోమవారం, జూలై 28, 2025 | హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక | 12


# తల్లిదండ్రులు, గర్ల్‌ఫ్రెండ్‌తో విలువైన సమయాన్ని గడుపుతున్నా



రౌడీ బాయ్ విజయ్ దేవరకొండ జులై 31న కింగ్‌డమ్ చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే. ఈ చిత్రం తప్పక విజయం సాధిస్తుందనే కాన్ఫిడెంట్‌తో ఉన్నాడు. అయితే రిలీజ్ డేట్ దగ్గర పడుతుండడంతో మేకర్స్ ప్రమోషన్ స్పీడ్ పెంచారు. విజయ్ దేవరకొండ కూడా పలు ఇంటర్వ్యూలలో పాల్గొంటూ తన సినిమా విషయాలతో పాటు వ్యక్తిగత జీవితం గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తాను ఒక రిలేషన్‌షిప్‌లో ఉన్నానని స్పష్టం చేసి అందరికి షాక్ ఇచ్చారు. గతంలో వ్యక్తిగత జీవితం గురించి ఎప్పుడు స్పందించని విజయ్, ఈసారి మాత్రం తల్లిదండ్రులు, గర్ల్‌ఫ్రెండ్‌తో కలిసి విలువైన సమయం గడుపుతున్నానని తెలిపారు. ఈ వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి.విజయ్ ప్రస్తావించిన గర్ల్‌ఫ్రెండ్ ఎవరో చెప్పకపోయినా, నెటిజన్స్, ఫ్యాన్స్ మాత్రం ఆమె రష్మిక మందన్నే అని అనుకుంటున్నారు. గతంలో ఎన్నోసార్లు వారిద్దరి మధ్య రిలేషన్‌షిప్ ఉందని వార్తలు వచ్చాయి. అయితే, వీరిద్దరూ ఎప్పుడూ దాన్ని అంగీకరించలేదు. ఇటీవల వారు ఒకే కారులో వెళ్లడం, వార్షిక వేడుకల్లో కలిసి కనిపించడం తో, ఈ వార్తలకు బలం చేకూరినట్టు అయింది. ఇటీవల ఇంటర్వ్యూలో విజయ్ మాట్లాడుతూ, “35 ఏళ్ల వయసులో నేను జీవితం గురించి స్పష్టంగా ఆలోచిస్తున్నా” అని చెప్పుకొచ్చాడు. దీంతో పెళ్లి గురించి ఆయన మైండ్ సెట్టైపోయినట్టు అర్థం చేసుకుంటున్నారు అభిమానులు. అయితే ఇప్పుడు పెళ్లికి “విజయ్ సిద్ధంగా ఉన్నాడు, మరి రష్మికేనా డిలే చేస్తుందా?” అనే చర్చ మొదలైంది.


ఇక రష్మిక మందన్న విషయానికొస్తే, ప్రస్తుతం ఆమె పాన్ ఇండియా సినిమాలతో బిజీగా ఉంది. భారీ లైన్‌అప్ ఉంది . తెలుగులో, హిందీలో, తమిళం లో వరుసగా ప్రాజెక్టులు చేస్తుంది. ఇటీవలే ఒక బిజినెస్ స్టార్ట్ చేసిన ఆమె, అదే పనిలో బిజీగా ఉంది. దీంతో ఇప్పట్లో పెళ్లికి ఓకే చెప్పే పరిస్థితి లేదు అన్న అభిప్రాయం నెటిజన్లు వ్యక్తం చేస్తున్నారు. ఈ జంటను తెరపైనే కాకుండా నిజ జీవితంలో కూడా కలిసి చూడాలనుకునే ఫ్యాన్స్ మాత్రం “వెయిటింగ్ మోడ్” లోనే ఉన్నారు.మరి ఈ జంట ఆ శుభవార్త ఎప్పుడు చెబుతుందా అని ఆసక్తిగా గమనిస్తున్నారు.

## మళ్లీ మెగాఫోన్ పడుతున్న పోసాని కృష్ణమురళి



తెలుగు చలనచిత్ర పరిశ్రమలో రచయితగా, నటుడిగా, దర్శకుడిగా, నిర్మాతగా తనదైన ముద్ర వేసిన పోసాని కృష్ణమురళి చాలా రోజుల తర్వాత మరోసారి దర్శకుడిగా మెగాఫోన్ పట్టుకోబోతున్నారు. గతంలో ‘ఆపరేషన్ దుర్యోధన’ శ్రావణమాసం, రాజవారి చేపల చేరువు, వంటి శక్తివంతమైన చిత్రాలకి దర్శకత్వం వహించి విమర్శకుల ప్రశంసలు అందుకున్న పోసాని, ఇప్పుడు తన కొత్త ప్రాజెక్ట్‌తో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. తాజాగా అందుతున్న సమాచారం ప్రకారం, పోసాని కృష్ణమురళి దర్శకత్వం వహించబోయే ఈ కొత్త చిత్రానికి ‘అరుణారెడ్డి’ లేదా ‘ఆపరేషన్ అరుణారెడ్డి’ అనే టైటిల్‌ను పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. పోసాని గతంలో దర్శకత్వం వహించిన చిత్రాలు వాణిజ్యపరంగా విజయాలు సాధించడమే కాకుండా, విమర్శకుల నుంచి కూడా మంచి ఆదరణ పొందాయి. ముఖ్యంగా, 2007లో విడుదలైన ‘ఆపరేషన్ దుర్యోధన’ సినిమా రాజకీయ నేపథ్యంలో సామాజిక సమస్యలను చర్చించి, ప్రేక్షకులతో పాటు విమర్శకులను కూడా ఆలోచింపజేసింది. పోసాని కొత్త ప్రాజెక్ట్‌పై పరిశ్రమలో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమా ‘ఒసేయ్ రాములమ్మ’ తరహాలోనే ఉంటుందని సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఈ చిత్రంలో పోసాని విజయాలు సాధించడమే కృష్ణమురళి హీరోగా, విలన్‌గా ద్విపాత్రాభినయం చేయనున్నారని తెలుస్తోంది. పోసాని మార్క్, సామాజిక సమస్యలతో కూడిన శక్తివంతమైన కథాంశంతో ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుందని టాక్. ఈ సినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలోనే వెల్లడయ్యే అవకాశం ఉంది.

## అందాలను ఈ రేంజ్ లో ఆరబోస్తున్నా పట్టించుకోరేంటయ్యా





ఇండస్ట్రీలో ఎదగాలంటే అందం, అభినయం మాత్రమే కాదు లక్ కూడా ఉండాలి. అలా లక్ లేకపోవడం వలన టాలెంట్ ఉన్నా కూడా పైకి రాలేకపోతున్నవారు చాలామంది ఉన్నారు. స్టార్ హీరోల సినిమాల్లో నటించినా.. మొదటి సినిమా హిట్ తరువాత మరో హిట్ అందుకోలేకపోతున్న హీరోయిన్స్ కుప్పలుతెప్పలుగా ఉన్నారు. అలా అని వారందరూ ప్రేక్షకులకు దూరంగా ఉన్నారు అంటే పొరపాటే. నిత్యం సోషల్ మీడియాలో అందాలను ఆరబోస్తూ మేము దేనికైనా సిద్ధమే అని చెప్పుకొస్తున్నారు.ఇక అవకాశాల కోసం అందాలను ఆరబోస్తూ దేనికైనా సిద్ధం అనే నటీమణుల్లో దేవియాని శర్మ కూడా చేరింది. సేవ్ ది టైగర్స్ వెబ్ సిరీస్ లో ఎంతో పద్ధతిగా.. లాయర్ గా కనిపించినా.. సైతాన్ సినిమాలో రక్తం కళ్లచూసి. జనాలను భయపెట్టినా దేవియానిలోని నటన మాత్రమే బయటకు కనిపిస్తుంది. టాలెంట్ ఉన్నా కూడా అవకాశాలు లేక మగ్గిపోతున్న నటీమణుల్లో దేవియాని కూడా ఉంది. ఒక్క ఛాన్స్.. ఒకే ఒక్క ఛాన్స్ ఇచ్చి చూదండి. చెడుగుడు ఆడేసుకుంటాను అని శపథం కూడా చేసేస్తుందిఅవకాశాలు ఇంట్లో కూర్చుంటే రావు కదా. అందుకే తానేంటో.. తానేం చేయగలదో.. ఎలాంటి పాత్రలకు అయినా ఓకే చెప్పగలదో లేదో అనేది ఆమె సోషల్ మీడియా దేనికైనా సిద్ధం అనే నటీమణుల్లో చూస్తేనే తెలిసేలా దేవియాని ఫోటోషూట్స్ తో అదరగొట్టేస్తుంది. చీరకట్టు నుంచి బికినీ వరకు.. మోడ్రన్ పాత్ర నుంచి అమ్మ పాత్ర వరకు ఎలాంటి పాత్రకు అయినా తాను సెట్ అవుతాను అని చెప్పుకొస్తుంది. నిత్యం హాట్ హాట్ ఫోటోషూట్స్ తో కుర్రకారుకు కునుకే లేకుండా చేస్తుంది.

## మరో అర్జున్ రెడ్డిని చూస్తారు



జూలై 31న ప్రేక్షకుల ముందుకు రానున్న ‘కింగ్‌డమ్’పై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు ఉన్నాయి. ఇప్పటికే విడుదలైన టీజర్, పాటలు విశేషంగా ఆకట్టుకున్నాయి. తాజాగా ఈ చిత్ర ట్రైలర్ విడుదలైంది.తిరుపతిలోని నెహ్రూ మున్సిపల్ గ్రౌండ్స్ లో ‘కింగ్‌డమ్’ ట్రైలర్ ఆవిష్కరణ వేడుక ఘనంగా జరిగింది. విజయ్ దేవరకొండ ఖాతాలో మరో ఘన విజయం చేరనుందనే భరోసాను ఈ ట్రైలర్ ఇస్తోంది. కాగా ‘కింగ్‌డమ్’ ట్రైలర్ ఆవిష్కరణ వేడుకలో కథానాయిక భాగ్యశ్రీ బోర్సే మాట్లాడుతూ, “నేను చేసింది ఒక్క సినిమానే అయినా.. మీరు నా మీద చూపిస్తున్న ప్రేమకు కృతజ్ఞతలు. దర్శకుడు గౌతమ్ గారు ‘కింగ్‌డమ్’ సినిమాని అద్భుతంగా తెరకెక్కించారు. ఈ సినిమాలో కీలక పాత్రలో నటించే అవకాశం రావడం సంతోషంగా ఉంది. విజయ్ దేవరకొండ గారికి తన వర్క్ పట్ల ఎంతో డెడికేషన్ ఉంటుంది. ఈ సినిమా కోసం విజయ్ పడిన కష్టాన్ని త్వరలో ప్రేక్షకులు స్క్రీన్ పై చూడబోతున్నారు. అనిరుధ్ గారు అద్భుతమైన సంగీతం అందించారు. నాగవంశీ గారు ఒకే సమయంలో ఎన్నో సినిమాలు నిర్మిస్తున్నా.. ప్రతి సినిమాపై ఎంతో శ్రద్ధ తీసుకుంటారు. జూలై 31న విడుదలవుతున్న ‘కింగ్‌డమ్’ మీ అందరికీ నచ్చుతుందని, మీ హృదయం లోపల నేను స్థానాన్ని సంపాదిస్తానని ఆశిస్తున్నాను.” అన్నారు

## కొడుకు పుడితే అలా కూతురు ఐతే ఇలా



తండేల్’ సినిమాతో తిరిగి హిట్ ట్రాక్‌లోకి వచ్చాడు హీరో నాగచైతన్య . ఇప్పుడీ జోష్‌తోనే.. ‘విరూపాక్ష’ ఫేమ్ కార్తీక్ దండుతో ఓ మిథికల్ థ్రిల్లర్ మూవీలో నటిస్తున్నాడు. ఈసారి కూడా అదే ఫామ్‌ను కొనసాగిస్తూ... మరో హిట్ కొట్టాలని ప్రయత్నిస్తున్న ‘చై’ తాజాగా తన వ్యక్తిగత విషయాల గురించి ఇలా చెప్పుకొచ్చాడు...షూటింగుల్లో బిజీ వల్ల నేను, శోభిత కలిసి సమయం గడపడానికి అంతగా వీలుపడదు. క్వాలిటీ టైమ్ స్పెండ్ చేయడానికి, అనుబంధం పెంచుకోవడం కోసం మేమిద్దరం కొన్ని రూల్స్ పాటిస్తాం. హైదరాబాద్‌లో ఉంటే తప్పకుండా ఉదయం, రాత్రి సమయాల్లో కలిసే భోజనం చేయాలని నిర్ణయించుకున్నాం. సినిమాలు చూడడం, నైట్ షికారుకు వెళ్లడం, నచ్చిన ఫుడ్ ఆర్డర్ చేసుకోవడం, లేదా వండుకోవడం... ఇలా ఆ క్షణాలను ప్రత్యేకంగా, మధురజ్ఞాపకంగా మార్చుకుంటాం. తనకు పుస్తకాలు చదవడం అంటే ఇష్టం. నాకు రేసింగ్‌పై ఆసక్తి. ఇద్దరం కలిసి హాలిడే ప్లాన్స్ వేస్తాం. ఇటీవల తనకు రేస్‌ట్రాక్‌పై డ్రైవింగ్ నేర్పించా. ఎంతో సంతోషించింది షోయు’ గురించి ఎన్టీఆర్ నోట.నేను కొన్నేళ్ల క్రితం ‘షోయు’ పేరుతో ఒక రెస్టారెంట్ ప్రారంభించా. ‘షోయు’ అంటే జపనీస్ బాషలో ‘సోయా సాస్’ అని అర్థం. ప్రీమియం క్లౌడ్ కిచెన్ పెట్టాలని లాక్‌డౌన్‌లో ఆలోచన వచ్చింది. అలా పుట్టిందే ఇది. ‘దేవర’ ప్రమోషన్స్‌లో భాగంగా ఇటీవల జపాన్‌కు వెళ్లిన ఎన్టీఆర్... మా రెస్టారెంట్ గురించి మాట్లాడారు. ‘హైదరాబాద్‌లోని ‘షోయు’లో జపనీస్ ఫుడ్ దొరుకుతుందని, జపనీస్ ఫేమస్ ఫుడ్ సుషీ చాలా బాగుంటుద’ని ఆయన చెప్పారు. ఆ వీడియో చూసి నాకు ఆనందంగా అనిపించిందివాళ్లంటే ఇష్టంనిజ జీవితంలో కొంతమంది వ్యక్తులను హీరోలుగా చూస్తుంటాం. అలా నా కుటుంబం కాకుండా రతన్ టాటా అంటే నాకెంతో గౌరవం. ఆయన్ని ఒక స్ఫూర్తిప్రదాతగా భావిస్తా. ఎలాన్‌మస్క్ జీవిత ప్రయాణం నన్ను ఆశ్చర్యపరుస్తుంటుంది. హాలీవుడ్ స్టార్ డైరెక్టర్ క్రిస్టోఫర్ నోలాన్ అంటే కూడా అభిమానమే. తెలుగు చిత్ర పరిశ్రమకు వచ్చేసరికి ప్రముఖ దర్శకుడు రాజమౌళి అంటే నాకెంతో అభిమానం. కాసేపు... నాదైన ప్రపంచంలో...నేను చిన్నప్పుడు చెన్నైలో పెరిగాను. మా ఇంటికి దగ్గర్లో ‘శ్రీపెరంబుదూర్ రేస్ ట్రాక్’ ఉండేది. దాంతో వీకెండ్స్ రాగానే స్నేహితులతో కలిసి అక్కడకు వెళ్లడం, కారు రేసులు చూడడం అలవాటైంది. అలా కొద్ది కాలానికి తెలియకుండానే వాటిపై ఆసక్తి ఏర్పడింది. ఇప్పటికీ స్నేహితులతో కలిసి సరదాగా ట్రాక్ రేసులకు వెళ్తుంటా. నాకు రేసింగ్ అంటే మహా ఇష్టం. అదొక థెరపీలా పనిచేస్తుంది. ట్రాక్ మీద కారు నడుపుతున్నంత సేపు నా మైండ్‌లోకి ఎలాంటి ఆలోచనలు రావు. పూర్తిగా బయట ప్రపంచాన్ని మర్చిపోయి... ఆ కాసేపు నాదైన ప్రపంచంలో విహరిస్తుంటా.ఆ క్షణాలను ఆస్వాదించాలనుంది...పెద్ద కోరికలంటూ ఏమీ లేవు. నాకు 50 ఏళ్ల వయసు వచ్చేసరికి భార్యాపిల్లలతో సంతోషంగా ఉండాలని అనుకుంటున్నా. మాకు ఒకరో, ఇద్దరో పిల్లలుండాలి. నాకు కొడుకు పుడితే గనుక.. వాడిని రేస్ ట్రాక్‌కు తీసుకెళ్తా. అదే కూతురు పుడితే.. తన అభిరుచులను ప్రోత్సహిస్తా. నాకు పిల్లలతో ఎక్కువ సమయం గడపాలని ఉంది. చిన్నప్పుడు నేను ఎంజాయ్ చేసిన మధుర క్షణాలను.. మళ్లీ వాళ్లతో కలిసి ఆస్వాదించాలనుంది.

## మళ్లీ అదే పని చైను వదలవా సామ్



స్టార్ హీరోయిన్ సమంత ప్రస్తుతం బాలీవుడ్ డైరెక్టర్ రాజ్ నిడిమోరుతో డేటింగ్ లో ఉందని వార్తలు వినిపిస్తున్న విషయం తెల్సిందే. ఈ మధ్య సామ్ ఎక్కువగా రాజ్ తోనే కనిపిస్తుంది. ఇంకోపక్క రాజ్ భార్య.. కర్మ, నమ్మకం అంటూ సోషల్ మీడియాలో పోస్టులు పెడుతూ వస్తుంది. అందుతున్నా సమాచారం ప్రకారం.. రాజ్ తన భార్యకు విడాకులు ఇవ్వనున్నాడని ,అవి వచ్చే వరకు వారు విడిగానే ఉంటున్నారని తెలుస్తోంది. అంతేకాకుండా సమంత – రాజ్ ప్రస్తుతం కలిసే ఉంటున్నారని బాలీవుడ్ మీడియా కోడై కూస్తోంది.ఇక నాగ చైతన్యతో విడాకుల అనంతరం సామ్ బాగా కుంగిపోయిందన్న విషయం అందరికీ తెల్సిందే. సామ్ తో ఉన్న బంధాలను, జ్ఞాపకాలను మొత్తం చెరిపేసి చై.. ఈ ఏడాదే నటి శోభితను పెళ్ళాడి కొత్త జీవితాన్ని మొదలుపెట్టాడు. ఇక ఇప్పుడు సామ్ వంతు. మరికొన్ని రోజుల్లో వీరిద్దరి ప్రేమ ప్రయాణాన్ని అధికారికం చేయనున్నారని టాక్ నడుస్తోంది.ఇక ఇదంతా పక్కన పెడితే.. సోషల్ మీడియాలో సామ్ ఎలా హైలైట్ అవ్వాలో ఆమెకు తెలుసు. ముఖ్యంగా అభిమానుల అటెన్షన్ ను ఎలా గ్రాబ్ చేయాలో సామ్ కు తెలిసినంతగా ఎవరికి తెలియదు. ఆమె ఒక ఫోటో పెడితే ట్రెండ్.. కొన్నిరోజులు ఫోటోలు పెట్టకపోయినా ట్రెండ్ నే. ఒకసారి టాటూతో పెడితే ట్రెండ్.. టాటూ చెరిపేసి పెడితే మరింత ట్రెండ్. అలా గత కొంతకాలంగా సామ్ ఈ టాటూల ఆట ఆడుతూనే ఉంది. చేతిలో సినిమాలు కూడా లేవు కాబట్టి ఇప్పుడప్పుడే అమ్మడు బయట కనిపించదు. అంతగా ఫాలోయింగ్ రాదు. అందుకే ఈ చిన్నది ఈ గేమ్ మొదలుపెట్టినట్లు తెలుస్తోంది.మొన్నటికి మొన్న ఒళ్ళంతా కనిపించేలా రెడ్ కలర్ డ్రెస్ లో అందాలను ఆరబోస్తూ ఒక వీడియో పెట్టింది. అందులో అమ్మడు మెడ వెనుక భాగంలో ఉన్న టాటూ కనిపించలేదు. ఇంకేముంది.. నాగ చైతన్య జ్ఞాపకాలను చెరిపేసింది. రాజ్ తో రిలేషన్ లో ఉంది కాబట్టి చెరిపేసిందని చర్చలు మొదలుపెట్టడంతో ఆ వారమంతా సామ్ నే ట్రెండింగ్ లో ఉంది. ఆ తరువాత వెకేషన్స్ తో బిజీగా మారింది. రాజ్ నిడిమోరుతో కలిసి కెమెరా కంటికి చిక్కడం, అతడితో కలిసి దిగిన ఫోటోలను షేర్ చేయడంతో మరోసారి సామ్.. సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గా మారింది.

## అందరి చూపు ఆ సినిమాపైనే



ప్రస్తుతం బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టిస్తుంది ఓ సినిమా. ఎలాంటి హడావిడి లేకుండా సైలెంట్ గా అడియన్స్ ముందుకు వచ్చిన ఈ సినిమాకు భారీగా కలెక్షన్స్ వస్తున్నాయి. స్టార్ హీరోహీరోయిన్స్, గ్లామర్ సాంగ్స్ లేకపోయినా థియేటర్లలో సత్తా చాటుతుంది. ఇంతకీ ఈ సినిమా ఏంటో తెలుసా..? అదే మహావతార్ నరసింహ. 2025 జూలై 25న విడుదలైన యానిమేటెడ్ సినిమా ఇది. హొంబాలే ఫిల్మ్స్ సమర్పణలో క్లీమ్ ప్రొడక్షన్స్ బ్యానర్ పై నిర్మించిన ఈ సినిమాను శిల్పా ధావన్, కుశాల్ దేశాయ్, చైతన్య దేశాయ్ నిర్మించారు.మహా విష్ణువు దశావతారాల ఆధారంగా దాదాపు పదేళ్లపాటు వరుసగా సినిమాలు రూపొందించనున్నారు. ఈ యూనివర్స్ లో భాగంగా ఇప్పుడు అడియన్స్ ముందుకు వచ్చిన సినిమా మహావతార్ నరసింహఅశ్విన్ కుమార్ దర్శకత్వం వహించిన ఈ సినిమాకు అద్భుతమైన స్పందన వస్తుంది. ఈ సినిమాకు ప్రస్తుతం 9.8 రేటింగ్ కలిగి ఉంది. ఇప్పటివరకు భారతీయ సినిమాల్లో అరుదైన విజయాన్ని సాధించింది. తెలుగుతోపాటు కన్నడ, తమిళం, మలయాళం భాషలలో 2డీ, త్రీడీ వెర్షన్స్ లో రిలీజ్ చేశారు. సుప్రసిద్ధమైన భక్త ప్రహ్లాదుడి కథతో ఈ మూవీ కథను రూపొందించారు. నివేదికల ప్రకారం ఈ సినిమాను కేవలం రూ.4 కోట్లతో నిర్మించగా.. మొదటి రోజే రూ. 2.01 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టగా.. ప్రపంచవ్యాప్తంగా రూ.2.29 కోట్లు వసూలు చేసింది.

Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com